జన రాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 5 సంచిక - 21 | పక్షపత్రిక | నవంబర్ 1-15, 2014







## 8వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

# DELTA PAPER MILLS LIMITED

VENDRA-534210,PALAKODERU MANDAL, W.G..DIST., A.P.
An ISO 9001 * ISO14001 * OHSAS18001 Certitied Company

## MANUFACTURERS OF QUALITY PAPERS




1. MAPLITHO S.S
2. MAPLITHO N.S.S
3. OFFSET PRINTING
4. CREAM WOVE
5. COLOUR WOVE
6. CARTRIDGE
7. DUPLICATING
8. AZUREWOVE & LAID
9. NEWSPRINT

REGD. OFFICE - MILLS & ADMINISTRATIVE OFFICE
VENDRA- 534210, PALAKODERU MANDAL, W.G..DIST., AP.

PHONES : 08816.248881 TO 248884
248335 TO 248337 08816

FAX } OFFICE : - 248885
MILLS : 08816 - 248208

E-MAILS OFFICE : elr_deltpap@sancharnet.in
MILLS : elr_deltmill@sancharnet.in

GRAMS : DELTPAPER
WEBSITE : www.deltapapermills.com



## HYDERABAD OFFICE

6-3-570/1 , IInd FLOOR
208, DIAMOND BLOCK,
ROCKDALE COMPOUND,
SOMAJIGUDA.
HYDERABAD -500 082
PH. NO. 040-23374400 /23374411



Dr. G..Ganga Raju
Chairman

G.V.K. Ranga Raju
Managing Director


ISO 9001 : 2008 & 22000 : 2005
కృష్ణా మిల్క్ యూనియన్
విజయ
విజయ డెయిరీ
పాలు - పాల పదార్థములు
THE KRISHNA DISTRICT MILK PRODUCERS MUTUALLY AIDED CO.OP. UNION LIMITED
VIJAYAWADA
VIJAYA
GHEE
BUTTER MILK
MILK CAKE
PANEER

# కళ్యాణి హాస్పిటల్

శ్రీ తిరుమల మెడికేర్ & డి.ఆర్.సి. ప్రైవేట్ లిమిటెడ్

స్టేడియం రోడ్డు, హనుమకొండ, వరంగల్ - 506 001
ఫోన్ : 0870-2570265, 2577077 (హాస్పిటల్), 2577887 ( ఇల్లు)

డా॥ పి. అంజనీదేవి, MBBS.,
Mg.Dir.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైరు అయిన వారికి వారి, కుటుంబ సభ్యులకు రీ-ఇంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.

NPDCL, APTRANSCO & BSNL ఉద్యోగులకు Cashsless Treatment ఇవ్వబడును.

Medi-Asst., I-Care, ICICI LOMBARD Insurance, ICICI Prudential Life Insurance TTK Health Card వున్నవారు మా హాస్పిటల్‌లో సేవలు పొందవచ్చును.
మోకాలు కీలు మార్పిడి ఆపరేషన్లు చేయబడను.



## ప్రత్యేక సదుపాయాలు

100 పడకల మెటర్నిటీ మరియు జనరల్ హాస్పిటల్
వివిధ స్పెషాలిటీలతో 24 గంటల వైద్య సదుపాయములు

లాప్రోస్కోపిక్ సర్జరీ అంబులెన్స్, ఫార్మసీ, కాజువాలిటీ

అత్యంత అధునాతన ఆపరేషన్ థియేటర్స్, ఎ.సి. సదుపాయముతో సి- ఆమ్, హార్మోనిక్, స్కాల్‌పిల్, వెంటిలేటర్స్,

NICU విత్ ఇన్‌క్యుబేటర్

రేడియంట్ వార్మర్స్ ఫోటో థెరపి యూనిట్లు (సింగిల్ & డబుల్ సర్‌పేస్)

పురుషులకు, స్త్రీలకు ఇన్‌ఫెర్టిలిటి క్లినిక్ మరియు కౌన్సిలింగ్

అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఎక్స్‌రే 300 ఎం.ఎ

డయాగ్నోస్టిక్ లేబరేటరీ - అన్ని రకముల బయోకెమికల్ & పాథలాజికల్ టెస్ట్‌లు

క్రయో - కాటరీ ఎక్విప్‌మెంట్

విశాలమైన జనరల్ వార్డులు

ఇండిపెండెంట్ సింగిల్ మరియు డీలక్స్ రూములు

# KALYANI HOSPITAL

Mahith X-Ray. Sai Nimish Sono Scan Virinch Laproscopy Centre

Stadium Road, Hanamkonda, Warangal - 506 001, ph:0870-2570265, 2577077 (Hospital)2577887 (Rasi)
www.kalyanihospital.in, email : kalyanihospital.hnk@gmail.com

With Best Compliments from

**SRI VENKATA KRISHNA EDUCATIONAL SOCIETY**
Old Town, Tanuku – 534 211. (A.P) website: www.svke.net



"Colleges for value based Education"

Sri.Chitturi Subbarao,
Founder,
Secretary& Correspondent

**S.D.COLLEGE OF INFORMATION TECHNOLOGY (Co-Education)** EStd: 2001
Approved by AICTE, New Delhi, Affiliated to Andhra University, Visakhapatnam
Phone: 08819 – 229742, Email: sditco@yahoo.co.in
Courses offered: MASTER OF COMPUTER APPLICATIONS (MCA)
MASTER OF BUISINESS ADMINISTRATION (MBA)

**S.K.S.D. MAHILA KALASALA (DEGREE & PG COURSES)** EStd: 1982
ACCREDITED BY NAAC WITH "B" GRADE
Ph. 08819 - 222154, Fax: 225369, Email: womens_sksd@yahoo.com
Courses offered: U.G.COURSES: SCIENCES: B.Sc., *MPC *MPCS *MSCS *CBZ *CBCBT *CBCMB
COMMERCE & MANAGEMENT: B.Com, Commercial Subjects
B.Com:Computers
ARTS: B.A.,: HEP
PG COURSES: M. Sc., (Organic Chemistry), M.Sc., (Biotechnology )

**S.K.S.D. MAHILA KALASALA (JUNIOR)** EStd: 1982
Ph. 08819 – 224243
Courses offered : GENERAL:* M.P.C (TM & EM)* BPC (TM&EM) * CEC(TM) * HEC (TM)
VOCATIONAL:*MPHW (Nursing) * A&T * CGDM * MLT *CS *BFS *M&S.

**SAROJANI DEVI COLLEGE OF D.Ed (Co-Education)** EStd: 2012
Phone: 08819 – 227044
Courses offered: D.Ed

24 hours security, RO Water plant, Indoor stadium, Bus and Hostel Facility is Available

With Best Compliments From :



Vanka Ravindranadh
Managing Director



Vanka Raja Kumari
Director
Ex.Municiapl Chairperson,
Tanuku

State of Art new cotton spinning unit
65280 Spindles
Producing Compact & Combed
Counts from 20s to 60s counts.

Slub Yarns
TFO Yarns
Dye Cone Winding Facility
Hank Yarns

# Ravali Spinners Pvt. Ltd.

Beside NH-5 Road, Peravali Mandal, Khandavalli -534330.
Phone: 08819-278344. Fax: 08819-278388
e-mail: ravalispinners@gmail.com, Visit us: www.ravalispinners.com

**Regd. Office :**
F-19, Industrial Estate, Tetali, Tanuku-534218 .
Phone : 08819-223897. Fax : 08819-224112.

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక నవంబర్ 1-15, 2014

సంపుటి - 5 సంచిక - 21

## సంపాదక వర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

## సంపాదక వర్గం

పి. రవిమారుత్
బండారు రామ్మోహన్‌రావు
ఓంకార్
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: 040-23311817

విడి ప్రతి : రు. 10 ,
ఏడాది చందా : రు. 200
మూడేళ్ళ చందా : రు. 500

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోపలి పేజీల్లో...

అవినీతిపై లోక్‌సత్తా ద్విముఖ పోరు........................................ 9
పంట పొలాల్లో ఎన్నాళ్లీ మంటలు............................................ 17
మద్యం రిటైల్ వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి................ 20
రాష్ట్ర బడ్జెట్‌లో మద్యం ఆదాయం ............................................ 22
సింగపూర్ కావాలా నాయనా..?............................................ 23
సంబరాలకు దూరమైన చంద్రబాబు పాలన ............................ 26
రిఫార్మర్ - ట్రాన్స్‌ఫార్మర్........................................................ 29
తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ.............................................30
పరాజయాలు పరీక్షలు కావాలి................................................ 34
గుంటూరులో 8వ వార్షికోత్సవం..............................................37
రాజకీయ తీర్మానం.................................................................. 38
రాజకీయ ఉద్యమంగా లోక్‌సత్తా పార్టీ.......................................41
సంస్థాగత అంశాలపై తీర్మానాలు ............................................ 43
డిసెంబర్ 9 అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం.........................50

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

♦ ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
తులిప్స్ అపార్ట్‌మెంట్స్
6-3-655, ఫ్లాట్ నెం. 407
సివిల్ సప్లయిస్ ఆఫీస్ వెనుక
సోమాజిగూడ, హైదరాబాద్ - 500 082

ఫోన్ : **040-23310288**
ఫోన్ / ఫ్యాక్స్ : **040-23311816**

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

బుక్ & కవర్ డిజైన్ : **సునీత ఆరిమిల్లి**

# లోక్‌సత్తా పార్టీ 8వ వార్షికోత్సవాలు రాజకీయ ఉద్యమ పార్టీగా సరికొత్త వ్యూహాలు

## సంపాదకీయం

లోక్‌సత్తా పార్టీ 8వ వార్షికోత్సవాలు అటు తెలంగాణ రాష్ట్రంలో, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో లోక్‌సత్తా పార్టీ కేవలం హైదరాబాద్‌కే పరిమితమైందన్న వాదనని పటాపంచలు చేస్తూ తెలంగాణా జిల్లాల నుండి 5,6 వందల మంది ప్రతినిధులు సమధికోత్సాహంతో ఆ రాష్ట్ర ప్రధమ మహాసభలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెరాస తప్ప మరొక పార్టీ లేకుండా చెయ్యాలని జరుగుతున్న ప్రయత్నాల నేపధ్యంలో, అధికారం కోల్పోయిన సంప్రదాయ పార్టీలు కకావికలమవుతున్న నేపధ్యంలో లోక్‌సత్తా పార్టీ నిజమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగే శక్తిని కూడాగట్టుకునే స్థితికి రావడం ఒక గొప్ప విశేషం. అక్కడి రాజకీయ పరిస్థితులను విశ్లేషించుకుని ఆ మహాసభ ఒక రాజకీయ వ్యూహాన్ని, సంస్థాగత నిర్మాణాన్ని ఒక ప్రత్యామ్నాయ విధానాలతో కార్యచరణ ప్రణాళికను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సత్తా పార్టీ 8వ వార్షికోత్సవం గుంటూరులో జరిగింది. 13 జిల్లాల నుండి 4000కు మించిన ప్రతినిధులతో సమావేశ మందిరం కిట కిటలాడింది. ఈ రాష్ట్రంలో ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయింది. మిగిలిన వారు అధికార పార్టీలలోకి సర్దుకుంటున్నారు. మరోపక్క ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వై.కా.పా నుండి గెలిచిన సభ్యులు కేవలం అధికారం కోసమే పోటీ చేసిన వారు కావడంతో ఒకరి తర్వాత మరొకరు అధికార పార్టీని అంటకాగుతున్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించడానికంటే తెదేపా ప్రభుత్వానికి అత్యధికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా మిత్రపక్షంగా వ్యవహరిస్తున్నారు. పైగా వై.కా.పా రాజకీయంగా నైతికతను కోల్పోయింది. అక్రమ ఆస్తుల కేసులో ప్రధమ, ద్వితీయ ముద్దాయిలుగా వున్నవారే ఆ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వున్నారు. ఆ పార్టీ ప్రతిపక్ష పాత్ర నిర్వహించగల స్థితిని, రాజకీయ ప్రత్యామ్నాయంగా పాత్ర పోషించగల నైతికతనీ కోల్పోయింది.

మరొకపక్క చంద్రబాబు పాలన తన వాగ్దానాల సుడిగుండంలో చిక్కుకుని దిక్కుతోచని స్థితిలో రాజధాని చుట్టూ, జిల్లాల అభివృద్ధి తోరణాల చుట్టూ కాలక్షేపం చేస్తున్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చ లేకపోగా అభివృద్ధికి ఖర్చు పెట్టే శక్తి ఈ ప్రభుత్వానికి లేదు. కేవలం కేంద్రం ఇచ్చే సహకారం డా॥ జయప్రకాష్ నారాయణ్ పుణ్యమా అని విభజన చట్టం సమకూరే వనరులు, వివిధ సంస్థల ఏర్పాటునే తన ప్రభుత్వం ఘనకార్యంగా చెప్పుకునే పరిస్థితి మాత్రమే వుంది. ఈ నేపధ్యంలో రాష్ట్రంలో నిజమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదగడానికి లోక్‌సత్తా పార్టీ తన వ్యూహాన్ని మార్చుకుంది. పాత పద్ధతిలో పార్టీ నడకకు స్వస్తి చెప్పాలని కొత్తమార్గం తొక్కాలని నిర్ణయించింది.

డబ్బు, మద్యం, కులం, తాయిలాల చుట్టూ తిరుగుతున్న రాజకీయ నేపథ్యాన్ని మార్చడానికి లోక్‌సత్తా పార్టీని రాజకీయ ఉద్యమ పార్టీగా రూపొందించాలని నిర్ణయించింది. లోక్‌నాయక్ జేపి ఉద్యమాన్ని, సారా వ్యతిరేక ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని కొత్త రాజకీయ నేపథ్యాన్ని సృష్టించే ప్రజా కార్యకలాపాలను ప్రారంభించాలని అందుకు తగిన విధంగా సంస్థాగత విస్తరణ, ఎన్నికైన కమిటీలతో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది.

ఈ రెండు రాష్ట్రాలలో లోక్‌సత్తా పార్టీ కొత్త వ్యూహాలతో విజయాలు సాధిస్తాయని ఆశిద్దాం.... ■

# అవినీతిపై లోక్‌సత్తా ద్విముఖ పోరు

దాదాపు 16 ఏళ్ల క్రితం, కిందటి శతాబ్దం నాటి మాట. రోజువారీ చిన్నపనికి కూడా లంచాలిస్తూ కూడా అది తమ తలరాత అని కోట్లాదిమంది ప్రజలు నలిగిపోతున్నా కూడా వ్యవస్థను మార్చగల వనరులు, ఆలోచనాసామర్థ్యం ఉన్నవారు, రాజకీయాన్ని నడిపిస్తున్న నేతలు, అవినీతి ఒక పెద్దసమస్య కాదు అని భావిస్తున్న రోజులవి. తొలితరం నేతల స్ఫూర్తిని ఇంకా వీడనివారు, అవినీతి తీవ్రత అర్థమై నలిగిపోతున్న మధ్యతరగతివారు, పాఠశాలల్లో నైతికపాఠాలు బోధిస్తున్న వారిలో, నేర్చుకుంటున్నవారిలో కొందరు మాత్రం అవినీతి అంతానికి ఏదోక గట్టి ప్రయత్నం జరగాలని బలంగా కోరుకునే దశ అది. వారు కూడా ఒక అమూర్తభావనగా అవినీతిపై పోరాటానికి సన్నద్ధంగా వున్నారు తప్ప నిర్దిష్ట పరిష్కారాలేమిటో, వాటి ద్వారా మార్పులు ఏ క్రమంలో సాధించాలో వారికీ అవగాహన లేదు. కేవలం రోడ్లెక్కి నినాదాలు చేస్తే అవినీతికి వ్యతిరేకంగా పోరాటం జరుగుతుందని భావించేవారు.

> “అవినీతి నశించాలని నినాదాలు చేస్తే కాదనే వారెవరూ ఉండరు. అవినీతికి పాల్పడేవారు కూడా అందులో చేరి నినదిస్తారు. అవినీతి కొనసాగాలని బహిరంగంగా కోరే మనిషి ఒక్కరూ కనిపించరు. కానీ అంతమాత్రాన అవినీతి తొలగిపోదు. మనిషి ప్రవర్తనని మంది సంక్షేమం కోసం క్రమబద్ధంచేసే రాజ్యవ్యవస్థ లేనినాడు అవినీతి ఖాయంగా వర్థిల్లుతుంది. మనదేశంలో నేడదే జరుగుతోంది.

ఈ దశలో ఆ రెండు అంశాలపై స్పష్టతతో అవినీతిపై లోక్‌సత్తా ఓ సమగ్ర ఉద్యమంగా సమరభేరి మోగించింది. గతంలో చేసిన అవినీతి వ్యతిరేక పోరాటాలను, ప్రక్షాళనకు చేసిన ప్రయత్నాలను పరిగణలోకి తీసుకుంటూనే, అవినీతి నిరోధానికి తగిన బలమైన వ్యవస్థల్ని ఏర్పాటు చేయటానికి మునుపెన్నడూలేని పరిష్కారాలను, అవకాశాలను చూపుతూ అవినీతి అంతాన్ని ఓ బలమైన రాజకీయ ఎజెండాగా లోక్‌సత్తా చేయగలిగింది.

మొదటగా, అవినీతి అనేది భారతదేశం ఎదుర్కొంటున్న ఒక భయంకర జాడ్యమని, దాన్నలాగే వదిలేస్తే పేదలను, నిస్సహాయులను పీల్చిపిప్పిచేస్తుందని, అభివృద్ధిని, సమాజాన్ని క్రమంగా కబళించేస్తుందని, కాబట్టి భారతదేశ నిర్మాణానికి మౌలిక ఎజెండాగా అవినీతి నిర్మూలన పోరాటాన్ని చేపట్టాలని లోక్‌సత్తా నిర్ద్వంద్వంగా పేర్కొంది. అలాగే, ఇదేదో కేవలం గడచిన కొన్ని సంవత్సరాల నుంచి మాత్రమే వచ్చిన సమస్యకాదని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే ఉన్నసమస్యని, బహుముఖ వ్యవస్థీకృతంగానే ఆ జాడ్యాన్ని అంతం చేయాలని స్పష్టంచేసింది. ఉదాహరణకు, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948లోనే మహాత్మాగాంధీకి వచ్చిన లేఖలలో సైతం అవినీతి ప్రస్తావన ఉంది. అందులో దేశభక్త కొండా వెంకటప్పయ్య వంటి వారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో ఆనాటి లంచగొండితనాన్ని సవివరంగా పేర్కొంటూ ఎంతో ఆవేదనతో గాంధీగారికి లేఖ రాశారు. ఆ లేఖను స్వయంగా తన ప్రార్థనాసమయంలో గాంధీజీ బైటపెట్టారు. అలాగే కేవలం లోక్‌పాల్ వంటి ఒక చట్టంతోనే అవినీతి అంతం సాధ్యంకాదని, అధికార వికేంద్రీకరణతో జనం చేతులలోకి అధికారం తీసుకెళ్లటం సహా వివిధ సమూల సంస్కరణలతో బహుముఖ పోరాటం చేయాలని వివరించింది.

అవినీతిపై పోరాట చైతన్యాన్ని ఇంకా విస్తరించే మంచి ఉద్యమాలు వచ్చినా, ఎజెండా, పంథా లోక్‌సత్తాదే సరైనదని ఇన్నేళ్లకాలంలో నిగ్గుతేలింది. 1997లో లోక్‌సత్తా ఉద్యమాన్ని ప్రారంభించిన సమయంలో 'భవిష్యత్ భారతం' దార్శనిక వ్యాసాల ద్వారా ప్రజలతో నేను పంచుకున్న ఈ మాటలు ఆ వాస్తవాన్నే రుజువుచేస్తున్నాయి...

“అవినీతి నశించాలని నినాదాలు చేస్తే కాదనే వారెవరూ ఉండరు. అవినీతికి పాల్పడేవారు కూడా అందులో చేరి నినదిస్తారు. అవినీతి కొనసాగాలని బహిరంగంగా కోరే మనిషి ఒక్కరూ కనిపించరు. కానీ అంతమాత్రాన అవినీతి తొలగిపోదు. మనిషి ప్రవర్తనని మంది సంక్షేమం కోసం క్రమబద్ధంచేసే




రాజ్యవ్యవస్థ లేనినాడు అవినీతి ఖాయంగా వర్ధిల్లుతుంది. మనదేశంలో నేడదే జరుగుతోంది. జనసామాన్యాన్ని ప్రతిరోజూ, ప్రతిచోటా అవినీతి పీడిస్తోంది. సరైన సంస్కరణల్ని సమగ్రంగా చేపట్టనంతవరకూ ఎన్నిసార్లు ఎన్ని ప్రభుత్వాలను ఓడించి కొత్త ప్రభుత్వాలను ఎన్నుకున్నా ప్రజలకు అవినీతి బాధలు తప్పవు. చివరకు ప్రజాస్వామ్యం అంటే ప్రజలకున్న విశ్వాసం సడలిపోతోంది. 'ఏ రాయి అయితేనేం పళ్ళూడగొట్టుకోవటానికి, ఎవరు గెలిస్తేనేమి, జరిగేది ఒకటేగా!' అనే నిరాశ వ్యాప్తి చెందుతోంది.

అందుకే నినాదాలతో కాలక్షేపం చేయకుండా, అవినీతిని అంతమొందించటానికి అవసరమైన నిర్దిష్ట కార్యక్రమాల్ని, పాలనా సంస్కరణల్ని చేపట్టాలి. వీటి పట్ల అవగాహనతో క్రమపద్ధతిలో పోరాడితే ఖచ్చితంగా విజయం సాధించగలం.

అవినీతి పోవాలంటే మన వ్యవస్థలో ఆటగాళ్లను మారిస్తే చాలదు–ఆట నియమాలనే మార్చి ప్రజలకు జవాబుదారీగా ఉండే దాపరికంలేని పాలనావ్యవస్థను నిర్మించాలి. ప్రజలకు నిజమైన అధికారాన్నిచ్చి ప్రజాస్వామ్యాన్ని సార్థకం చేయాలి. తప్పుచేసిన వాళ్లకి వెంటనే దండన ఉండే విధంగా పాలనని సంస్కరించాలి.

అవినీతికి పాల్పడినవారికి శిక్ష పడుతుందన్న భయాన్ని, నీతిపరులకు గుర్తింపు ఉందన్న విశ్వాసాన్ని కలిగించటం తక్షణావసరం. కౌటిల్యుడి అర్థశాస్త్ర కాలం నుంచి నేటివరకు, అభివృద్ధి చెందిన దేశాల నుంచి భారత్ తదితర అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలవరకు, అన్ని కాలాలలోనూ, అన్ని సమాజాలలోనూ ఇదే సత్యం.

అన్ని స్థాయిలలో బలమైన అవినీతి నిరోధక సంస్థల్ని ఏర్పాటు చేసే చట్టం తెచ్చి, నిర్దిష్ట కాలంలో–ఆరోపణలు వచ్చిన నాటి నుంచి 90రోజులలోగా– విచారణ పూర్తిచేసి నిజనిర్ధారణ చేయాలి. ఒకసారి ఫలానా వ్యక్తి అవినీతికి పాల్పడ్డాడని సంస్థ నిర్ణయం చేస్తే ఆ నిర్ణయం ప్రభుత్వానికి శిరోధార్యం కావాలి. మళ్లీ వేరే ప్రక్రియ లేకుండా తక్షణం కొన్ని శిక్షలు అమలు జరగాలి. అవినీతిపరుడు వెంటనే పదవి కోల్పోవాలి. దాంతోపాటు అతడి ఆస్తిపాస్తుల మొత్తం, అతడి సమీప బంధువులు ఆస్తులు తక్షణం ప్రభుత్వపరం కావాలి. ఆస్తులు జప్తుచేయకపోతే లక్షల రూపాయల లంచం పొందాక, ఆ ఉద్యోగికి జరిగే నష్టం స్వల్పం. కోట్లు తినేసినవాళ్ళకి నెలజీతం ఇచ్చే ఉద్యోగం పోవటం మాత్రమే శిక్ష అయితే, చాలామంది అందుకు సిద్ధపడతారు. నేటి పరిస్థితులలో ఉద్యోగం ఊడటంతోపాటు, ఆ ఉద్యోగికి, అతని కుటుంబానికి చెందిన ఆస్తులు పోతాయన్న భయం ఉంటే, చాలామంది అవినీతికి దూరంగా ఉంటారు. అతణ్ణి వెంటనే న్యాయస్థానంలో విచారించి, కనీసం ఐదుసంవత్సరాలకు తగ్గకుండా కఠిన జైలుశిక్ష విధించే ఏర్పాటు ఉండాలి. అలాంటి కేసులలో ఒక అప్పీలుకి మించి లేకుండా న్యాయవిచారణ, అప్పీలు రెంటికీ ఒక్కొక్కస్థాయిలో 90 రోజుల పరిమితిలో విధిగా న్యాయనిర్ణయం జరిగే విధంగా చట్టం చేయాలి. నిష్పాక్షిక రాజ్యాంగ నియామకం, 90 రోజులలో అవినీతి ఆరోపణలపై తుది నిర్ణయం, విధిగా పదవి నుంచి తొలగింపు, సొంత, ఇతర కుటుంబసభ్యుల ఆస్తి ప్రభుత్వపరం, కనీస జైలుశిక్ష, అప్పీళ్ళకు పరిమితులు– ఇవన్నీ కఠినంగా అనిపించవచ్చు. కానీ దేశవాసుల భవిష్యత్తుని సంరక్షించుకోవాలంటే, ఈపాటి కాఠిన్యం నేటి పరిస్థితులలో అవసరం. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం అంటే విశృంఖలత్వం కాకూడదు. నిర్లజ్జగా అవినీతికి పాల్పడేవాళ్లని శిక్షించక పోవటంతో, అవినీతి స్వేచ్ఛని, జాతి ప్రగతిని తీవ్రంగా దెబ్బతీస్తోంది.



అవినీతిని పూర్తిగా అదుపులోకి తేవాలంటే కేవలం చట్టపరమైన ఏర్పాట్లు చాలవు. బలమైన అవినీతి నిరోధక చట్టంతోపాటు ఇతర పాలన, రాజకీయ సంస్కరణలను చేపట్టాలి. అధికారాన్ని వికేంద్రీకరించి జనం చేతులలోకి తీసుకెళ్ళేందుకు, రాజకీయ, ఎన్నికల వ్యవస్థల్ని సమూలంగా మార్చేందుకు, ఉద్యోగులు, అధికారుల నియామకాలలో మధ్య యుగ సంస్కృతిని అంతమొందించేందుకు, నేరమయ రాజకీయాన్ని అణచివేసేందుకు, న్యాయస్థానాలు సకాలంలో న్యాయాన్నందించేందుకు కావలసిన మౌలిక ప్రజాస్వామ్య సంస్కరణలు చేపట్టాలి. అలాగని ఒక దానికోసం మరొకటి ఆగనక్కర్లేదు. రాజ్యవ్యవస్థని కలుషితం చేస్తున్న అవినీతిని సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే వెంటనే అందుకు యుద్ధప్రాతిపదికన చట్టపరమైన చర్యలు చేపట్టాలి."

అవినీతి అంతానికి సింగిల్ ఫార్ములా లేదు కాబట్టి, బహుముఖ పోరాటం చేయాలి కాబట్టి, ఆవేశంతోపాటు అవగాహనతో, ఓర్పుతో పోరాడితేనే ఫలితాలు సాధించగలమని ప్రజలకు వివరిస్తూ, ఆ దిశగానే ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేందుకు తగిన కార్యాచరణను తీసుకున్నాం. చివరకు అవినీతి అంతానికి, లోక్‌సత్తా పర్యాయపదంగా మారింది. అవినీతి అంతం... లోక్‌సత్తా పంతం నినాదం ప్రజలలో విశేష ప్రాచుర్యం పొందింది.

లోక్‌సత్తా కృషి వల్ల అవినీతి జాడ్యంపై, అవినీతి నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ దిశగా ప్రజలలో కొంత చైతన్యం వ్యాపించింది. ఆంధ్రప్రదేశ్‌తో మొదలుపెట్టి దేశవ్యాప్తంగా రాజకీయనేతలు, పార్టీలు అవినీతి గురించి మొక్కుబడిగానైనా మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు తప్పనిసరిగా తమ ఆస్తుల వివరాలను, నేరచరిత్రను వివరించాల్సిన చట్టాన్ని, పార్టీలకు ఇచ్చే విరాళాలలో నల్లధనాన్ని అదుపుచేయటానికి ఆ చందాలకు ఆదాయపు పన్ను రాయితీని కల్పించే పార్టీ ఫండింగ్ చట్టాన్ని లోక్‌సత్తాయే సాధించింది. అవినీతి నిరోధకంలో ఇవి కీలకపరిణామాలే అయినా, దేశనిర్మాణానికి అవసరమైన ఎజెండాపై రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలనూ ఏకం చేసేందుకు లోక్‌సత్తా ప్రయత్నిస్తున్నా అవినీతిరహిత పార్టీని, అభ్యర్థులను ఎన్నుకునే అవకాశం ప్రజలకు లేకపోవటం, పార్టీలు కూడా ప్రజలకు తాము తప్ప గత్యంతరం లేదనే పెత్తందారీ ధోరణితో అవినీతిపై దాటవేత ధోరణితో వ్యవహరిస్తుండటం వల్ల లోక్‌సత్తా 2006లో రాజకీయ పార్టీగా వచ్చి అవినీతి నిర్మూలన కోరుకునే వారికి ఒక వేదికను అందించింది. వివిధ దేశాలలో అవినీతి నిర్మూలనకు జరిగిన ప్రామాణిక ప్రయత్నాలన్నిటినీ అధ్యయనం చేసి భారతీయ పరిస్థితులకు అన్వయించి బలమైన లోక్‌పాల్ కోసం రెండో పరిపాలనాసంస్కరణల సంఘం (ఏఆర్‌సీ)లో సభ్యునిగా నేను రాసిన అంశాలను క్రోడీకరించి కేంద్రంలో బలమైన లోక్‌పాల్, రాష్ట్రాలలో బలమైన లోకాయుక్త, జిల్లాలలో అంబుడ్స్‌మన్‌ని ఏర్పాటు చేయాలని ప్రయత్నం ప్రారంభించాం. (రెండో ఏఆర్‌సీలోని అంశాలను పరిగణలోకి తీసుకునే బ్రిటన్ వంటి దేశాలు తమ అవినీతి నిరోధక వ్యవస్థను పటిష్ఠం చేసుకునేలా కొత్తచట్టాలు చేసుకున్నాయి). ఆంధ్రప్రదేశ్‌లో అప్పటికే రాజకీయ నేతలు, ఉన్నతాధికారుల అవినీతి మేటలు వేసింది. దేశంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ అవినీతి సొమ్ముతో అధికారంలోకి రావటం, తరతరాలకూ సరిపడా వేలకోట్ల సొమ్ముల్ని దోచేయటం జరిగిందని, ఇందులో కొందరు ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారులు కూడా వాటాలు పొంది వందలకోట్లు పోగేసుకున్నారని స్పష్టమైన ఆరోపణలు వచ్చాయి. డబ్బు, మద్యం పంచకుండా కేవలం రూ. 4,92,326 వ్యయంతో 2009 ఎన్నికలలో కూకట్‌పల్లి శాసనసభాస్థానం నుంచి ఎన్నికైన నేను, అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన జూన్ నెలలోనే రాష్ట్రంలో బలమైన లోకాయుక్తని తెచ్చి అవినీతిపరుల

ఆటకట్టించటానికి అవినీతి నిరోధక చట్టసవరణ బిల్లు-2009ని అధికార, ప్రతిపక్ష పార్టీలతోపాటు శాసనసభలోని అన్ని విపక్షపార్టీలకూ అందచేశాను (జూన్ 10, 2009న). ఆ చట్టాన్ని ఆమోదించి అవినీతి నిర్మూలనకు చిత్తశుద్ధిని, రాజకీయ సంకల్పాన్నీ చాటాలని కోరాను. ఆ బిల్లు స్ఫూర్తితోనే తెలుగులో 'లీడర్' అనే సినిమా కూడా వచ్చింది.




ఆ బిల్లుకు అన్ని పార్టీల మద్దతును కోరటంతోపాటు ప్రజల్ని చైతన్యపరిచేందుకు అమెరికాలోని పీపుల్ ఫర్ లోక్‌సత్తా అనే స్వచ్ఛంద రాజకీయ సంస్థ 1930లలో గాంధీ స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా దండియాత్ర తరహాలో యాత్ర నిర్వహించింది. 2011 మార్చిలో వారు దండియాత్ర-2 పేరుతో అమెరికాలోని శాన్‌డిగో నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో వరకూ 35 నగరాలలో గాంధీ ఆనాడు నడిచినంత దూరం (240 మైళ్లు) అవినీతికి వ్యతిరేకంగా పాదయాత్ర చేశారు.

ఆ స్ఫూర్తితోనే అన్నా హజారే బృందం 2011లో లోక్‌పాల్‌పై ఢిల్లీ, ముంబయి కేంద్రంగా ఐఏసీ (ఇండియా ఎగనెస్ట్ కరప్షన్) పేరుతో ఉద్యమం చేపట్టింది. 2జీ స్పెక్ట్రం, కామన్వెల్త్, ఆదర్శ్ వంటి అతి భారీ కుంభకోణాలు వరసగా వెలుగులోకి రావటం, మునెపెన్నడూ లేని రీతిలో మీడియా కూడా అవినీతి వ్యతిరేక ఉద్యమానికి తనవంతు సహకారం అందించటంతో అన్నా ఉద్యమం జాతి మొత్తాన్నీ కదిలించింది. అవినీతికి వ్యతిరేకంగా ప్రజలలో ఆలోచనాపరులు మూకుమ్మడిగా పెద్దఎత్తున కదిలారు. అన్నా పోరాటపంథాను వ్యతిరేకించినా, ఆయన బృందం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని లోక్‌సత్తా మనస్ఫూర్తిగా సమర్థించింది. యూపీయే ప్రభుత్వ నియంతృత్వ, అనుచిత దాడుల నుంచి ఆయనకు అండగా నిలబడింది. రాజకీయ, పాలనావ్యవస్థలలోని అవినీతిని కట్టడిచేసేలా బలమైన అవినీతి నిరోధక వ్యవస్థల్ని వేగంగా నిర్మించేందుకు అదో మంచి అవకాశంగా వినియోగించాలని లోక్‌సత్తా భావించింది. నేను దేశవ్యాప్తంగా వివిధ నగరాలలో పలు కార్యక్రమాలలో పాల్గనటంతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా లోక్‌పాల్ రథయాత్ర పేరుతో విస్తృతంగా పర్యటించి ఆయా వ్యవస్థల ఏర్పాటుపై పైపైన కాకుండా లోతైన అవగాహనను ప్రజలలో, ముఖ్యంగా యువత, విద్యార్థులలో పెంచేందుకు గట్టి ప్రయత్నం చేశాను. కరపత్రాలు, చిన్నపుస్తకాలను విరివిగా వారికి అందించాం. లోక్‌సత్తా ప్రధాన కృషితో 2005లో వచ్చిన పాలనా సమాచారహక్కు చట్టంతో రూపుదిద్దుకున్న పౌరయోధులు, లోక్‌సత్తా కార్యకర్తలు ఐఏసీ ఉద్యమంలో పెద్దఎత్తున పాల్గన్నారు.

లోక్‌పాల్ ఉద్యమ సమయంలో చాలా బాధ్యతాయుతంగా, వాస్తవిక దృక్పథంతో స్పందించిన లోక్‌సత్తా, తన వంతు బాధ్యతగా లోక్‌పాల్ ముసాయిదా బిల్లును తయారుచేసి కేంద్రప్రభుత్వానికి, పార్లమెంటులోని అన్నిపార్టీల సభ్యులకు, పార్లమెంటు స్థాయీ సంఘానికి అందచేసింది. లోక్‌సత్తా డ్రాఫ్ట్ బిల్లులోని అంశాలను తీసుకుని జన్ లోక్‌పాల్‌లో పలుమార్లు మార్పులుచేర్పులు చేసుకున్నారు కూడా. విభేదాలపేరుతో ఉద్యమం నీరుగారిపోకుండా లోక్‌పాల్‌పై ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు ఢిల్లీ, హైదరాబాద్‌లో వివిధ అవినీతి నిరోధక వ్యవస్థలలో పనిచేసిన నిజాయతీపరులైన ఉన్నతాధికారులతో, మీడియా, న్యాయ వ్యవస్థల ప్రముఖులతో, అరవింద్ కేజ్రీవాల్, కిరణ్‌బేడీ తదితర సామాజిక ఉద్యమకారులుసహా జాతీయస్థాయి పౌరప్రముఖులతో రౌండ్‌టేబుల్ సమావేశాలను నిర్వహించాం. ఇందులో ఏకాభిప్రాయంతో కొన్ని అంశాలను ఆమోదించి పార్లమెంటరీ స్థాయీసంఘం ముందు వాదనల్ని వినిపించాం. ముఖ్యంగా జాతీయస్థాయిలో లోక్‌పాల్‌లాగే, రాష్ట్రాలలో బలమైన లోకాయుక్త ఒకేసారి వచ్చేలా పార్లమెంటులో లోక్‌పాల్ చట్టాన్ని తేవాలని, ఐక్యరాజ్యసమితి అవినీతి నిరోధక తీర్మానాన్ని భారతప్రభుత్వం

ధృవీకరించినందున ఇలా జాతీయస్థాయి చట్టం చేసే అధికారం పార్లమెంటుకు ఉందని లోక్‌సత్తా వాదించింది. అయితే రాష్ట్రాలకు అధికారం పేరుతో సాంప్రదాయ రాజకీయ పార్టీలు ఆ వాదనను వీగిపోయేలా చేశాయి. దాదాపు 80శాతం బలమైన లోక్‌పాల్ 2011లోనే వచ్చే అవకాశాన్ని పంతాలు, పట్టింపులు, పక్షపాత రాజకీయాల వల్ల భారతదేశం కోల్పోయినా లోక్‌సత్తా నిరుత్సాహపడ లేదు. జాతిహితం కోసం అందరినీ ఏకం చేసి బలమైన చట్టాన్ని తెచ్చేందుకు తన పోరాటాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఉంది. లోక్‌పాల్, లోకాయుక్తలతోపాటు, పౌరులకు ప్రభుత్వ సేవల్ని, అంటే ధ్రువపత్రాలు, పాసుపుస్తకాలు వంటి సేవల్ని ఒక హక్కుగా నిర్ణీత కాలవ్యవధిలో అందించటం, అందించలేకపోతే రోజుకు కనీసం రూ.100 చొప్పున జరిమానా చెల్లించేలా సిటిజన్స్ ఛార్టర్ చట్టం, రాజ్యాంగపరిరక్షణకు కీలకమైన న్యాయవ్యవస్థలో అవినీతి నిరోధానికి జాతీయ జ్యుడీషియల్ ఏర్పాటు కోసం లోక్‌సత్తా కృషి చేస్తోంది. వీటన్నిటినీ త్వరలో సాకారం చేయగలమన్న విశ్వాసం ఉంది.

**లోక్‌పాల్, లోకాయుక్త, సిటిజన్స్ ఛార్టర్లు, జాతీయ జ్యుడీషియల్ కమిషన్‌లపై లోక్‌సత్తా ప్రతిపాదనలు స్థూలంగా...**

**లోక్‌పాల్‌పై...**

(ప్రభుత్వ లోక్‌పాల్ బిల్లుతోపాటు పౌరసమాజ కార్యకర్తల నుంచి, డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ నుంచి వచ్చిన అన్ని సూచనల్ని కూడా పార్లమెంటు స్థాయీ సంఘం పరిగణలోకి తీసుకుంటుందని ప్రధానమంత్రి డా॥ మన్మోహన్ సింగ్ ఆగస్టు 25, 2011న లోక్‌సభకు చెప్పారు) భారత ప్రభుత్వ లోక్‌పాల్, లోకాయుక్త బిల్లు, 2011కు సవరణలు సూచిస్తూ ఆగస్టు 26, 2011న, సెప్టెంబర్ 07,2012న పార్లమెంటరీ స్థాయీ సంఘం ముందు నిర్మాణాత్మకంగా, సృజనాత్మకంగా లోక్‌సత్తా వినిపించిన ప్రధాన వాదనలివి...

- లోక్‌పాల్ బిల్లులో భాగంగానే రాష్ట్రాల్లో బలమైన లోకాయుక్తల్ని ఏర్పాటు చేయాలి. పార్లమెంటు 'లోక్‌పాల్ మరియు లోకాయుక్తల చట్టం'ను తీసుకురావాలి. క్రిమినల్ చట్ట నిబంధనలు, నేర పరిశోధన కేంద్రం రాష్ట్రాల ఉమ్మడి జాబితాలోకి వస్తాయి కాబట్టి లోకాయుక్తపై చట్టం చేసే అధికారం పార్లమెంటుకు ఉంది. దాంతోపాటు, ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక ఒప్పందాన్ని భారతదేశం ధృవీకరించినందున రాజ్యాంగంలోని ఆర్టికల్ 253కింద కూడా అవినీతిపై దేశవ్యాప్తంగా వర్తించే చట్టాన్ని చేసే అధికారం పార్లమెంటుకు ఉంది. అంతర్జాతీయ ఒప్పందాలకనుగుణంగానే గతంలో భారత ప్రభుత్వం మానవ హక్కులకు సంబంధించి, మనీ లాండరింగ్‌కు సంబంధించి చట్టాల్ని చేసిందని మేం కమిటీ దృష్టికి తీసుకొచ్చింది. అయితే రాష్ట్రాల అధికారాలను హరిస్తున్నారంటూ అసలు లోక్‌పాల్ బిల్లుకే ఎసరు పెట్టేలా సాంప్రదాయపార్టీలు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు వ్యవహరిస్తున్నందున, వివాదాన్ని అధిగమించేందుకు లోకాయుక్తపై తుదినిర్ణయాన్ని రాష్ట్రాలకే వదిలివేయాలి.
- అవినీతికి నిర్వచనాన్ని మార్చి పరిధిని విస్తరించాలి. లాలూచీ పడి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించిన కేసుల్లో శిక్షల స్థాయిని పెంచటానికి, అవినీతిపరులైన ప్రజాప్రతినిధులు, ఇతర ప్రజాసేవకుల ఆస్తుల్ని జప్తు చేయటానికి, సి.వి.సి, లోకాయుక్తలకు ప్రాసిక్యూషన్ అధికారాలు ఇవ్వటానికి అవినీతి నిరోధక చట్టం, ఇతర చట్టాలను సవరించాలి. 1988లో ఓ విచారణ సందర్భంగా స్మగ్లర్లు, విదేశీమారకద్రవ్యం ఎగవేతదారుల చట్టం, 1976ను పూర్తిగా సమర్థిస్తూ, అవినీతి కేసులలో కూడా అలా ఆస్తులు జప్తుచేసే చట్టపరమైన నిబంధనలు ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. (అక్రమార్జన చేసినందుకు ఇటీవల అమెరికాలో ఇల్లినాయిస్ గవర్నర్, ఒక ఎన్నారై వైద్యుల జంట తమ ఆస్తులు మొత్తం కోల్పోయిన వైనాన్ని ఇక్కడ కమిటీ సభ్యులకు ఉదాహరణగా వివరించాం).
- లోక్‌పాల్, లోకాయుక్తలు అవి విచారణ జరుపుతున్న కేసుల విషయంలోనే కాకుండా, అవినీతి నిరోధానికి సంబంధించిన అన్ని కేసులకూ సంబంధించిన విషయాలలో మొత్తం ప్రాసిక్యూటర్లను నియమించి, వారిని పర్యవేక్షించే అధికారం ఉండాలి.
- కొన్ని మినహాయింపులు, ముందు జాగ్రత్తలతో ప్రధానమంత్రిని కూడా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకురావచ్చు. పదవిలో ఉన్న ప్రధానమంత్రిపై లోక్‌పాల్ విచారణ జరపాలంటే... లోక్‌పాల్‌లోని మూడింట రెండు వంతుల మంది సభ్యులు తమ ముందున్న సాక్ష్యాధారాలను పరిగణలోకి

తీసుకుని, పార్లమెంటరీ కమిటీకి అందచేసి, ఆ కమిటీ అనుమతిస్తే ప్రధానమంత్రి ప్రవర్తనపై విచారణ చేపట్టవచ్చు. పార్లమెంటరీ కమిటీలో ఉప రాష్ట్రపతి, స్పీకర్, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు/ నాయకురాలు ఉంటారు. అదే సందర్భంలో, భారతదేశ సార్వభౌమాధికారం, సమగ్రత, దేశ రక్షణ, ఇతర దేశాలతో స్నేహసంబంధాలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై వచ్చే ఎటువంటి ఆరోపణలపై విచారణను లోక్‌పాల్ లేదా పార్లమెంటరీ కమిటీ అనుమతించకుండా ప్రధాని పదవికి రెండవ రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయాలి.

- మంత్రులు, ఎంపీలు, ఒక హోదా దాటిన అధికారులందరూ, గ్రూప్ 'ఎ' అధికారులందరూ, రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ, ఒక పరిధి దాటిన స్వచ్ఛంద సంస్థలు లోక్‌పాల్ పరిధిలోకి వస్తారు. ముఖ్యమంత్రులందరూ లోక్‌పాల్ పరిధిలోకి రావాలి. (ఒకవేళ లోక్‌పాల్ పరిధిలోకి చట్టం ముఖ్యమంత్రులను చేర్చకపోతే, వాళ్లు లోకాయుక్త పరిధిలోకి రావాలి)

- దిగువస్థాయి అధికారులు సి.వి.సి (కేంద్ర విజిలెన్స్ కమిషన్) పరిధిలోకి వస్తారని, ఎక్స్-అఫీషియో సభ్యులుగా సి.వి.సి లోక్‌పాల్ పరిధిలో ఉంటూ అయితే సి.వి.సి చట్టం కిందే ప్రత్యేక ప్రతిపత్తితో పనిచేస్తుంది.

- ఉన్నతస్థాయి జ్యుడీషియరీకి చెందిన న్యాయమూర్తులు లోక్‌పాల్ పరిధిలోకి రాకూడదని సవరణ పేర్కొంది. న్యాయమూర్తుల నియామకాలకు, తొలగింపునకు ఉప రాష్ట్రపతి నేతృత్వంలో ప్రధానమంత్రి, స్పీకర్, న్యాయశాఖామంత్రి, పార్లమెంటు ఉభయసభల ప్రతిపక్ష నాయకులు, ప్రధాన న్యాయమూర్తి (ముఖ్యమంత్రి, హైకోర్టు న్యాయమూర్తుల విషయంలో సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి)లతో ఒక జాతీయ జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. జ్యుడీషియల్ స్టాండర్స్ మరియు అకౌంటబిలిటీ బిల్లును చట్టంగా చేయాలి. ఈ రెండూ ఉన్నతస్థాయి న్యాయవ్యవస్థకు సంబంధించిన అంశాలను పరిష్కరించగలుగుతాయి. హైకోర్టు నియంత్రణలో ఉన్న దిగువస్థాయి న్యాయవ్యవస్థ అలాగే కొనసాగుతుంది.

- బిల్లులో ప్రతిపాదించిన 9మంది లోక్‌పాల్ ఎంపిక కమిటీ ఒక చిన్న సవరణతో సహేతుకంగానే ఉంది: న్యాయ కోవిదుని మరియు విశిష్ట పౌరుని కేంద్రప్రభుత్వం కాకుండా మిగిలిన ఏడుగురు సభ్యులూ నామినేట్ చేయాలి.

- సి.వి.సి (ఛైర్మన్ + 2 సభ్యులు) లోక్‌పాల్ ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉండాలి. లోక్‌పాల్ తరహాలోనే వారి నియామకాలు జరగాలి. గ్రూప్ 'ఎ', ఉన్నత స్థాయి అధికారులపై వచ్చిన ఆరోపణలను లోక్‌పాల్‌కు బదిలీ చేయటం మినహా చట్టంలోని అన్ని బాధ్యతల్నీ సి.వి.సి నిర్వర్తిస్తుంది.

- ఒక్కసారి సి.వి.సిని లోక్‌పాల్‌తో సంధానం చేసి లోక్‌పాల్ చట్టం, సి.వి.సి చట్టం కిందే ఆ వ్యవస్థ పనిచేస్తుంటే, సి.బి.ఐపై పర్యవేక్షణతోపాటు మార్గదర్శకత్వాన్ని కూడా ఆ వ్యవస్థ అందించగలుగుతుంది. సి.బి.ఐని రెండు విభాగాలుగా చేయాలి. సాధారణ నేరపరిశోధనా విభాగం, రెండోది అవినీతి నిరోధక విభాగం. అవినీతి నిరోధక సి.బి.ఐ కేవలం సి.వి.సికి జవాబుదారీగా ఉంటుంది తప్ప ప్రభుత్వానికి కాదు.

- రాష్ట్రాల ఏసీబీలను (అవినీతి నిరోధక సంస్థలను) లోకాయుక్తల పర్యవేక్షణ, మార్గదర్శకత్వంలోకి తేవాలి. రాష్ట్రాల్లో విజిలెన్స్ యంత్రాంగాన్ని లోకాయుక్త పర్యవేక్షిస్తుంది.

- రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు చేసినట్టుగా... ఫిర్యాదుల పరిష్కార అథారిటీని (గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ)ని జాతీయస్థాయిలో, ప్రతి రాష్ట్రంలో కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి.

- లోక్‌పాల్/ లోకాయుక్త విచారణ ఆధారంగా అధికారులను పదవి నుంచి వైదొలగమనే, తొలగించే, హోదాను తగ్గించే ఏర్పాటు లోక్‌పాల్ బిల్లులో ఉండాలి. ఒక ప్రజాసేవకుని ప్రవర్తన తీవ్ర శిక్షార్హమైనదని ఒక్కసారి లోక్‌పాల్/ లోకాయుక్త నిర్ణయించాక అనంతర విచారణను తప్పనిసరి చేయకూడదు.

- లోక్‌పాల్, లోకాయుక్త బిల్లులోని కొన్ని లొసుగుల్ని, అసంబద్ధ జోడింపుల్ని కూడా స్పష్టంగా కమిటీ దృష్టికి తెచ్చాం. ఉదాహరణకు, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాలలోని ప్రజావసరుల కేటాయింపు, గుత్తాధిపత్యం అంశాలను లోక్‌పాల్ పరిధిలోకి తేవటంలో విఫలమయ్యారని వివరించాం. అలాగే కాలనీ సంక్షేమ సంఘాల నుంచి మీడియా సంస్థలు, రాజకీయ పార్టీల వరకూ లక్షలాదిసంస్థలను ఈ బిల్లు లోక్‌పాల్ పరిధిలోకి తీసుకొస్తుందని, ఈ నిబంధన వల్ల లోక్‌పాల్ బాధ్యతల

నిర్వహణ ఆచరణలో అసాధ్యంగా మారుతుందని, అసంబద్ధమైన విషయాలలో జోక్యం చేసుకుని పౌరుల స్వేచ్ఛకు భంగం కలిగించటం రాజ్యాంగ విరుద్ధం కూడా అని తెలిపింది. ఇలాంటి లొసుగుల్ని, ఆచరణసాధ్యంకాని జోడింపుల్ని సెలెక్ట్ కమిటీ సరిదిద్దాలని కోరాం.

**సిటిజన్స్ ఛార్టర్ల ఏర్పాటుపైనా లోక్‌సత్తా కృషికి గుర్తింపు, కమిటీ ముందు ప్రతిపాదనలు...**

లోక్‌పాల్‌పై లోక్‌సత్తా ఇచ్చిన పలు సమగ్ర సూచనల్ని పరిగణలోకి తీసుకున్న పార్లమెంటరీ కమిటీ, ఆ నేపథ్యంలోనే సిటిజన్స్ ఛార్టర్ల చట్టానికి సంబంధించి కూడా సూచనల్ని కోరుతూ లోక్‌సత్తాను ఆహ్వానించింది. 2000 సంవత్సరంలోనే లోక్‌సత్తా సిటిజన్స్ ఛార్టర్లను రూపొందించి వాటి అమలు కోసం ఉద్యమించింది. 2001 నుంచి తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోని మునిసిపాలిటీలలో సిటిజన్స్ ఛార్టర్లు అమలులోకి వచ్చేలా చేసిన విషయం తెలిసిందే.

నిర్ణీత కాలవ్యవధిలో పౌరులకు వస్తు,సేవల్ని ఒక హక్కుగా అందించటం, పౌరుల ఫిర్యాదుల్ని పరిష్కరించటం కోసం ఉద్దేశించిన సిటిజన్స్ ఛార్టర్ల బిల్లు, 2011పై 2012, ఫిబ్రవరి 8న న్యూఢిల్లీలో కేంద్ర న్యాయ, ప్రజాఫిర్యాదుల విభాగ పార్లమెంటరీ సంఘం ముందు హాజరై లోక్‌సత్తా వాదనల్ని వినిపించాం.

**2 జీ లైసెన్సుల రద్దుకు సుప్రీంకోర్టులో పోరాటం, కార్పొరేట్ చట్టాలలో మార్పు కోసం కృషి...**

దేశాన్ని కుదిపేసిన 2జీ స్పెక్ట్రంలో లైసెన్సుల అతిభారీ కుంభకోణంపై లోక్‌సత్తా పదులవేల పోస్టుకార్డులతో, ప్రధానికి రూ.1 మనియార్డర్లతో ప్రచారయుద్ధం చేశాక డిసెంబర్, 2010లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జె.ఎం లింగ్డో, ఎన్.గోపాలస్వామి, టి.ఎస్ కృష్ణమూర్తి, పి.శంకర్, జూలియో రెబిరో, అడ్మిరల్ తహిల్యాని తదితర సుప్రసిద్ధ భారతీయులు కూడా పిటిషన్‌లో భాగస్వాములుగా ఉన్నారు. 2జీ అక్రమాల వల్ల ఖజానాకు నష్టం ఎన్ని వేలకోట్లు అనే అంశాన్ని పక్కనపెడితే, ఆ కేటాయింపులో అక్రమాలు జరిగాయనటంలో సందేహం లేదని లోక్‌సత్తా తిరుగులేని సాక్ష్యాలను చూపింది. లాలూచీపడి ప్రకృతి వనరుల్ని కేటాయింపు చేసిన ఈ అవినీతిపై లోక్‌సత్తా వాదనల్ని అంగీకరించిన సుప్రీంకోర్టు 122 లైసెన్సుల్ని రద్దుచేసింది. (2జీ కుంభకోణం జరగటానికి ముందు, అంతర్జాతీయ పోటీ వేలం ద్వారా కేటాయింపుల్ని చేసి వుంటే ఖచ్చితంగా పదుల వేలకోట్లు ఖజానాకు లభించేవని 3జీ వేలం, ఇతర ప్రామాణిక గణాంకాలను పరిగణలోకి తీసుకుంటే అర్థమవుతుంది).

ఈ సందర్భంగా కార్పొరేట్ అవినీతి కట్టడికి లోక్‌సత్తా కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనల్ని దేశప్రజల ముందుకు, రాజకీయ పక్షాల ముందుకు, చట్టసభల సభ్యుల ముందుకు తెచ్చింది. అవి...

- భవిష్యత్తులో 2జీ వంటి స్కాంలు, బగ్గు తదితర కేటాయింపులలో అక్రమాలు పునరావృతం కాకుండా, అవినీతి/అక్రమం/లాలూచీ/ప్రభుత్వానికి నష్టం జరిగినట్టు సాక్ష్యం ఉన్నప్పుడు ప్రకృతి వనరుల కేటాయింపులో కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే లైసెన్సు లేదా లీజు రద్దయ్యేట్టు ప్రభుత్వం చట్టం చేయాలి. అవినీతి సొమ్ముతో సంపాదించిన లైసెన్సులు/లీజులు రద్దవుతాయనే భయం ఉంటే కార్పొరేట్లు అవినీతికి పాల్పడటం బాగా తగ్గుతుంది.

- విలువైన, పరిమితమైన ప్రకృతి వనరులను అంతర్జాతీయ పోటీ వేలం ద్వారానే ప్రభుత్వం కేటాయించాలి. ఆ వనరుల నుంచి కార్పొరేట్లు గుత్తాధిపత్యం ద్వారా లేక ప్రపంచ ఆర్థిక వాతావరణం వల్ల అనూహ్య లాభాలను (విండ్‌ఫాల్ ప్రాఫిట్స్) ఆర్జించినప్పుడు ఆ అనూహ్య లాభాలపై కఠిన పన్ను విధించేలా రెండో చట్టాన్ని తేవాలి. కొన్ని బ్రిటీషు కంపెనీలు ఉత్తర సముద్రంలో చమురును కనుగొని, చమురు ధరలు ఆకాశాన్నంటినప్పుడు బ్రిటీషు ప్రభుత్వం 1977లో అటువంటి చట్టాన్ని అమలు చేసింది. 2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని అడ్డదారుల్లో తెచ్చుకుని, వాటిని కొన్ని వారాల్లోనే వేలకోట్ల అదనపు ధరకు అమ్ముకున్న కంపెనీలన్నీ విండ్‌ఫాల్ ప్రాఫిట్స్ పన్ను పరిధిలోకి వస్తాయి.

- అదేసమయంలో, అమెరికాలోని తప్పుడు క్లెయిమ్‌ల చట్టం తరహాలో మరో చట్టాన్ని కూడా మనదేశంలో తేవాల్సిన సమయం ఆసన్నమైంది. స్వతంత్ర ప్రతిపత్తి, సామర్థ్యంగల అథారిటీ నిర్ణయించిన విధానంలో అక్రమాలు/వక్రీకరణ/ఉల్లంఘన చేయటం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లితే, నష్టానికి మూడు నుంచి ఐదురెట్లు సమానంగా సివిల్ పెనాల్టీని

దోషి చెల్లించాల్సుంటుందన్నారు. అమెరికా ప్రభుత్వం ఆ చట్టం ద్వారా 10బిలియన్ డాలర్లను వసూలు చేసింది.

చట్టాలలో ఈ మార్పులతోపాటు అవినీతికి మూలమైన రాజకీయ, ఎన్నికల వ్యవస్థల ప్రక్షాళన కూడా ఎంతో అవసరం. 2009 ఎన్నికలలో మన రాష్ట్రంలో ఒక్కో ప్రధాన సాంప్రదాయ పార్టీ చాలా అసెంబ్లీ స్థానాలలో రూ. 5కోట్లు, పార్లమెంటు స్థానాలలో రూ. 20కోట్లు ఖర్చు చేసినట్టు స్వయంగా అభ్యర్థులే ఒప్పుకుంటున్నారు. అంతకుఅంత అవినీతి ద్వారా దండుకునేందుకే వారు అలా ఖర్చుచేస్తున్నారు. ఇంత భారీ వ్యయం వల్ల నిజాయతీపరులు, సమర్థులు రాజకీయాలలోకి రాలేకపోతున్నారు. ఫలితంగా అవినీతి నిరాఘాటంగా కొనసాగుతోంది. ఈ పరిస్థితిని మార్చాలంటే ఒక్క ఓటుతో నెగ్గినా నెగ్గినట్టే అనే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో గెలుపును శాసించే కాసిని ఓట్ల కోసమే విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతారు. ఎన్నికలలో ధనప్రవాహాన్ని కట్టడిచేయాలంటే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థను మార్చాలి. నిజాయతీ, సేవాసామర్థ్యం గలవారు రాజకీయాలలోకి వచ్చేలా పార్టీలను ప్రజాస్వామీకరించి ప్రజల ఆస్తిగా మార్చాలి, పార్టీల విరాళాల సేకరణలో నల్లధనం లేకుండా పారదర్శకంగా, జవాబుదారీతనంతో జరిగేలా చేయాలి, ఎన్నికల వ్యవస్థను మార్చాలి. ఆ లక్ష్యాల కోసం కూడా లోక్‌సత్తా కృషి చేస్తోంది. అలాగే స్థానికంగా అవినీతిని ఎదుర్కొగలిగే అవకాశం ఉంటేనే, పర్యవేక్షించే అవకాశం ఉంటేనే ప్రజలు అవినీతిని కట్టడి చేయగలుగుతారు. ప్రజాస్వామ్యం విస్తరించినకొద్దీ అవినీతి తగ్గుతుంది. అందుకే అవినీతిపరులైన నేతలు, అధికారులు ప్రజాస్వామ్య వికాసాన్ని అడ్డుకుంటుంటారు. నియంతృత్వం సైనికపాలన రూపంలో వున్నా, కమ్యూనిజం రూపంలో వున్నా అక్కడ అవినీతి విశృంఖలమవుతూ మేటలు వేస్తుందని పొరుగున ఉన్న చైనా తదితర దేశాల అనుభవాలు మనకు తాజా ఉదాహరణలు. ఈ నేపథ్యంలోనే, అవినీతిపై పోరులో కీలకాంశంగా అధికార వికేంద్రీకరణ కోసం రాజీలేకుండా పోరాడుతున్నాం.

లోక్‌సత్తా సుదీర్ఘ బహుముఖ కృషి, అన్నా బృందం చేసిన మేలుకొలుపు వల్ల ప్రజలలో అవినీతిపై చైతన్యం మరింత పెరిగిందిగానీ, ఇంకా ప్రజలలో గందరగోళం, నిరాశ తొలగిపోలేదు. ఎన్నికలలో తమ ఓటు ద్వారా, తమ భావప్రకటనా స్వేచ్ఛ ద్వారా అవినీతిపరుల్ని ఓడించి మంచివారిని గెలిపించగలమని, బలమైన అవినీతి నిరోధక వ్యవస్థల్ని ఏర్పాటు చేసుకోగలమని ఇంకా వారు తమనుతాము విశ్వసించటం లేదు.

కానీ, అవినీతి పోతుందా అని నిరాశ అక్కర్లేదు. అది మానవస్వభావానికే విరుద్ధం కాబట్టి ఖచ్చితంగా పోతుంది. బ్రిటన్, అమెరికా వంటి దేశాలు కూడా 19వ శతాబ్దంలో మనలాగే అవినీతిలో కూరుకుపోయాయి. అక్కడ ఇలాంటి బహుముఖ పోరుతో తెచ్చిన సంస్కరణలతో అవినీతి అదుపులోకి వచ్చింది. రాష్ట్ర గవర్నర్ అయినా అవినీతికి పాల్పడితే అరెస్టుచేసి ఆస్తుల్ని జప్తుచేసే పరిస్థితి అక్కడుంది. అయితే ఆ దేశాలకంటే భారత్‌లో వైవిధ్యం, సంక్లిష్టతలుఎక్కువ కాబట్టి ఇంకొన్ని అదనపు కృషి, ఏర్పాట్లు అవసరమవుతాయి. కానీ అంతిమంగా ప్రజలు గందరగోళం, నిరాశను వీడి తమ బాధ్యతను సక్రమంగా నెరవేరస్తుంటే, ఇవేవీ అసాధ్యాలు కావు. అమెరికాలో బానిసత్వం పోతుందని ఒకప్పుడు ఎవరూ కనీసం ఊహించేవారు కూడా కారు. కానీ ఇప్పుడు ఆ పేరు ఎత్తడానికి కూడా ఎవరూ ఇష్టపడరు. అలాగే మనదేశంలో మన తాతతండ్రుల కాలం నాడు లంచాలు ఇచ్చిన ఫోన్ కనెక్షన్ కోసమో, సిమెంటు పర్మిట్ల కోసమో ఇప్పుడు లంచాలు ఇవ్వాల్సిన పన్లేదు. సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శకత పెరుగుతుండటం, ప్రజలలో చైతన్యం పెరుగుతుండటంతో కొంత మార్పు వస్తోంది. కానీ అదే ఊపులో పైన పేర్కొన్న పరిష్కారాల దిశగా కూడా కృషి చేస్తే సమూలంగా అవినీతిని కట్టడి చేయవచ్చు. సమాచార హక్కు చట్టాన్ని, న్యాయం వేగంగా అందించటం కోసం స్థానికంగా న్యాయస్థానాలను అందుబాటులో ఉంచే గ్రామన్యాయాలయాల చట్టాన్ని, రాజకీయ పార్టీల నిధుల సేకరణ, ఎన్నికలలో అభ్యర్థులు తమ వివరాలు సమర్పించాల్సిన చట్టాల్ని మీ అందరి సహకారంతో లోక్‌సత్తా సాధించి చూపింది గదా? ప్రతివ్యక్తీ తన జీవితంలో తానే హీరోనని భావించి, పక్కవారితో పోల్చుకోకుండా సరైన నిర్ణయాలతో వ్యవహరించటం మొదలుపెడితే ఖచ్చితంగా అవినీతి అంతమవుతుంది.

* * *

# పంటపొలాల్లో ఎన్నాళ్లీ మంటలు

- డా॥ జయప్రకాష్ నారాయణ్

ఫిబ్రవరి 27, 2006

దశాబ్ద కాలంగా వ్యవసాయరంగంలో వృద్ధి కొరవడడం, అది దాదాపు రెండు శాతం వద్దే నిలిచిపోవడం గమనార్హం. వ్యవసాయ వృద్ధి రేట్లు తక్కువగా ఉండటం నాలుగు రకాలుగా కలవరం కలిగిస్తోంది. మొదటిది స్థూల దేశీయోత్పత్తి (జి.డి.పి) వృద్ధిరేట్లు అధికస్థాయిలో కొనసాగాలంటే వ్యవసాయ వృద్ధి రెండింతలు కావలసి ఉంటుంది. అంటే ఇప్పుడున్న రెండు శాతం నుంచి నాలుగు శాతానికి చేరాల్సి ఉంటుంది. రెండోది – వ్యవసాయ దిగుబడుల ద్వారా గ్రామీణ ప్రజానీకానికి మంచి ఆదాయాలు లభించకపోతే తయారైన వస్తువులు, సేవల గిరాకీ పడిపోతుంది. దాంతో వాటి అనుబంధ రంగాల వృద్ధిపై తీవ్ర దుష్ప్రభావం పడుతుంది. మూడోది మన జి.డి.పిలో వ్యవసాయం వాటా బాగా పడిపోతోంది. 1991-92 లో జి.డి.పిలో వ్యవసాయం వాటా 31.3 శాతం కాగా, 2003-04 నాటికి అది 22.1 శాతానికి దిగజారిపోయింది. ఫలితంగా గ్రామీణ భారతంలో క్షోభ-సంక్షోభాలు, నిరాశా-నిస్పృహలు అలముకొంటున్నాయి. దేశ జనాభాలో దాదాపు 60 శాతం మంది నేటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వ్యవసాయంపై ఆధారపడినవారే. పని దొరకని వ్యవసాయ కూలీలకు వ్యవసాయేతర రంగంలో తగు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. మనకు కలవరం కలిగిస్తున్న నాలుగో అంశమిది.

### ఛిద్రమైన బతుకు చిత్రాలు

ఈ సవాళ్లను సత్వరం సమర్థంగా ఎదుర్కొనకపోతే తీవ్ర సామాజిక అశాంతి, రాజకీయ అస్థిరత తప్పవనిపిస్తోంది. ఆకలిదప్పులు, రైతన్నల ఆత్మహత్యలు, జీవనోపాధికోసం పెద్దయెత్తున పట్టణ ప్రాంతాలకు వలసలు – గ్రామసీమలు ఇప్పటికే కునారిల్లు పోతున్నాయనేందుకు నిదర్శనాలు. గత దశాబ్దకాలంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో వామపక్ష తీవ్రవాదం పెచ్చుమీరింది. గ్రామీణ భారతంలో నిరాశా నిస్పృహలు పెరిగిపోతున్నాయనేందుకు ఇది తార్కాణం. గణాంకాలు వాస్తవ పరిస్థితికి అద్దం పడుతున్నాయి. వ్యవసాయంపై ఆధారపడుతున్న 55 శాతానికి పైగా భారతీయుల తలసరి ఆదాయం – మిగతావారి ఆదాయంలో 23 శాతమే. మనది అసలే పేద దేశం. పైగా, ఇక్కడి అత్యధిక ప్రజానీకానికి ఇలా అన్ని విధాలా మొండిచెయ్యి ఎదురవుతోంది. మన ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను బలహీనపరిచే పరిణామమిది.

హరిత విప్లవం మొదట్లో విజయవంతం కావడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంది. వ్యవసాయ మంత్రిగా సి. సుబ్రహ్మణ్యం చతుర నాయకత్వం, బి.ఎన్. శివరామన్ వంటి ఉన్నతోద్యోగుల వెన్నుదన్నులు, యావత్ శాస్త్రవేత్తల అండదండలతో మన వ్యవసాయ రంగం నవోత్సాహంతో కొత్త పుంతలు తొక్కింది. మన వ్యవసాయ రంగానికి సరికొత్త రూపురేఖలు కల్పించడం వెనుక నార్మన్ బోర్లాగ్ వంటి దార్శనికులు, శాస్త్రజ్ఞుల కృషి ఎంతో ఉంది. ఏడో దశకంలో పరిస్థితి మారింది. వ్యవసాయ రంగం ప్రభుత్వ కబంధ హస్తాల్లో చిక్కింది. వాణిజ్యపరమైన నియంత్రణలు, మార్కెట్ సంబంధమైన ఆంక్షలవల్ల వ్యవసాయ రంగంలో స్తబ్ధత ఏర్పడింది. ధరల్ని కావాలనే చాలా తక్కువగా నిర్ణయించారు. మన రైతులదే పైచేయిగా ఉన్న పరిస్థితుల్లో ఎగుమతులను నిషేధించారు. అవసరాలను బట్టి ఇక్కడికన్నా అధిక ధరలతో దిగుమతులకు అనుమతించారు. నిత్యావసర వస్తువుల చట్టం, ఇతరత్రా నియంత్రణలు, సేకరణ – వాణిజ్యపరమైన ఆంక్షలవల్ల ధరలు దిగనాసిల్లడమే కాకుండా అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. పౌర సరఫరాలు, నిఘా వ్యవస్థ, ధాన్య సేకరణ సంస్థల్లో అధికారుల నియామకం దరిమిలా వ్యవసాయ సంబంధ ఆర్థిక కార్యకలాపాల్లో అవినీతి, అక్రమాలు అంతర్భాగాలైపోయాయి.

తొమ్మిదో దశకం ఆర్థిక సరళీకరణలో భాగంగా వ్యవసాయోత్పత్తుల అమ్మకంపై ఆంక్షలను సడలించారు. ప్రతికూల వాణిజ్య నిబంధనల్ని చాలావరకు సానుకూలంగా

మార్చారు. ఆహార ధాన్యాల సేకరణ ధర అధివరకు మార్కెట్ ధరకన్నా తక్కువగా ఉండేది. దాన్ని మార్కెట్ ధరకన్నా ఎక్కువగా పెంచారు. అదే సమయంలో ఇతరత్రా సమస్యలు ముంచుకొచ్చాయి. ఉత్పాదకత కుంటుపడింది. భారతీయ ఆహారోత్పత్తులు గట్టి పోటీ ఇచ్చే పరిస్థితి పోయింది. వాణిజ్య సరళీకరణ, పెద్దయెత్తున నూనెగింజలు, పప్పులు, పత్తి దిగుమతి వల్ల పరిశ్రమ, వినియోగదారులు లాభపడినా – దేశీయ వ్యవసాయం దారుణంగా దెబ్బతింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో వరుసగా కొన్నేళ్లపాటు అతివృష్టి లేదా అనావృష్టి ఏర్పడటంతో గ్రామీణ ప్రజల బతుకు చిత్రాలు ఛిద్రమయ్యాయి. వ్యవసాయ రంగంలోకి ప్రభుత్వ స్థూల పెట్టుబడులు తగ్గిపోవడంతో వ్యవసాయ రంగం క్రమేపీ దిగజారింది. ఉత్పాదకత, పోటీతత్వం దారుణంగా పడిపోయాయి. వ్యవసాయ రంగంలో పని కోల్పోతున్న వారిని ఇతర రంగాలు చేర్చుకోలేకపోతున్నాయి. దాంతో మన ఆర్థిక, సామాజిక వ్యవస్థలకే తీవ్ర ముప్పు ముంచుకొస్తోంది. ప్రస్తుత బర్డ్‌ఫ్లూ భయం వల్ల పౌల్ట్రీ ఉత్పత్తులకు డిమాండ్ బాగాపడిపోయి, పరిస్థితి మరింత క్షీణించే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయ రంగాన్ని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునరుత్తేజం చేయడానికి ఆర్థిక మంత్రి ఏం చేయగలరు? కారుచౌకగా లభించే వస్తువుల దిగుమతిని అడ్డుకోవడం అవసరమే. కానీ, ప్రపంచమే ఒక కుగ్రామంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, చౌకగా వస్తువుల దిగుమతికి అవకాశం ఉన్నప్పుడు – వంటనూనెలు, పప్పులవంటి వాటికోసం అధిక ధరలు చెల్లించడానికి వినియోగదారులు అంగీకరించరు. అయితే – పత్తి దిగుమతులపై అధిక సుంకాలు విధించడం ద్వారా పత్తి రైతుకు మరింత రక్షణ కల్పించాలి. గత కొన్నేళ్లుగా మన దేశం ఏటా కోటి బేళ్ల పత్తిని దిగుమతి చేసుకుంటోంది. 30 ఏళ్ల మొత్తం దిగుమతులకన్నా ఇది ఎక్కువ. భారతదేశం ఇకనైనా దుస్తుల రంగంలో మార్కెట్‌లో పోటీపడేతత్వాన్ని పెంచుకోవాలి. మన దుస్తులు ప్రపంచ మార్కెట్‌లో పోటీపడాలంటే, పత్తిధరలు ఒక స్థాయికి మించి పెరగకుండా చూడాలి.

అనవసరమైన సబ్సిడీలవల్ల విలువైన వనరులు హరించుకుపోతున్నాయి. రైతులకు, వినియోగదారులకు ఎటువంటి మేలు జరగకపోగా అవినీతి మాత్రం పెరిగిపోతోంది. అందుకే ఈ సబ్సిడీల్లో చాలా వాటిని క్రమబద్ధీకరించాలి. లేదా తొలగించాలి. ఆ వనరులను వ్యవసాయ రంగంలో పెట్టుబడిగా పెట్టి, ఉత్పాదకతను పెంపొందించాలి. పరపతి విస్తరణ ప్రభుత్వ విధాన లక్ష్యమైనప్పటికీ, దానివల్ల మిశ్రమ ఫలితాలే వచ్చాయి. పరపతి సహకార సంఘాలపై మితిమీరిన ప్రభుత్వ నియంత్రణ, అవినీతిపరులైన అధికారుల బలవంతపు వసూళ్లు, భూమి రికార్డులు సరిగా లేకపోవడం, బలహీనమైన పరపతి వ్యవస్థ, వ్యవసాయోత్పత్తులకు తగినంత డిమాండ్ లేకపోవడం వల్ల పరపతి విస్తరణకు పరిమితులేర్పడ్డాయి. విస్తరణ వ్యవస్థ నిశ్చేష్టమైపోయింది. ప్రభుత్వ సంస్థలు అవినీతికి, అసమర్థతకు ఆలవాలమయ్యాయి. ఫలితంగా విత్తనాల కొరత ఏర్పడింది. నాణ్యతలేని ఉత్పాదక సాధనాలు రంగప్రవేశం చేశాయి. సబ్సిడీలు, రుణాలు, విస్తరణ, ఉత్పాదక సాధనాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి సమర్థమైన సంస్థాగత యంత్రాంగాన్ని రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మాటలు కాదు, చేతలు ముఖ్యం

వ్యవసాయ రంగం భవిష్యత్తు బాగుండాలంటే ప్రభుత్వం మరికొన్ని చర్యలు కూడా తీసుకోవాలి. మూడు కీలక రంగాలపై ప్రధానంగా దృష్టి సారించాలి. ముందుగా వ్యవసాయ మార్కెట్లను సంస్కరించి, అందరికీ అందుబాటులోకి తేవాలి. నియంత్రిత మార్కెట్లలో గుత్తాధిపత్యం కొనసాగుతోంది. అవినీతి, అసమర్థతకు అవి ఆలవాలమయ్యాయి. మండీలు కొన్ని రాష్ట్రాల్లో బాగా పనిచేస్తుంటే మరికొన్ని రాష్ట్రాల్లో రాజకీయ ప్రాపకం, అవినీతితో అవి భ్రష్టుపట్టిపోతున్నాయి. ముఖ్యంగా కూరగాయలు, పండ్లు పండించే రైతులు, చేపల పెంపకందార్లు పూర్తిగా స్థానిక మాఫియాల, దళారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోంది. వ్యవసాయ మార్కెటింగ్ రాష్ట్రానికి చెందిన అంశం. మార్కెట్లను సత్వరం సంస్కరించే దిశలో రాష్ట్రాలు సాగాలంటే వాటికి సరైన ప్రోత్సాహ ప్రోద్బలాలు అవసరం.

వ్యవసాయ ఉత్పత్తికి అదనపు విలువను జోడించడం

భవిష్యత్తుకు కీలకం. ఇది రెండో అంశం. ఆంధ్రప్రదేశ్‌లో నెలరోజుల క్రితం 16 రూపాయలకు కిలో లెక్కన అమ్ముడైన టమోటాలు, ఇప్పుడు రూపాయికే లభిస్తున్నాయి. తొందరగా పాడైపోయే వస్తువుల ధరల వల్ల లాభపడతారేమోకాని, ధరలు పడిపోతే అత్యధిక రైతులు నష్టపోతారు. పంట పండించడానికి చేసిన ఖర్చు కూడా వారికి తిరిగిరాదు. పెద్దయెత్తున వ్యవసాయోత్పత్తుల ప్రాసెసింగ్  జరపడమే తరుణోపాయం. దీనివల్ల ఉత్పత్తుల విలువ పెరుగుతుంది. ఆదాయాలు పెరుగుతాయి. మార్కెట్లో అమ్మకానికి భరోసా ఉంటుంది. స్థానిక ఆర్థిక వ్యవస్థలు పుంజుకుంటాయి. కొత్త ఉద్యోగాలు ఏర్పడతాయి. ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. వ్యవసాయ రంగాన్ని పునరుత్తేజితం చేయాలంటే – మౌలిక రంగాల అభివృద్ధి, పెట్టుబడులకోసం బడ్జెట్ మద్దతుతోపాటు వ్యవసాయోత్పత్తుల ప్రాసెసింగ్‌కు విధానపరమైన తోడ్పాటూ అవసరం.

గ్రామ ప్రాంతాల్లో లక్షలమంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారు. వారికి ఉద్యోగాలు లభించే పరిస్థితి లేదు. ఇది మూడో అంశం. నానాటికి తీసికట్టుగా మారుతున్న వ్యవసాయం వారికి జీవనోపాధి కల్పించజాలదు. పరిశ్రమా వారిని ఆదరించి, ఆదుకోదు. ఉద్యోగాల సృష్టికోసం గ్రామీణ  ప్రాంతాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు వీలుగా నైపుణ్యాలకు పదును పెట్టడానికి, పెట్టుబడులను పెంపొందించడానికి భారీ యెత్తున ఒక కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరం ఉంది. బడ్జెట్‌లలో వ్యవ'సాయా'నికి సంబంధించి పెద్ద పెద్ద ప్రకటనలెన్నో చేస్తుంటారు. ఆచరణకు వచ్చేసరికి తుస్సుమనిపిస్తారు. కొన్నేళ్లుగా జరుగుతున్న తంతు ఇదే. ■

# స్వచ్ఛభారత్‌తో సమాజాన్ని ప్రక్షాళన చేయాలి: జేపీ



స్వచ్ఛభారత్ కార్యక్రమం కేవలం రోడ్లను శుభ్రం చేసేందుకే కాకుండా రాజకీయం, ప్రజాజీవనం, సమాజంలో ప్రక్షాళన తీసుకురావడానికి ఉపయోగపడేలా చూడాలని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ కోరారు. సద్గురు జగ్గి వాసుదేవ్ సూచన మేరకు లోక్‌సత్తా ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీలో ఆయన కుటుంబసభ్యులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జేపీ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపునకు పూర్తి మద్దతు పలుకుతున్నట్లు చెప్పారు. స్వచ్ఛభారత్‌గా మారాలంటే నగరాల్లో మురుగునీటిపారుదల వ్యవస్థ మెరుగుపడాలని, గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకే హుస్సేన్‌సాగర్ కాలుష్య కోరల్లో చిక్కుకుందని చెప్పారు. కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు సురేంద్ర శ్రీవాస్తవ్, బండారు రామ్మోహన్‌రావు, రాము, సాంబిరెడ్డి, హైమా, దేవి, శ్రీనివాసన్, శ్రీనివాస్‌రెడ్డి, గోర్తి శ్రీనివాస్, ఆలూరి విజయలక్ష్మి, సునీత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

**రాజమౌళి, పవన్‌కళ్యాణ్‌లకుపిలుపు:** స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన తీసుకొచ్చేందుకు దేశంలోని ప్రముఖులు ముందుకు రావాలన్నారు. ఒక్క కార్యక్రమంతో లక్షల మందికి సందేశం అందేలా కృషి చేయాలన్నారు. ఎస్.ఎస్.రాజమౌళి, నందన్ నీలేకని, అరుణారాయ్, జులియా రొబేరో, పవన్‌కళ్యాణ్, జయ్‌పాండే, రామ్ పోతినేని, పుల్లెల గోపీచంద్, రాజ్యేసత్యసాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మద్యం రిటైల్ వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

**- డా॥ జయప్రకాష్ నారాయణ్**

ప్రభుత్వ దుర్మార్గపు విధానాలు, అధికారుల అవినీతి, తప్పుడు రాజకీయం... కలిసికట్టుగా ప్రజల జీవితాలతో ఆడుకోవటం వల్లే రాష్ట్రంలో నాటుసారా తాగి ప్రజలు మరణిస్తున్నారని, లక్షలాది పేద కుటుంబాలు చితికి పోతున్నాయని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. కృష్ణా జిల్లా మైలవరం మండలంలో నాటుసారా తాగి పలువురు మరణించిన ఘటన రాష్ట్రం మొత్తానికీ ప్రమాదఘంటిక అని, దీనిపై తాత్కాలికంగా స్పందించటం వల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రభుత్వం మద్యాన్ని ఆదాయమార్గం చేసుకోవటం వల్ల తాగుడు వ్యసనం ప్రజల జీవితాల్ని పీల్చిపిప్పి చేస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం మద్యం నుంచి ఏడాదికి ఎక్సైజ్, వ్యాట్, లైసెన్సు ఫీజు తదితరాల ద్వారా సుమారు రూ.18,000-20,000 కోట్లు, రోజుకు రూ.50-60 కోట్లు, గంటకు రూ. 2-3కోట్లు అధికారిక ఆదాయం పొందుతోందని, ఈ లెక్కన ప్రజలు అధికారికంగా గంటకు రూ.4-5కోట్లు మద్యానికి తగలేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలకు ప్రభుత్వం గరిష్టంగా రూ. 20,000 కోట్లు లోపు ఖర్చుచేస్తుంటే, మద్యం ద్వారా ప్రజలు తమ జేబుల్లో నుంచి దాదాపు రూ.40,000-50,000కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఇది పేదల్ని మూకుమ్మడి దగా చేస్తూ పేదరికాన్ని శాశ్వతంగా కొనసాగించే రాజకీయమన్నారు. జులై 1, 2012 నుంచి ప్రారంభంకాబోయే ఎక్సైజ్ సంవత్సరం నుంచి ప్రభుత్వ మద్యం విధానాన్ని సమూలంగా మార్చాలని జేపీ డిమాండ్ చేశారు.

కృష్ణా జిల్లా మైలవరం మండలంలో జరిగిన కల్తీ సారా మరణాలపై జేపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... మైలవరంలో కల్తీసారా వ్యాపారం వెనక రాజకీయ పార్టీల ప్రమేయం ఉందని కృష్ణాజిల్లా లోక్‌సత్తా నేతల నిజనిర్ధారణలో స్పష్టంగా తేలిందని అన్నారు. రాజకీయ నేతలు, స్థానిక ప్రభుత్వ యంత్రాంగం ప్రమేయంతోనే ఈ దారుణం జరిగిందన్నారు. కందిమర్ల వంటి గ్రామాలలో వీరంతా లాలూచీ పడి నాటుసారా వ్యాపారం నడిపిస్తున్నారన్నారు. తమ ప్రాంతంలో మద్యానికి వ్యతిరేకంగా ముందుకొచ్చిన యువత, స్థానిక ప్రజల మీద తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. ఈవేళ మైలవరం మరణాల పట్ల దిగ్భ్రాంతిని, ఆవేదనను వ్యక్తం చేస్తున్న పార్టీలు కేవలం నటిస్తున్నాయన్నారు. ఆ ఘటనకు మీరు కారణమంటే, కాదు మీరని కాంగ్రెస్, తెలుగుదేశం నేతలు ఒకరిమీద ఒకరు నెపం నెట్టుకుంటూ ఇద్దరూ కలిసి జనాన్ని నాశనం చేస్తున్నారని, ఇకనైనా రెండు పార్టీలూ డ్రామాలు కట్టిపెట్టాలన్నారు. కాపుసారా, నాటు సారా విక్రయాలలో ఆ రెండు పార్టీలకు చెందిన నేతలే 90శాతం వరకూ ఉన్నారనేది మీడియా సాక్షిగా బహిరంగ రహస్యమన్నారు.

మద్యానికి లైసెన్సు విధానం పెట్టి వేలం పాటల్ని నిర్వహించటం వల్ల సామాన్యుల జీవితాలు దారుణంగా దెబ్బతింటున్నాయని జేపీ అన్నారు. సగటున రాష్ట్రంలోని ఒక్కో మద్యం దుకాణానికి రూ.70లక్షలు కేవలం లైసెన్సు ఫీజు ఉందని, అంటే రోజుకు రూ.20,000 చెల్లించాల్సి ఉందన్నారు. గుంటూరు జిల్లా దాచేపల్లి వద్ద ఒక మద్యం దుకాణం వేలం పాటలో రూ.5కోట్ల 18లక్షలు పలికిందన్నారు. అంటే లైసెన్సు ఫీజు చెల్లించేందుకు రోజుకు రూ.1లక్షా 50వేల రూపాయల్ని ఆ దుకాణం ఆర్జించాల్సుందన్నారు. దాని పర్యవసానంగా, ఎలాగైనా మద్యం అమ్మాలని వీధివీధిలో, గ్రామగ్రామంలో మద్యాన్ని ప్రవహింపచేస్తున్నారన్నారు. ఎమ్మార్పీ కంటే అనేకరెట్లు ఎక్కువకు మద్యం అమ్ముతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం (1968)లోని సెక్షన్లు 14, 42,43ఎ, 45, ప్రొహిబిషన్ చట్టంలోని 7ఎ, ఐపీసీ సెక్షన్లు 481-89 అన్నీ కఠినంగా కల్తీ, అక్రమమద్యందారులపై చర్యలకు ఏర్పాట్లు ఉన్నా, ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం లేకపోవటం, వల్ల పేదప్రజలు బలైపోతున్నారన్నారు. చౌకమద్యం అందుబాటులో లేకపోవటం వల్లే నాటుసారా బారిన సామాన్యప్రజలు పడుతున్నారనే వాదనలో పసలేదని, వేలం పాటలు లేకుంటే సాధారణ రేట్లకే మద్యం అందుబాటులో ఉంటుందన్నారు.

విచ్చలవిడి మద్యంపై లోక్‌సత్తా తొలినుంచీ హెచ్చరిస్తూ వస్తోందని, 2007లో తాము హైకోర్టులో రిట్‌పిటిషన్‌ను దాఖలు చేస్తే ఆ పిటిషన్‌ను అసలు వినాల్సిన అవసరమే లేదని ప్రభుత్వం పనిగట్టుకుని గట్టిగా వాదిస్తోందని జేపీ తీవ్రంగా ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లాలోని ఒక్క మండలంలోనే 1500మందికి పైగా యువకులు మద్యం బారిన పడి అకాలమరణం చెందటం, ఆదిలాబాద్ జిల్లాలో క్లోరల్ హైడ్రేట్‌ను బహిరంగంగా విక్రయించటం ఇవన్నీ లోక్‌సత్తా, మహిళాసత్తా బైటపెట్టాయన్నారు.

ఎన్నికల సమయంలో దాదాపు 15రోజుల పాటు ఉచితంగా మద్యం పోయించి యువతకు మద్యాన్ని అలవాటు చేస్తున్నారని, ఆ తర్వాత విచ్చలవిడిగా అందుబాటులో ఉండటం, క్రమంగా వారు అక్రమ, కల్తీ మద్యానికి అలవాటు పడటం జరుగుతోందన్నారు. అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులలో చాలామంది ఈ అక్రమవ్యాపారంలో ఏదోకరకంగా భాగస్వాములై ఉన్నారని చెబుతున్నారని, ఏసీబీ దాడుల వివరాల్ని బైటపెట్టకుండా ఏదో రక్షణ రహస్యంలాగా దాచి పెడుతున్నారన్నారు. మిలాఖత్ అయినవారే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారన్నారు.

ఎట్టి పరిస్థితులలోనూ మద్యం విధానాన్ని సమూలంగా మార్చాలని జేపీ డిమాండ్ చేశారు. "మద్యం దుకాణాల సంఖ్యను పరిమితం చేసి, రిటైల్ వ్యాపారాన్ని జాతీయీకరించి ప్రభుత్వమే మద్యం చిల్లర దుకాణాల్ని నిర్వహించాలి. గ్రామంలో మద్యం దుకాణం ఉండాలో, లేదో నిర్ణయించుకునే అధికారాన్ని ఆ గ్రామపంచాయతీకే ఇవ్వాలి. అక్రమ మద్యాన్ని నిరోధించే పూర్తి అధికారాన్ని, దానికి కావలసిన సిబ్బందిని పంచాయతీలకు ఇచ్చి, ఆ బాధ్యతలో విఫలమైతే ఉద్యోగాల నుంచి తొలగించటం సహా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి" అన్నారు. అకస్మాత్తుగా మద్యనిషేధాన్ని విధిస్తే అమలు చేసే పరిస్థితి లేదు కాబట్టి, ప్రజల స్వేచ్ఛను హరించటంకాకుండా పేదల జీవితాల్ని కాపాడటం అవసరం కాబట్టి ఈ విధానాన్ని లోక్‌సత్తా సూచిస్తోందన్నారు.

ఇకనైనా చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలలో మద్యం పంచబోమని కాంగ్రెస్, తెలుగుదేశం ప్రజల ముందు బహిరంగ ప్రమాణం చేయాలని, దీనివల్ల కొంతైనా మద్యం ప్రవాహాన్ని అరికట్టవచ్చున్నారు. మద్యం ఆదాయం తగ్గితే ఆ మేరకు ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ప్రభుత్వానికి పన్నుల ద్వారా ఆదాయం వస్తుందని, ప్రజలకు ఆరోగ్య, ఆర్థిక భద్రత లభించి పేదరికం కూడా తొలగిపోతుందని అన్నారు. పేదరికాన్ని తొలగించుకుంటామో, కొనసాగించుకుంటామో తేల్చుకోవాల్సిన సమయమిది అని జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ◆



మద్య నియంత్రణ కోసం లోక్‌సత్తా గతంలో నిర్వహించిన ప్రచార ఉద్యమచిత్రం

# రాష్ట్ర బడ్జెట్‌లో మద్యం ఆదాయం

రాష్ట్ర బడ్జెట్‌కు మద్యం ప్రధాన ఆదాయ వనరుగా మారింది. ప్రస్తుతం వ్యాట్ రాబడి గత ఏడాది కంటే 26 శాతం మేర పెరగగా దీనిలో సింహ భాగం మద్యం నుంచే లభించింది. మద్యంపై పన్ను రేట్ల విధానాన్ని మార్చివేసి గరిష్టంగా 190 శాతం మేర వ్యాట్‌ను విధిస్తుండటం వల్లనే ఇంతటి రాబడి సాధ్యమవుతోంది. మరోవైపు రాష్ట్ర బ్రేవరేజన్ కార్పొరేషన్ మద్యంపై వసూలు చేస్తూ వచ్చిన లాభాన్ని ఇప్పుడు ఇలా పన్ను ద్వారా ఆర్జిస్తూ కేంద్రానికి కట్టాల్సిన ఆదాయపు పన్నులో ఆదా చేయటానికి రాష్ట్ర సర్కారుకు అస్కారం ఏర్పడింది. కొత్త బడ్జెట్‌లో వ్యాట్ రాబడి లక్ష్యం రూ. 65 వేల కోట్లపైనే ఉండబోతున్నట్టు సమాచారం.

రాష్ట్ర ప్రస్తుత బడ్జెట్‌లో వ్యాట్ రాబడి లక్ష్యం రూ. 52,500 కోట్లు. గత ఏడాదితో పోలిస్తే వ్యాట్ వసూళ్లలో 26 శాతం మేర వృద్ధి కనిపిస్తోంది. విశేషమేటంటే ఈ వసూళ్లలో మద్యాన్ని మినహాయించి చూస్తే మిగతావాటిపై వృద్ధి రేటు కేవలం 11 శాతం మేర మాత్రమే ఉంది. పెట్రోల్, డీజిల్‌తో సహా నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరుగుతున్నప్పటికీ వాటి వ్యాట్‌లో వృద్ధి తక్కువగా ఉండటానికి కారణం.. రాష్ట్రంలోని వివిధ రంగాల్లో స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో చెప్పుకోతగ్గ ప్రగతంటూ లేకపోవటమేనని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇటువంటి ప్రగతి లేనందున సరుకుల రవాణా తగ్గి డీజిల్ అమ్మకాలపై కూడా ప్రభావం పడిందని అంటున్నారు. దీంతో ఇప్పుడు మద్యంపై వ్యాట్ రాబడే బడ్జెట్‌కు ప్రధాన ఆదాయ వనరుగా మారినట్లయ్యింది. కేవలం మద్యంపై వ్యాట్ రాబడినే తీసుకొంటే 25 శాతం మేర పెరుగుదల కనిపిస్తోంది.

### ఆదాయపు పన్ను ఆదా కోసం పన్ను విపరీతంగా పెంపు

ప్రభుత్వం గత ఏడాది అనుసరించిన కొత్త విధానమే ఇంతటి పెరుగుదలకు దారితీసింది. ఇంతకుముందు రాష్ట్ర బ్రేవరేజన్ కార్పొరేషన్ మద్యం సీసాలపై లాభాలను ఆర్జిస్తూ ఉండేది. అయితే ఇటువంటి లాభాలపై ఆదాయపు పన్నును కట్టాలంటూ ఆదాయపు పన్ను శాఖ నోటీసులను పంపిస్తుండటంతో ప్రభుత్వం గత ఏడాది ఒక కొత్త ఎత్తు వేసింది. సీసాలపై బ్రేవరేజన్ కార్పొరేషన్ ఆర్జించే లాభాల స్థానే మద్యంపై పన్ను రేట్లను బాగా పెంచింది. అంతవరకు ఈ పన్ను రేటు 70 శాతం మేర మాత్రమే ఉంటూ రాగా దీన్ని మద్యం రకాలను బట్టి 70 నుంచి 190 శాతం వరకు నిర్దేశించింది. ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 12,500 కోట్లను మద్యంపై వ్యాట్ ద్వారానే సర్కారు రాబట్టదలచింది. ప్రభుత్వం తలపోసిన దానికంటే మద్యంపై వ్యాట్ రాబడి విపరీతంగా పెరిగి బడ్జెట్‌కు ప్రదాన ఆదాయ వనరుగా మారటానికి దారితీసింది. ఇంతకు ముందటి లాభాల కంటే ఈ పన్ను పెంపు ద్వారా వచ్చిపడుతున్న ఆదాయమే ఎక్కువగా ఉంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయపన్ను బెడద తప్పి ఆమేరకు కూడా ప్రయోజనం కలిగింది. ప్రస్తుత వృద్ధి రేటును బట్టి రానున్న 2014-15 బడ్జెట్‌లో వ్యాట్ రాబడి లక్ష్యాన్ని రూ. 65 వేల కోట్లకు పైగానే నిర్ణయించే అవకాశం ఉన్నట్టు సమాచారం.




### ఎక్సైజ్‌ను కూడా కలిపితే రాబడి రూ. 20వేల కోట్లపైనే

ఎక్సైజ్ శాఖ మద్యంపై రాబడుతున్న రాబడిని కూడా లెక్కలోకి తీసుకొంటే ఈ ఏడాది బడ్జెట్‌కు మద్యంపై వచ్చేది రూ. 20 వేల కోట్లపైనే ఉంటుంది. షాపుల లైసెన్సు ఫీజులు తదితరాల ద్వారా ఎక్సైజ్ శాఖ ఈ ఏడాది రూ. 7,500 కోట్లను సంపాదించాల్సి ఉండగా ఆగస్టు నాటికే అందులో 30 శాతం మేర సమకూరింది. ■

# సింగపూర్ కావాలా నాయనా...?

**- పి.వి.గోపాలకృష్ణ** , అడ్వొకేట్

అభిప్రాయ వేదిక

**1994-95** ప్రాంతంలో మద్రాసు పాస్ పోర్ట్ ఆఫీసులో ఒక బోర్డ్ మీద సింగపూర్ వెళ్ళేవారికి ఒక హెచ్చరిక ఉండేది. "వీసా నిబంధనలని ఉల్లంఘించేవారికి శిక్ష కేన్ తో దెబ్బలు. ఈ హెచ్చరికని తేలిగ్గా తీసుకోకండి. ఆ వాతలు జీవితాంతం మిమ్మల్ని వదలవు" ఇది ఆ బోర్డ్ లోని విషయం సారాశం. ఉల్లంఘునులకి జైల్, ఫైన్ కూడా ఉంటాయి వాళ్ళ చట్టం లో అది వేరే విషయం.

మన దేశంలో రెండు పార్టీలుంటే మూడు సిద్ధాంతాలుంటాయి. పరస్పరం కొన్ని సిద్ధాంతాలలో అభిప్రాయ భేదాలున్నా ఒక్క విషయంలో మాత్రం అందరిదీ ఒకటే సిద్ధాంతం. అధికారం సంపాదించి ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగితే ప్రభుత్వ ఖజానా, అంటే ప్రజల ఖజానాని స్వంత ఆస్థిలా చూసుకోవాలి అన్నది. ప్రభుత్వ ఖజానా అధికారంలోకి వచ్చిన పార్టీ ఖజానా. మన్ని ఉద్ధరించడానికి సింగపూర్, అమెరికా, అక్కడికి, ఇక్కడికి వెళ్ళిరావల్సివస్తుంటుంది పాపం వాళ్ళకి. వాళ్ళు అంటే నాయకులు, మంత్రులు, అధికారులు – సకుటుంబం. అంతా. అక్కడికి వెళ్ళి ఏం నేర్చుకుని వచ్చి మన భరతం పడతున్నారో ఏమోగానీ, వెళ్ళక్కర్లేకుండానే నేర్చుకోగలిగిన విషయాలలో మొదటిది, ముఖ్యంగా సింగపూర్, అవినీతి రహిత దేశం. లేదా అతి తక్కువగా అవినీతి ఉన్న దేశాలలో ప్రస్తుతం ఐదో స్థానంలో ఉంది. 1998 ట్రాన్సురెన్సీ ఇంటర్నేషనల్ సర్వే ప్రకారం పదిలో 9.1 పాయింట్లతో 85 దేశాలలో 7 స్థానంలో ఉన్న సింగపూర్ ఇప్పుడు, 2013లో, నూటికి 86 పాయింట్లతో 177 దేశాలలో ఐదో స్థానంలోకి వచ్చింది. ఇక అదే మన దేశం అయితే, అప్పటి 66 (2.9 పాయింట్లతో)వ స్థానంనుంచి 94 (36 పాయింట్లు)వ స్థానం చేరుకుంది. దీనికి కారణం మన దేశంలో అవినీతి వ్యక్తిగత స్థాయినుంచి వ్యవస్థ స్థాయికి చేరడం. సింగపూర్ లో అది ఇంకా వ్యక్తి స్థాయిలోనే ఉండడం.



అంటే అక్కడ లంచం తీసుకుని పనిచెయ్యడానికి ఒకరిద్దరు అక్కడక్కడ సిద్ధపడినా, లంచం ఇస్తే పనయిపోతుందన్న ధీమా లేదు, ఇక్కడ లంచం ఇవ్వనిదే పనవదన్నది మనకి అలవాటయిపోయిన జీవన విధానం. అందుకే మనం లంచం ఇవ్వాల్సిన అవసరం లేకపోయినా, అడగకపోయినా, టీ కాస్ అనో (అంటే చాయ్ డబ్బులనో), పండగ మామూళ్ళనో, పదో, పాతికో, వైట్ కాలర్ కేసులైతే చేతిచమురు వందో, ఐదువందలో వదులు కుందుకు సిద్ధపడి ఉంటాం. ఇవ్వకపోతే. ఇవ్వకపోయినా పనవుతుంది. కానీ మనం ఖర్చు పెట్టాల్సిన సమయం, శ్రమ, శక్తి ఎంతో, రూల్స్ ని తప్పించుకుంటూ ఎలా పని సాధించుకోవచ్చో, ఇవన్నీ మనకి బాగా అర్థం అవుతాయి.

ప్రభుత్వోద్యోగులలో అవినీతి సింగపూర్ లో తక్కువగాను, మన దేశంలో ఎక్కువగాను ఉండడానికి కారణం ఏమిటి?

ఏమిటి అంటే, ఏ స్థాయి ఉద్యోగికైనా సింగపూర్ లో అవినీతి –నిరివీనీ high risk – low reward affair. లంచాలు మేసి వెనకేస్తే వచ్చే ఆనందం కంటే తగులుకుంటే మిగిలే నష్టమే ఎక్కువగా ఉండేలాంటి చట్టాల అమలు తీరు. ఉన్నది ఊడిపోడమేకాక శని కూడా పట్టినట్టు జరిమానాలు జైలు శిక్షలు ఉండే చట్టాలు (1960 చట్టం – – POCA –

Prevention of Corruption Act), (1989 చట్టం – అవి తక్షణం అమలయ్యేలా పనిచేసే సంస్థలు (Corrupt Practices Investigation Bureau). శిక్షనుంచి తప్పించుకోలేని పరిస్థితి. ఎట్టి పరిస్థితుల్లోను రాజీలేని రాజకీయ నాయకుల చిత్తశుద్ధి.

కేవలం రాజకీయ సంకల్పబలం వల్లే ఈరోజు సింగపూర్ ఆసియాలోనే కాక ప్రపంచం మొత్తంమీద అవినీతి అతితక్కువగా ఉన్న దేశంగా నిలిచిఉంది. ప్రధానమంత్రి ఆధ్వర్యంలోనే ఈ అవినీతి నిరోధక శాఖ నిర్వహణ జరగడం కూడా ఒక కారణం. సింగపూర్ తో పోల్చుకుంటే మన దేశంలో పరిస్థితి, తేడా కొట్టచ్చినట్టు కనిపిస్తుంది. ముఖ్యంగా మన రాజకీయ నాయకుల, వారి అనుయాయుల వ్యవహారశైలి, భజనపరత్వం చూస్తే. మన దేశంలో చట్టాల అమలుతీరు, అమలుచేసే సంస్థల స్వామిభక్తి మన అవినీతి నిరోధకశక్తి ఎంతో ప్రస్ఫుటం చేస్తున్నాయి.



మరొక విషయం కూడా తెలుసుకోడానికి సింగపూర్ దాకా వెళ్ళకర్లేదు “అదే కొరడా, పేం బెత్తం, కేన్” రేటన్ (rattan or rotan or rottan) శిక్షలు. బెత్తం దెబ్బలు పడితే బుద్ధిగా ఉండేవాళ్ళు కొంతమంది. చూసి ఒళ్ళు దెగ్గరపెట్టకుని మర్యాదగా ఉండే వాళ్ళు కొంతమంది. వాటివల్ల నేరాల సంఖ్య తగ్గుతుందా, తగ్గదా అంటే సింగపూర్ లో నేరాలు చేస్తున్న వాళ్ళు ఇంకా ఉన్నారు. శిక్ష ఏదైనా ఎలాటిదైనా కుక్కతోక గాళ్ళు ప్రతిదేశంలోనూ ఉంటారు. అంతమాత్రంచేత శిక్షల ఉద్దేశం మారదుకదా. కొన్ని రకాల శిక్షలకి పేంబెత్తం దెబ్బలే శ్రేష్ఠం అన్నది సింగపూర్ నేరనియంత్రణ సిద్ధాంతం.

%u% కొరడా దెబ్బల శిక్ష 1948 వరకు బ్రిటన్, వేల్స్, స్కాట్లాండ్లలో అమలులో ఉండేది. మన దేశంలో 1955లో దాన్ని నిషేధించాం. 1957లో ఆస్ట్రేలియా నిషేధించింది. 1881 నాటికే కెనడా ఈ శిక్షని ఆపేసింది. 1997లో జమైకా, సెయింట్ విన్సెంట్ అంట్ ది గ్రెనాడిన్స్, సౌత్ ఆఫ్రికా, జాంబియా దేశాలు ఇది వారి రాజ్యాంగ విరుద్ధంగా గుర్తించాయి ఉగాండా 2001లోను, ఫిజి 2002లోను ఈ శిక్షను రద్దు చేసాయి. అప్పట్లో cat-o’-nine tails or a rattanని వాడేవారు. cat-o’-nine tails అంటే శిక్షించడానికి బ్రిటిష్ వాళ్ళు ఉపయోగించిన తొమ్మిది సన్నటి తోలు రిబ్బన్లున్న రెండడుగుల పొడవాటి కొరడా. ఇప్పటికీ కొన్ని కామన్వెల్త్ దేశాల్లో కేనింగ్, పేంబెత్తం దెబ్బలు శిక్ష అమలులోఉంది. ఆంటిగ్వ–బార్బుడా, బహామాస్ లు 1990 తరవాత తిరిగి ఈ శిక్షని పునరుద్ధరించాయి.

కానీ సింగపూర్, మలేషియా దేశాల్లో 1966 తరవాత (అవి స్వతంత్ర దేశాలయ్యాక) ఈ శిక్ష పరిధి బాగా పెరిగింది. అంటే ఈ శిక్షకి అర్హమైన నేరాల సంఖ్యని బాగా పెంచాయి. 172లో 44 నేరాలకి జైలు, ఫైన్ లతోబటు బెత్తం దెబ్బలు కూడా తప్పనిసరి. గరిష్ఠంగా 24 దెబ్బలు. మిగిలిన 128కి బెత్తం దెబ్బలు ఐచ్ఛికం. అంటే జడ్జీగారు ఉచితమని తలిస్తే గరిష్ఠంగా 24 దెబ్బల వరకు శిక్షపడే అవకాశం ఉన్న నేరాలు. తప్పనిసరిగ బెత్తం దెబ్బలు పడే నేరాలు, మాదకద్రవ్యాల రవాణా, తయారీ, వలస (immigration) నిబంధనలోల్లంఘున, public properties-ప్రభుత్వాస్తుల విధ్వంసం, టపాకాయలు దిగుమతి, అమ్మకం వంటివి. కనీసం ఒక దెబ్బనుంచి 24 దెబ్బలు వరకు శిక్షపడుతుంది. మళ్ళీమళ్ళీ చేస్తే 24 గరిష్ఠం తప్పదు. మాదకద్రవ్యాల కేసుల్లో ఉరిశిక్ష పడే అవకాశంకూడా ఉంది. 1990 తరవాత బెత్తం దెబ్బల శిక్షపడిన ఐచ్ఛిక కేసుల పెరిగింది. లిఫ్ట్ లో అత్యాచారం చెయ్యబోయిన 18 ఏళ్ళకుర్రాడి 6 నెలల జైల్ శిక్ష తగ్గించమని కోరుకున్న అపీల్ ను ప్రధాన న్యాయమూర్తి కొట్టివేయడమేకాక మూడు బెత్తం దెబ్బల శిక్ష కూడా విధించారు. అత్యాచారం కేసులు పెరుగుతున్న దృష్ట్యా. అటువంటి అత్యాచారం కేసులకి ఇది ఒక ఐచ్ఛిక బెంచ్ మార్క్ కేసయింది. Extortion–దందాలు, riots–విధ్వంసం కాండ, వేశ్యల ఆదాయం మీద బతకడం, manslaughter- చావుకి కారణమవడం, గాయపరచడం, వీసా గడువు దాటి 90 రోజులకన్నా ఎక్కువగా దేశంలో ఉన్నా, మూడు సార్లకి పైగా

రోడ్డునిబంధనలను అతిక్రమించడం వీటికి కనీస దెబ్బల సంఖ్య లేదు. అంటే బెత్తం దెబ్బలనుంచి పూర్తిగా విముక్తి అని అర్ధంగాదు. జడ్జ్ discretion. గరిష్ఠం 24 దెబ్బల దాకా పడొచ్చు.

పేంబెత్తం దెబ్బల శిక్ష 16 నుంచి 50 ఏళ్ళలోపు మగవారికి మాత్రమే. కానీ దారుణమైన కేసులైతే మైనర్లకి, ఏభై దాటిన వారికి కూడా ఈ శిక్షలు విధించిన దాఖలాలు లేకపోలేదు. అలాగే అపీల్ పూర్తయేనాటికి ఏభై ఏళ్ళు దాటిపోయినందువల్ల పేం బెత్తం దెబ్బల శిక్ష తప్పించుకున్న కేసు కూడా ఉంది. అంతేకాని చాలమంది అపోహపడుతున్నట్టు రోడ్డు మీద చెత్తపోసినా, ఉచ్చులుపోసినా, బెత్తం దెబ్బలు పడవు. కానీ వాటికి చాలా భారీగా జరిమానా పడుతుంది. అలాగే చూయింగ్ గం దిగుమతి, పబ్లిక్ ప్లేస్ లో పొగతాగినా, పబ్లిక్ మరుగుదొడ్లు వాడకుని నీళ్ళుపోయకపోయినా .... పేంబెత్తం దెబ్బలు... పడవు. కానీ జరిమానా మాత్రం భారీగా పడుతుంది.

మనకి చట్టాలకి కొదవలేదు. కానీ, ఇవాళ నేరం జరిగితే రేపు శిక్ష పడితే, చూసేవాళ్ళు ఒళ్ళు దెగ్గరపెట్టుకుని క్రమశిక్షణతో బతకడం నేర్చుకుంటారు. శిక్ష పడితే అది అవమానం. దానికి దెబ్బల శిక్షే అక్కర్లేదు. ఏ శిక్షైనా సరిపోతుంది. అసలు శిక్ష ఏమిటో తెలీదు. ఎన్నిరోజులు కాదు, ఎన్ని ఏళ్ళకైనా ఆ శిక్ష పడుతుందో లేదో తెలీదు. ఇంక ఎవరికైనా చట్టం అంటే భయం ఉంటుందా, గౌరవం ఉంటుందా? ఇది చాలదన్నట్టు నాకైతే ఓ లా, చీఫ్ మినిస్టర్రై మరోలా. ఇంకెలా. చట్టం దానిపని అది చేసుకుపోతుంది అని మన నాయకులంటే అది జోక్కాకమరేంటి?

ఆ రోజుల్లోనే, 1994–95 ప్రాంతంలో నేను మద్రాసు పాస్ పోర్ట్ ఆఫీసులో పెద్ద బోర్డ్ మీద సింగపూర్ కేన్ దెబ్బల శిక్షల గురించి హెచ్చరిక చూసాను. మళ్ళీ ఇన్నాళ్ళకి మన రాజకీయ నాయకుల వల్ల అది గుర్తొచ్చి రెండు మూడు రోజులు నెట్ అంతా తిరగేసాను. ఇంకా ఆ శిక్షలు ఆ దేశాల్లో ఉన్నాయా అని. ఇంకా ఆ శిక్షలు అమలు చేస్తున్నాయి ఆ మూడు దేశాలు – సింగపూర్, మలేషియా, బ్రూనై. 1987లో 607 గా ఉన్న సంఖ్య 2007 నాటికి 6,404 గా పెరిగింది. వారానికి సుమారుగా 120 కేసులు. చీఫ్ జస్టిస్ Chan Sek Keong ఉదారుడు కావడం వల్ల 2006 తరవాత శిక్షల విషయంలో కొంత మార్పు వచ్చి, 2011లో ఆ సంఖ్య 2,318 తగ్గింది. జైల్ నిబంధనలు ఉల్లఘించినవే కేసులు ఎక్కువగా ఉంటాయి.

మన దేశంలో కూడా అటువంటి శిక్షలు అవసరమనిపిస్తే దానిక్కారణ మాత్రం క్రమశిక్షణ, చట్టం అంటే గౌరవం, కొండొకచో చదువు, సంస్కారం లేని మన నాయకులే. లేదూ, వాళ్ళకి ఒకటుంటే ఇంకోటుండదు. అదిచాలదన్నట్టు వాళ్ళని గుడ్డిగా నమ్మి చచ్చిపోయే ఓటు బాంక్ అనుయాయులు, అభిమానులు. బందులు, ధర్నాల పేరుతో వాళ్ళు చేసే కోట్ల విలువైన ప్రజా సంపద విధ్వంసానికి, బస్సులు గానీ విగ్రహాలు గానీ, దందాలు రూపంలో, లంచాల రూపంలో రోజువారీ ప్రజలనుంచి దోచుకునే అవినీతి పనులకి గాని, పేంబెత్తం దెబ్బల శిక్ష సరైనదే. అది కూడా పబ్లిక్ లో ఆడా, మగ తేడాలేకుండా అమలు చేసి పిర్రలు పగలేస్తే మిగిలిన వాళ్ళు ఒళ్ళు దెగ్గరబెట్టుకుని చట్టానికి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తారు. చట్టం దానిపని అది ఎందుకు చెయ్యదో చూడొచ్చు. అలా జరిగేదాకా, సింగపూర్ వెళ్ళేవారందరూ, విధిగా జైల్ టూర్ వెళ్ళి ఈ శిక్షలని కళ్ళారా చూడాలి అన్న వీసా నిబంధనైనా ఉండాలి.

గ్లోబ్ లోనో, మేప్ లోనో చూస్తే మలేషియా ద్వీపకల్పం కింద చుక్కలాగా పట్టిచూస్తేకాని కనిపించని ఆవగింజంత ఉన్న దేశం సింగపూర్. ఇంత జనాభా, భూభాగం, వనరులు ఉన్న మనం, ఇతరులకి మార్గదర్శకంగా ఉండాల్సిన మనం, ఆటలపోటీల్లోనే కాదు, మా ఊరు తీర్చిదిద్దుకోడం కూడా మాచేతగాదన్నట్టు, మిమ్మల్ని చూసినేర్చుకుంటామని అక్కడికి ఇక్కడికి పరిగెడుతూంటే, మనకి అసలు సిగ్గుందా?

మన దేశంలో అలా మాట్లాడితే వాళ్ళమీదకి చట్టాన్ని ఉసిగొల్పుతారట. అందుకే Subversion of Law, Abuse of Power, Dereliction of Duty Prevention Act – చట్టవిద్రోహం, అధికార దుర్వినియోగం, కర్తవ్యనిర్వహణ అలసత్వం నియంత్రణ చట్టం అవసరం. ఈ నేరం ఎవరు చేసినా పేంబెత్తం దెబ్బల శిక్షే సరి.

సింగపూర్ కావాలా నాయనా?

యూ మీన్.... శిక్షలు?... నో, థాంక్స్... వి హేవ్ హ్యూమన్ రైట్స్ యు నో.... ■

# సంబరాలకు దూరమైన చంద్రబాబు పాలన

- డి.వి.వి.యస్. వర్మ

వంద రోజుల చంద్రబాబు పాలనకు అధికారయుతంగా సంబరాలు లేకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే పేనంత పథకానికి ఏనుగంత ప్రచారం ఇవ్వడం ఆయనకు తెలుసు. విజయవాడ, గుంటూరు మధ్య ప్రజావేదిక మీద ప్రమాణస్వీకారం చెయ్యడం, జాతీయ నాయకులను వేదిక ఎక్కించడం, 25-30 కోట్ల రూపాయల ఖర్చుతో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాన్ని నిర్వహించి, అక్కడే తొలి 5 సంతకాలు చేసి ఇది పనిచేసే ప్రభుత్వంగా విస్తారమైన ప్రచారం పొందారు.



రుణమాఫీలపై తొలిసంతకం చేసినా విధి విధానాలు పేరుతో ఒక కమిటీని వేశారు. రిజర్వుబ్యాంకుకు, కేంద్ర ప్రభుత్వానికి వినతులు చేశారు. దీనిపై ఎలాంటి స్పష్టత రాకుండానే "రైతులు రుణమాఫీ ఉత్సవాలను" నియోజకవర్గాలలో నిర్వహింపజేశారు. జిల్లాల పర్యటనలు, డ్వాక్రా మహిళల సమావేశాలతో ప్రతి సమస్యకూ తానే పరిష్కర్తగా ప్రకటించుకుంటున్నారు. ఇలా ప్రచార ఆర్భాటాలతో ప్రారంభించిన చంద్రబాబు తన 100 రోజుల పాలనను ఉత్సవంగా నిర్వహించడంలో ఎందుకు వెనుకంజ వేశారన్నదే అసలు సమస్య.

కేవలం మూడు నెలల పాలన ఆధారంగా ఒక ప్రభుత్వ పాలన మీద తీర్పు చెప్పడం సబబు కాదు. కాని ఒక ప్రభుత్వం ఏ దిశగా ప్రయాణిస్తుందో తెలుసుకోడానికి మాత్రం ఉపకరిస్తుంది.

విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి అందరికీ తెలిసిందే. శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దానికి అద్దం పట్టింది. లక్షా పదకొండువేల కోట్ల బడ్జెట్‌లో ప్రణాళికేతర వ్యయం 85 వేల కోట్లు వుంటే ప్రణాళికా వ్యయం కేవలం 26 వేల కోట్లుగా వుంది. ఇంతటి శిరోభారం వున్న బడ్జెట్ గతంలో ఎన్నడూ లేదు. పైగా మొత్తంమీద రెవెన్యూ లోటు 25 వేల కోట్లుగానూ, ద్రవ్యలోటు 38 వేల కోట్లుగానూ పేర్కొన్నారు. కేంద్రం నుండి ఆశిస్తున్న 15 వేల కోట్లు వస్తే ఆ మేరకు ఈ భారాలు తగ్గుతాయి. ఒకపక్క ఆర్థిక పరిస్థితి ఇలా వుంటే ఎన్నికల్లో గెలవడానికి అన్ని సంప్రదాయ పార్టీలు అలవిమాలిన వాగ్దానాలు చేశాయి. ఇందులోనూ చంద్రబాబుదే పై చేయిగా వుంది. ఎన్నికల్లో విజయాలు సాధించటానికి ఈ ప్రలోభ పథకాలు ఎంతవరకు ఉపయోగపడ్డాయో తెలియదు కాని అధికారం లోకి వచ్చాక అవే ఆ పార్టీలకి ఉరితాళ్లు అవుతాయని ఇప్పటికైనా అందరికీ స్పష్టంగా అర్థం అయి వుండాలి.

ఇలాంటి విపత్కర పరిస్థితిలో అధికారంలోకి వచ్చిన పార్టీకి రెండే మార్గాలుంటాయి. ఒకటి తన వాగ్దానాలకు తానే తూట్లు పొడిచి తాటికాయంత పథకాన్ని మిరియపుగింజ సైజుకు కుదించి, అమలు చెయ్యడం, ఇది చౌకబారు రాజకీయం. దీనివల్ల ప్రజలు తాము దగాపడ్డామని, మోసపోయామని భావిస్తారు. ఇది ఆ పార్టీ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. మరో మార్గం వాస్తవాల మీద ఆధారపడి తగిన పరిష్కారాలు ప్రకటించే రాజనీతిజ్ఞతను ప్రదర్శించడం. ఉన్న పరిస్థితులను ప్రజల

ముందుంచి ఆచరణయోగ్యమైన పరిష్కారాన్ని ప్రకటించి అమలు చేస్తే ప్రజలు దానిని అర్థం చేసుకుంటారు. ఆశాభంగం చెందకుండా భవిష్యత్తు మీద విశ్వాసాన్ని వుంచుకుంటారు. ఇలాంటి రాజనీతిజ్ఞతను ప్రదర్శించాల్సిన చోట రాష్ట్ర ప్రభుత్వం చౌకబారు పద్ధతుల్ని ఎంచుకున్నట్లు కనిపిస్తున్నది.

## బండి ముందు గుర్రం వెనుక

రైతుల రుణమాఫీల విషయం చాలా ఆర్థికభారంతో కూడుకున్నది. ఒక్కసారిగా 25, 30 వేల కోట్లు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. ఇలాంటి వాటికి రిజర్వుబ్యాంకు, కేంద్ర సహాయం రాదని తెలుసు. ఈ భారాన్ని కుదించడానికి కమిటీలు వేశారు. నియమాల మెలికలు పెట్టారు. మొత్తంమీద రైతులను ఆశాభంగం పాలు చెయ్యడమే గాకుండా ఒక పక్క బంగారం వేలాలు, మరో పక్క కొత్త అప్పులు పుట్టని పరిస్థితి తెచ్చి పెట్టారు. అంతిమంగా దీని నుండి బైట పడడానికి గత్యంతరం లేక వాయిదాల బాండ్ల రూపంలో రెండు మూడేళ్ళలో సర్దుబాటు అయ్యే పద్ధతిని తెరమీదకు తెచ్చారు. ముందే పరిస్థితిని వివరించి మీ అప్పులు మీరు చెల్లించుకోండి మేము ఈ సంవత్సరం నుండే చెల్లుబాటు అయ్యేవిధంగా బాండ్లు ఇస్తామని ప్రకటించి వుంటే పరిస్థితి వేరుగా వుండేది. ఇప్పుడు వాయిదా బాండ్లూ తప్పలేదు, విశ్వసనీయతా నిలబడలేదు.

ఇలాంటి మరో పథకం నెలకు 1000 రూపాయలు ఇచ్చే సామాజిక పెన్షన్లు. ఇప్పటివరకు నెలకు 200 రూపాయలుగా వున్న పెన్షన్లను ఒకేసారి 5 రెట్లుకు పెంచి ఇస్తామని వాగ్దానం చేశారు. ప్రస్తుతం ఆర్థిక స్థితి నేపథ్యంలో అది ప్రభుత్వానికి భారమయింది. ఈ పథకం అమలు ప్రారంభించకుండానే బోగస్ పెన్షన్ల ఏరివేతను ప్రకటించారు. బోగస్ పెన్షన్లు తొలగించాల్సిందే. కాని ఇది ప్రజలకు ఇచ్చిన సంకేతం వేరుగా ఉంది. ఉన్న పెన్షన్లను తొలగించడానికి వేసిన ఎత్తుగడగా భావిస్తున్నారు. కొత్తది రాకపోగా వున్నది ఊడుతుందన్న ఆందోళనలో పడ్డారు. ఇక్కడా ప్రభుత్వం తమను దగా చేస్తుందన్న భావనే బలపడుతున్నది.

దీనికి భిన్నంగా ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం ఇస్తున్న రెండువందలకు బదులు ఈ సంవత్సరం నాలుగు వందలతో ప్రారంభించి ఏటా రెండువందలు పెంచుతామని ప్రకటించి వుంటే ప్రజలు దానిని అర్థం చేసుకునేవారు. అప్పుడు బోగస్ పెన్షన్ల ఏరివేతను అంతగా పట్టించుకునేవారు కాదు.

అలాగే ఉచితంగా బియ్యం పథకం మీద చంద్రబాబు ప్రభుత్వం మాట్లాడడం లేదు. నిరుద్యోగ భృతి మాట తలపెట్టడం లేదు. ఇంకా ఇంకా చేసిన అనేక వాగ్దానాల ఊసు ఎత్తడం లేదు. వీటన్నింటి నుండి తాము తప్పించుకున్నట్లే ప్రభుత్వం భావించినా వాటి ఉరితాళ్లు ఎప్పుడో ఒకప్పుడు బిగిసే పరిస్థితి వస్తుంది.

చంద్రబాబు ప్రభుత్వం 100 రోజుల సంబరాలు జరిపితే వీటన్నింటినీ ప్రస్తావించిక తప్పదు. అందుకే చంద్రబాబు ప్రభుత్వం సంబరాల జోలికి పోవడం లేదనిపిస్తున్నది.

చంద్రబాబు తన వాగ్దాన భంగాలను మరుగున పర్చుకోడానికి కొత్త భ్రమల చుట్టూ ప్రజల్ని తిప్పడానికి ప్రయత్నిస్తున్నారు. తక్షణ ప్రాధాన్యత లేని అంశాలను ముందుకు తెచ్చి వాటి చుట్టూ పత్రికలు, ప్రసార మాధ్యమాలలో ప్రకటనలు గుప్పిస్తున్నారు. అన్ని జిల్లాల ప్రజల్ని ఊహా ప్రపంచంలో విహరింపజేసే పథకాల తోరణాలను ప్రకటిస్తున్నారు.

ఇందులో రాష్ట్ర రాజధాని సమస్య ఒకటి. దీని మీద ఒక నిపుణుల కమిటీ, ఒక మంత్రుల కమిటీ, భూసేకరణ కమిటీలు ఒకదాని తర్వాత ఒకటి ప్రకటించుకుంటూ పోతున్నారు. ఒక అపూర్వ రాజధానిని నిర్మించనున్నట్లు అందుకోసం మంత్రుల బృందంతోపాటు కొన్నిచోట్లకు ముఖ్యమంత్రి కూడా కొత్త రాజధానుల పరిశీలనకు పర్యటనలు సాగిస్తున్నారు.

నిజానికి 10 సంవత్సరాలపాటు హైదరాబాదు ఉమ్మడి రాజధానిగా వుంటుంది. శాసనసభ, సెక్రటేరియేట్, శాసన సభ్యుల నివాసాలకు అక్కడ అన్ని ఏర్పాట్లు వున్నాయి. పైగా ఇదే ముఖ్యమంత్రి గతంలో 9 ఏళ్లపాటు హైదరాబాద్ నుండే ఈ 13 జిల్లాలతోపాటు మరో 10 తెలంగాణా జిల్లాల పరిపాలన సాగించారు. ఇప్పుడు అక్కడ నుండి 13 జిల్లాలను పాలించడానికి వచ్చిన ఇబ్బంది తక్షణం ఏమీ లేదు. ఒకటి రెండేళ్లు స్థిరపడిన తర్వాత తలకెత్తుకోవలసిన రాజధానిని ఇప్పుడే హడావిడి చెయ్యడంలో కనిపించే కారణం ప్రజల్ని పక్కదారి పట్టించడం తప్ప మరొకటిగా కనిపించడం లేదు.

అలాగే మూడు నెలలలో ప్రభుత్వ కార్యాలయాలను తరలించడానికి ఒక కమిటీని నియమించారు. విజయవాడ

పరిసరాలలో ప్రభుత్వ, ప్రయివేటు గృహాల అన్వేషణ ప్రారంభించారు. ఇది పరిపాలనను కొంతకాలం పాటు అస్తవ్యస్తం చేసేది తప్ప పరిపాలనను గాడిలో పెట్టేది కాదు. ఇక జిల్లాలలో నెలకొల్ప తలపెట్టిన అద్భుత కార్యాల తోరణాల ప్రకటన, నిర్దిష్ట గడువు, నిధుల ప్రసక్తి లేని ప్రకటనలు కూడా ఇందులో అంతర్భాగాలే.

కోస్తాతీరంలో 14 పోర్టులు, ప్రతిజిల్లాకు విమానాశ్రయాలు వగైరాల మీద చేస్తున్న ప్రకటనలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ప్రస్తుతం నడుస్తున్న మూడు పోర్టులకు వస్తున్న నౌకలు ఎన్ని? రవాణ చేస్తున్న సరుకు ఎంత? అలాగే నాలుగు విమానాశ్రయాలలో దిగుతున్న విమానాలెన్ని? ప్రయాణీకుల సంఖ్య ఎంత? అన్న కనీస ధ్యాస కూడా ఈ ప్రకటనల వెనక లేదు.

ఒక కొత్త ప్రభుత్వం రాగానే చెయ్యాల్సిన పని పరిపాలనను దారిలో పెట్టడం. కాని చంద్రబాబు ప్రభుత్వం రాజధాని పేరుతో, కార్యాలయాల తరలింపు పేరుతో పరిపాలనను అయోమయంలో పడేశారు. మరోపక్క ఉన్న పాలనావ్యవస్థల్ని పనిచేయించడం, ప్రజలకి మెరుగైన సేవలు అందించడం మీద దృష్టి సారించడం తక్షణ అవసరం. అందుకు నిర్దిష్ట పాలనా సంస్కరణలు ప్రకటించాలి. పాఠశాల విద్యను మెరుగుపర్చడం ప్రాథమిక, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థల పనితీరు మార్చడం ప్రభుత్వం చేతిలో ఉన్న పని. అదనపు ఖర్చు అంతగా లేకుండా సేవలందించే అవకాశం వుంది. అలాగే గ్రామాలు, పట్టణాలలో పౌరసేవల మీద దృష్టి పెట్టడం వాటికి కనీస ఆర్థిక కేటాయింపులతో ప్రజలకు ఊరట కల్పించే తక్షణ చర్యలు తీసుకోవడం సాధ్యపడేది.

ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఇలాంటివి లేకుండాపోయాయి. మంత్రులంతా రాజధాని, భూసేకరణ, వగైరాలలో మునిగి తేలుతున్నారు. ఇక వనరుల సేకరణ మీద స్థిరమైన నిర్ణయాలు దుబారా అరికట్టడానికి తగిన సంస్కరణలు మీద అడపాదడపా మాటలే గాని చేతలు కనిపించడం లేదు. అలాగే ఉన్న కొద్దిపాటి ఆర్థిక వనరులను తక్కువ చదువు వున్నవారికి కూడా ఉపాధి అవకాశాలు ఇచ్చే వస్తూత్పత్తిరంగ పరిశ్రమల ప్రోత్సాహానికి తగిన మౌలిక వసతుల మీద పెట్టాల్సిన తరుణంలో ప్రభుత్వం దగ్గర అలాంటి రాజకీయ సంకల్పం కనిపించటం లేదు.

ప్రభుత్వం ప్రతిరోజు ఎన్ని కలలనైనా కనొచ్చు. కాని ప్రజలు మాత్రం ఎల్లకాలం కలలలోనే జీవించలేరు. వారి కలలు కల్లలైతే పాలకులకు భవిష్యత్తు ఉండదు. ఈ వంద రోజుల పాలనలో సాధించిన ఘనకార్యాలకంటే సమాధానం చెప్పుకోవలసిన సమస్యలే ఎక్కువయినప్పుడు సంబరాలు ఎలా వుంటాయి. ■

# అవినీతి జలగల భరతం పట్టాలి



బాధితులతో మాట్లాడుతున్న నాయకులు

పులిచింత ముంపు బాధితులకు రావాల్సిన ప్యాకేజిని అక్రమంగా కాజేసిన అవినీతి జలగల భరతం పట్టాలని తెలంగాణ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు రామ్మోహన్‌రావు అన్నారు. పులిచింతల ప్రాజెక్టును, ముంపు గ్రామమైన అబ్బూరును ఇతర నాయకులతో కలిసి సందర్శించారు. బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, 18 సం॥లు నిండిన యువతీ, యువకులకు ప్యాకేజీ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూర్తి పరిహారం చెల్లించి గ్రామాలు ఖాళీ చేయించాకే ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ పెంచుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా కన్వీనర్ సాతులూరి గోవిందరావు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దుర్గారావు, సరోజా పాల్గొన్నారు.

# రిఫార్మర్ - ట్రాన్స్‌ఫార్మర్

- బండారు రామ్మోహన్ రావు

**త్రేతాయుగంలో రామరాజ్యం, ద్వాపరంలో గీతాసారం, బుద్ధుడి సంఘం శరణం, క్రీస్తు బోధనలు, మహమ్మద్ ప్రవక్త మదీనా రాజకీయ యాత్ర, సోక్రటీసూ ప్లెటో, రూసో, అరిస్టాటిల్, మొన్నటి మార్క్స్, నిన్నటి గాంధీ, అంబేద్కర్‌లు వీళ్ళందరూ సమాజ సంస్కర్తలు. ఎల్లమతములు సారమొక్కటే అనే వాక్య స్ఫూర్తిని తీసుకుంటే సర్వేజన సుఖినోభవంతు అని కోరుకున్నవాళ్ళే.**

ఈ సంస్కర్తలు చెప్పిన విషయాన్ని ఆయా కాలాల్లో ప్రజలకు చేరవేయడానికి అప్పటి వ్యవస్థలు పనిచేసాయి. రామాయణ, భారత, భాగవతాదులు అందులో భాగమే. భగవద్గీత, బైబిలు, ఖురాన్‌లు ఆయా సమాజాలను ప్రభావితం చేసాయి. వివేకానందుడు మొదలుకుని రాజారామ్మోహన్‌రాయ్, వీరేశలింగం పంతులు వరకు సమాజాన్ని ప్రభావితం చేసారు. గురజాడ అడుగుజాడగా మారి మరింత మంది కవుల్ని కళాకారులు సమాజంలోని ఉద్యమాలను ప్రభావితం చేసారు. బుద్ధుడు వృద్ధాప్యందాకా జీవిస్తే, వివేకానందుడు యువకుడుగా మరణించారు. బుద్ధుడి బోధనలు ఆ తరువాత సంఘ కార్యకర్తలు, అశోకుడి లాంటి రాజులు ప్రభావితం చేసారు. బౌద్ధస్తూపాలు, బౌద్ధారామాలు ఇప్పటికీ ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి.

ఏదైనా ఒక భావం ఒక అంశం ప్రజల్లోకి చేరాలంటే దానికి వాహకం కావాలి. ఉదాహరణకి విద్యుత్తునే తీసుకుంటే విద్యుత్ వాహకంగా రాగి, అల్యూమినియం తీగలను వాడతాం. విద్యుత్తు ఉత్పత్తి దశ నుండి మొదలుకుని బల్బు వెలిగేవరకు వున్న దశలను తీసుకుంటే చాలా వుంటాయి. విద్యుత్తు తయారీ జరిగాక,పెద్ద పెద్ద లైనులు వేసి నాలుగు వందల కేవీ సబ్ స్టేషన్, ఆ తరువాత 133/33,33/11 సబ్‌స్టేషన్లు ఏర్పరుస్తారు. అక్కడి నుండి విద్యుత్తు ఫీడర్ల ద్వారా ఇళ్ళకీ, పొలాలకీ విద్యుత్తు లైనులు, ట్రాన్స్‌ఫార్మర్లు వేస్తారు. ఇక ఆఖరి వినియోగానికి ముందు మెయిన్‌లు, మీటర్లు, స్టార్టింగ్ బటన్‌లు, స్విచ్‌లు అమరుస్తారు. అప్పుడే బల్బయినా వెలుగుతుంది. కరెంటు మోటరైనా నడుస్తుంది. విద్యుత్ జనరేషన్ పాయింటు నుండి సరా సరి డైరక్టుగా బల్బుకే కరెంటు ఇస్తే ఏమవుతుందో ఆలోచించండి? అంతెందుకు మధ్యన పేర్కొన్న సబ్‌స్టేషన్లలో ఏ ఒక్కటయినా లేకుండా మిస్ చేసి సరాసరి అవతలి సబ్ స్టేషన్‌కే కరెంటు ఇస్తే ఆ పవర్‌కి ఆ సబ్‌స్టేషనే పేలిపోతుంది. లింకు తప్పితే అంతే మరి. అంటే విద్యుత్తు పవర్‌ని మెల్లమెల్లగా తగ్గించుకుంటూ చివరన ఉన్న బల్బో, మోటరో నడిచేలా చేస్తాం. లేకుంటే అన్నీ పేలిపోతాయి.

ఈ వరుస ఎందుకు చెప్తున్నానంటే సమాజంలో పార్టీలు, సంస్థలు అలాగే పనిచేయాలి. పార్టీల భావజాలం, సిద్ధాంతం, జనరేషన్‌పాయింటయితే దాన్ని ప్రజలకు దగ్గరకు తీసుకువెళ్ళేదే 'డిస్ట్రిబ్యూషన్ సిస్టం' వుండాలి. పార్టీ భావజాలన్ని కిందికి తీసుకెళ్ళే పద్ధతి ప్రజాస్వామ్యయుతంగా ఉండాలి. పార్టీ భావజాలం పట్ల జాతీయ పార్టీ నేతకు ఎంత నిబద్ధత వున్నా మధ్యంతర వ్యవస్థల్ని పక్కనబెట్టి డైరక్టుగా గ్రామంలో వేలు పెడితే 'వేవ్‌లెంత్స్' కలవవు. అందుకే పార్టీలలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ శాఖలను అంచెలంచెలుగా ఏర్పాటు చేసుకుంటారు. గ్రామం నుంచి జాతీయస్థాయి వరకు పైకే పనిచేయాలనేది ప్రజాస్వామ్య సూత్రం. కొన్నిసార్లు పై నించి పనిచేయాల్సి వచ్చినా అంచెలంచెలుగా కిందికి రావాలి. ఇది పాటించకపోతే సంస్థయినా, రాజకీయ పార్టీఅయినా గందరగోళంగా మిగిలిపోతుంది.

**విద్యుత్‌కయితే జనరేషన్ పాయింట్ వద్ద ఇంధనం, నీళ్ళు, బొగ్గు, గ్యాస్ ఏదయినా కావచ్చు అన్నీ భూమినుంచి లభించినట్లే ప్రజాస్వామ్యంలో పార్టీలకి ప్రజల అభిప్రాయాలే ఇంధనం కావాలి. ప్రజలు లేనిదే పార్టీలు లేవు. ప్రజాస్వామ్యంలో ప్రజల అపారమైన కోరికలకి ఆకాంక్షలకి, పరిమితమైన వనరులకి వారధి కట్టే విధంగా పార్టీలు మనగలగాలంటే ప్రజాస్వామ్య సూత్రమైన వికేంద్రీకరణ సూత్రాన్ని పాటించాలి. లేకపోతే పార్టీలు బల్బులు మాడిపోయినట్లు మాడిపోక తప్పదు. కథ రివర్సతే అయితే జనరేషన్ పాయింటే దెబ్బతింటుంది. తస్మాత్ జాగ్రత్త కథ కంచికి మనం ఇంటికి.** ■

### హోంగే కామ్యాబ్ హమ్‌హోంగేకామ్యాబ్ ఏక్‌దిన్

# తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ




పార్టీ వార్షికోత్సవ సభలో లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్

ఎన్నికల్లో గెలవలేదనే బెంగ లేదు. ఒక్క సీటు కూడా రాలేదనే నిరాశ లేదు. ఆశించినన్ని సీట్లు రాలేదనే దిగులు లేదు. అయినా భవిష్యత్తు మీద ఆశతో గుండెనిండా విశ్వాసంతో హోంగే కామ్యాబ్ హమ్ హోంగే కామ్యాబ్ ఏక్ దిన్ అనే ఆశావాహ దృక్పథంతో, మొహంమ్మీద చిరునవ్వుతో, చెక్కుచెదరని గుండెనిబ్బరంతో తెలంగాణ పది జిల్లాలనుండి తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభకు తరలివచ్చిన లోక్‌సత్తా ఆత్మబంధువులయిన జన సమూహాన్ని ఉద్దేశించి డా॥ జయప్రకాష్ నారాయణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండారు రామ్మోహన్‌రావు అధ్యక్షత వహించగా, వ్యాఖ్యాతగా వ్యవహరించిన పార్టీ ఉపాధ్యక్షుడు పాండు రంగారావు పార్టీ ఆద్యంతం సమావేశాన్ని రక్తి కట్టించారు. విసుగు లేకుండా సభా వేదికమీదికి పిలిచిన అందరిని ఆత్మీయంగా పరిచయం చేశారు. సన్మాన గ్రహీతలైన లోక్‌సత్తా వ్యవస్థాపక సభ్యులు పర్చా కోదండరామారావు, ఆలూరి విజయలక్ష్మిలతో పాటు రచయిత, కవి, గాయకుడు, కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి లోక్‌సత్తా ఉద్యమ సంస్థ మొదలుకుని పార్టీ వరకు తన సేవలందిస్తున్న బండారి అంకయ్యతో పాటు నిబద్ధత గల అనుభవశాలి జయప్రకాష్ రావును డా॥ జేపీ సన్మానించారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల నుండి వచ్చిన చాలామంది కార్యకర్తలు, నాయకులు తమ తమ కుటుంబ సభ్యులతో రావడం మరీ విశేషం.... ఒక ఆత్మీయ సమావేశంలా జరిగిన ఈ సభ చివరికి రాజకీయ తీర్మానంతో పాటు సంస్థాగత అంశాలను ప్రధాన కార్యదర్శి మారేపల్లి శ్రీనివాసరెడ్డి ప్రస్తావించారు. లోక్‌సత్తా భావజాలాన్ని స్పృశించే తీర్మానాలు ప్రవేశపెట్టారు. వచ్చే సంవత్సరంలో పార్టీ ప్రజల్లో ప్రభావాన్ని చూపెట్టాలంటే ఏం చెయ్యాలో దిశా-నిర్దేశాన్ని నిర్ణయించుకుని కార్యాచరణను రూపొందించి, సభ ముగించారు. ఈ సమావేశంలో జాతీయ మండలి సభ్యులు కటారి శ్రీనివాసరావు, పి. రవిమారుత్, కార్యాలయ కార్యదర్శులు సాతులూరి గోవిందరావు, కె.నాగమణి, మహిళాసత్తా కన్వీనర్ యస్.వి. గజానని, సలహాదారు ఎన్. సరోజాదేవి, సర్వజన సత్తా కన్వీనర్ బి. దుర్గారావులతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జేపీ ప్రసంగం ఇలా కొనసాగింది

- రాజకీయ డ్రామాలు తగవు
- తెలుగు ప్రజల్లో విద్వేషాలు రగిలించటం సబబుకాదు
- ఇద్దరు చంద్రులకు జేపీ హితవు
- ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలని సూచన
- యువతకు ఉపాధి, పౌరులకు మేలైన వసతులు కల్పించాలి
- కోతల్లేని విద్యుత్తుతోనే బంగారు తెలంగాణ సాధ్యమని వ్యాఖ్య

వ్యవసాయానికి కోతల్లేని విద్యుత్తు సరఫరా, యువతకు ఉపాధి అవకాశాలు, పౌరులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించిన నాడే బంగారు, సామాజిక, నవ తెలంగాణ సాధ్యమవుతుందని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ అన్నారు. లోక్‌సత్తా 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభను ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జేపీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై భావోద్వేగంతో ప్రసంగించారు. విడిపోయినప్పటికీ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రజల్లో విద్వేషాలు రేపుతూ, మాయ మాటలు చెబుతూ వారిని మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఇలాంటి చర్యలను లోక్‌సత్తా పార్టీ సహించబోదని, "ఖబడ్దార్" అని అన్నారు. "అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని" అన్న చందంగా రెండు రాష్ట్రాల్లో పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా ఇరు ప్రభుత్వాలు స్వార్థపూరిత రాజకీయాలకు తెరతీస్తున్నాయని విమర్శించారు. అధికారం శాశ్వతం కాదని, ఎల్లకాలం ప్రజలు మోసపోరని, ఇకనైనా ఇద్దరు చంద్రులు ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవాలని కేసీఆర్, చంద్రబాబులనుద్దేశించి వ్యాఖ్యానించారు. రెండు రాష్ట్రాల నాయకులు వాజమ్మలని, రైతు రుణాలను మాఫీ చేస్తామని నాటకాలాడుతున్నారని జేపీ మండిపడ్డారు. తెలుగు ప్రజలను వేర్వేరుగా కాకుండా లోక్‌సత్తా అందరినీ సమానంగా చూస్తుందని తెలిపారు. ప్రజోపయోగ పనులు చేస్తే మద్దతునిస్తామని, రాజకీయ డ్రామాలు చేస్తే వూరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు రంగం రూ.6 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో కొనసాగుతున్న తరుణంలో దానిని భర్తీ చేయకుండానే, చిన్న తరహా పరిశ్రమలు, రైతులకు మెరుగైన విద్యుత్తు సరఫరా చేయకుండానే కేసీఆర్ బంగారు తెలంగాణ ఎలా సాధిస్తారని ప్రశ్నించారు. విడిపోయిన రెండు రాష్ట్రాల అభివృద్ధికి కలిసికట్టుగా ముందుకుపోవాల్సిన ప్రభుత్వాలు ఒకరి కళ్లను మరొకరు పొడుచుకొనేలా వ్యవహరించటం బాధాకరమన్నారు. తెలంగాణలో ఏడాదికి 6 లక్షల మంది యువతీ, యువకులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల వేట మొదలుపెడుతున్నారని, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోతుండడం దారుణమన్నారు.

కఠిన చట్టాలు రూపొందించాలి...: అవినీతిని నిర్మూలించటానికి ప్రత్యేక చట్టాలు రూపొందించకపోతే ప్రజలకు ఎన్నటికీ మంచి రోజులు రావని తేల్చి చెప్పారు. మహిళలపై దాడులకు, అత్యాచారాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతోపాటు ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు ఇస్తేకానీ పనులు ముందుకు సాగడంలేదని, అవినీతిని అంతమొందించడానికి సర్వీస్ గ్యారంటీ చట్టాన్ని తీసుకువస్తేనే మార్పు వస్తుందన్నారు.

## స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం భేష్... :

జాతిపిత మహాత్మాగాంధీజీ ఆలోచనలను అమలుపరచడానికి దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ "స్వచ్ఛ్ భారత్" కు పిలుపునివ్వడం హర్షణీయమని, మోదీకి లోక్‌సత్తా పార్టీ మద్దతునిస్తుందన్నారు. నవంబరు 2న తమ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టనుందన్నారు. దేశ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రతి రోజు పారిశుధ్య నిర్వహణకు రూ.9 వేల కోట్లను ఖర్చుపెడుతోందని చెబుతూ.. మూడు రోజులకయ్యే ఖర్చును వెచ్చిస్తే ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించవచ్చని జేపీ తెలిపారు.

రిపోర్టు : బండారు రామ్మోహన్‌రావు

# తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ దృశ్యమాలిక



















*With Best Compliments*

# Dr.V. Vanka Venkata Ramdas

*Regd.7376* *M.D.(Gen.Phy.) M.D. (Paed) USSR*

## PEOPLE'S NURSING HOME

TANUKU - 534 211, W.G. Dist., (A.P)

We are committed for better tomorrow
We made the most of today
We learnt from yesterday

Dr. Vanka Venkata Ramdas, *MD*
Dr. Vanka Vasundhara, *MBBS, DFH*
Dr. Praveen. T *MD*
Dr. Sadhana *MD*
Dr. Poornima *MD*

# పరాజయాలు పరీక్షలు కావాలి




రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో పరాజయాలు పరీక్షలు కావాలి కాని, వెనుకంజకు కారణం కారాదని, ఎన్నో పోరాటాల ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యం నిలదొక్కుకుంటుందని, అప్పటి వరకు నిరంతర పోరాటం చేస్తూనే ఉండాలిని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో లోక్‌సత్తా 8వ వార్షికోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జయప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ సత్యం మీద ఆధారపడ్డ సిద్ధాంతాలు లోక్‌సత్తావి అన్నారు. ఎప్పటికైనా సత్యం విజయం సాధించి తీరుతుందన్నారు. అధికారం ఇవ్వకపోయినా మార్పుకోసం పాకులాడకూడదన్నారు. లోక్‌సత్తాకు పరాజయాలు చిరునవ్వుతో స్వీకరించడం అలవాటేనన్నారు. ఈ చిరునవ్వుతోటి 97,121వ రాజ్యాంగ సవరణలు తెచ్చామన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా న్యాయ మూర్తుల నియామక బిల్లును తీసుకురావడానికి ప్రధాన పాత్ర పోషించామన్నారు. భవిష్యత్తులో జడ్జిలను కూడా ఐజేఎస్ సర్వీసుల ద్వారా ఎంపికయ్యే విధానం పార్లమెంట్‌లో ఆమోదం పొందటానికి సిద్ధంగా ఉందన్నారు. దీనికి కూడా లోక్‌సత్తాయే కారణమన్నారు. ప్రభుత్వ ఆఫీసుల్లో జవాదుదారీతనం కోసం కూడా బిల్లును తేవడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ విభేదాలతో కొట్టుకుంటే ఇకపై సీమాంధ్రలో కులాల పంచాయతీ జరగనుందన్నారు. రిజర్వేషన్ రాజకీయ నడవనున్న నేపథ్యంలో అందరు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**భూ సమీకరణకు అనుకూలం అవసరమైతే సహకరిస్తాం**

రాజధానికి అవసరమైన భూమిని గుంటూరు జిల్లాలో సేకరించాలని తల పెట్టటాన్ని తమ పార్టీ పూర్తిగా





స్వాగతిస్తుందన్నారు. అభివృద్ధి ఫలాలు అందుకోవడంలో భూమిని కోల్పోయిన రైతును కూడా భాగస్వామ్యం చేయడం తప్పు లేదన్నారు. అయితే రైతుకు వెయ్యి గజాలకు 1200 గజాలు ఇస్తే న్యాయ బద్ధంగా ఉంటుందన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో కరకట్టలను పటిష్టంగా నిర్మించుకోవాలన్నారు.

**67 సీట్లు ఉన్న వైసీపీయే కకావికల మైంది... మనమెంత...**

ఈ సందర్భంగా లోక్‌సత్తా ఏపీ అధ్యక్షుడు వర్మ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు అనంతరం 67 స్థానాలు ఉన్న వైసీపీయే కకావికలమైపోతోంది.. మనమెంట... నిరుత్సాహం ఆవరించడం సహజమే కాని, దాని నుంచి లోక్‌సత్తా వెంటనే కోలుకొని ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమైందన్నారు. పీఆర్‌పీ నుంచి వైసీపీ వరకు విఫలం కావడానికి ప్రధాన కారణం పార్టీలో చేరిన వారంతా వ్యాపారస్థులు కావడమేనన్నారు. కార్యక్రమంలో లోక్‌సత్తా జాతీయ సమితి సభ్యుడు కటారి శ్రీనివాసరావు, తెలంగాణ అధ్యక్షుడు బండారు రామ్మోహన్‌రావు, ఏపీ ప్రధాన కార్యదర్శి అల్లు రమేష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఐ.రామమూర్తి, జిల్లా అధ్యక్షుడు గద్దె వెంకటేశ్వరరావు, నగర కార్యదర్శి పద్మరాణి, పి. రవి మారుతి, జానకి రామరాజు, నర్రా శ్రీధర్, వజీర్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ■

# ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బండారు రామ్మోహన్‌రావు**

**కోదాడ**

తెలంగాణ ప్రభుత్వం బాధ్యతాయుతంగా పరిపాలన చేయాలని, పరిపాలనను విస్మరించి ఆపరేషన్ ఆకర్ష్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బండారు రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలోని పులిచింతల ముంపు గ్రామాలను, ప్రాజెక్టును పరిశీలించేందుకు లోక్‌సత్తా బృందం వచ్చింది. ఈ సందర్భంగా కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వ విధులను విస్మరించి ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసేందుకు కాలం వెచ్చిస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ 150 రోజుల పాలన ఆరంభశూరత్వంగానే ఉందన్నారు. కృష్ణ నీటి వాడకంపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అసత్య వాదనలు చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో విద్యుత్ సంక్షోభానికి ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీలే కారణమన్నారు. ఈ విద్యుత్ సంక్షోభంపై తమ పార్టీ 10 సంవత్సరాల క్రితమే హెచ్చరించిందన్నారు. ప్రతి పక్ష పాత్ర పోషించడంలో కాంగ్రెస్, టీడీపీలు విఫలం అయ్యాయన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు. రైతులకు రుణమాఫీ చేసినంత మాత్రాన వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించరని, రైతు ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర, మార్కెటింగ్ కల్పించాలన్నారు. బంగారు తెలంగాణ సాధన కోసం లోక్‌సత్తా ఆధ్వర్యంలో బండారు తెలంగాణ యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ యాత్ర మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రారంభం అయి హైదరాబాదులో ముగుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రైతు విభాగం అధ్యక్షుడు పి. భాస్కర్‌రావు, రాష్ట్ర కార్యదర్శులు సరోజాదేవి, నాగమణి పాల్గొన్నారు.

# ది.భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీ 91/75

దిరుసుమర్రు రోడ్డు, భీమవరం- 534 201. ఫోన్ నెం.08816- 237101.

మా సొసైటి పర్యవేక్షణలో నడుపబడుచున్న మా విద్యా సంస్థలు

Eamcet Code: M.P.T.B
మెంటే పద్మనాభం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, భీమవరం
(Courses Offered : C.S.E., E.C.E., E.E.E., I.T)
ప్రిన్సిపాల్ : డా॥ ఆరేటి వెంకట సత్యనారాయణ

కె.జి.ఆర్.ఎల్.డిగ్రీ కళాశాల (అటానమస్), భీమవరం
(Courses Offered : B.A., B.Com., B.Sc.
(Aided & Unaided)
ప్రిన్సిపాల్ : శ్రీమతి మెంటే రాణి రత్నకుమారి

కె.జి.ఆర్.ఎల్.పి.జి.కోర్సెస్, భీమవరం
(Courses Offered : M.B.A., M.C.A., & P.G. Courses)
డైరెక్టర్ : డా॥ మెంటే లక్ష్మణరావు
సెల్: 98482 66690

కె.జి.ఆర్.ఎల్.జూనియర్ కళాశాల, భీమవరం
(Courses Offered : M.P.C., Bi.P.C., H.E.C., H.E.G)
ప్రిన్సిపాల్ : ఎ.దుర్గారావు.
ఫోన్: 08816- 234439

కె.జి.ఆర్.ఎల్.కాలేజ్ ఆఫ్ ఫార్మసి, భీమవరం
(Courses Offered : M.Pharmacy & B.Pharmacy)
ప్రిన్సిపాల్ : ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు.
సెల్: 9985485166

జి.టి.పి. ఆఫ్ ఎడ్యుకేషన్ ఫర్ ఉమెన్, భీమవరం
(Courses Offered : B.Ed, M.Ed, D.Ed)
ప్రిన్సిపాల్ : డా॥ డి.పెర్సి
సెల్: 97034 01495



శ్రీ మెంటే పద్మనాభం B.L (Ex.M.P)
సెక్రెటరీ మరియు కరస్పాండెంట్

శ్రీ నూకల రామానుజరావు B.A., B.L.
ప్రెసిడెంట్

శ్రీ గన్నాబత్తుల నాగేశ్వరరావు
ట్రెజరర్

శ్రీ మంతెన జానకిరామరాజు - వైస్ ప్రెసిడెంట్
శ్రీ మెరగాని అప్పారావు - వైస్ ప్రెసిడెంట్
శ్రీ సుంకర సూర్యనారాయణ - జాయింట్ సెక్రటరీ
శ్రీ వబిలిశెట్టి కనకరాజు - జాయింట్ సెక్రటరీ

శ్రీ కొవ్వర్తి రామారావు, శ్రీ నల్లం వీరాస్వామి, శ్రీ తోట సత్యనారాయణ,
శ్రీ కోటికలపూడి గోవింద్, శ్రీ మెంటే సోమేశ్వరరావు, శ్రీమతి పులిచెర్ల వరహాలమ్మ,
శ్రీ ఆరేటి రామకృష్ణ ప్రకాశ్, శ్రీ మెంటే రామ మనోహర్

డిగ్రీ, పి.జి.ఫార్మసి మరియు ఇంజనీరింగ్ కోర్సులు
చదువు విద్యార్థినీ, విద్యార్థులకు విడిగా హాస్టల్ సదుపాయము కలదు.



# లోక్‌సత్తా పార్టీ

# ఆంధ్రప్రదేశ్



# గుంటూరులో 8వ వార్షికోత్సవం

## 2014 నవంబరు 1 శనివారం

**శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, గుంటూరు**

## ముఖ్య తీర్మానాలు

# రాజకీయ తీర్మానం

## నిరంతర అనిశ్చితిలో బాబు పాలన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలనకు 5 నెలలు నిండుతున్నాయి. తనకు మాత్రమే పాలనానుభవం వుందని పదే పదే ప్రకటించుకునే బాబు ఎన్నికలు వాగ్దానాల అమలు మీద, రాజధాని మీద రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల తరలింపు మీద నిర్దిష్టమైన ప్రణాళిక లేక రోజుకో ప్రకటన చేస్తూ, వారానికో మెలిక పెడుతూ రాష్ట్రంలో పాలనను నిరంతర అనిశ్చితిలో, అయోమయంలో పడవేశారు.

ఉద్యోగబృందాలలో వున్న కొత్త ఉత్సాహాన్ని ఆధారం చేసుకుని పాలనా వ్యవస్థలలోని అలసత్వాన్ని తొలగించి విద్య, వైద్యం, పంచాయితీలు, మున్సిపాలిటీలు వ్యవసాయ రంగాలలో తక్షణ ఫలితాలు సాధించడానికి బదులు రాజధాని చుట్టూ, భూసేకరణ చుట్టూ మంత్రుల బృందాలను తిప్పుతూ, నిరంతర పర్యటనలు, నిత్య వాగ్దానాలు, రోజుకో గందరగోళ ప్రకటనలతో పరిపాలనను అస్తవ్యస్తం చేసి ముఖ్యమంత్రి సింగపూర్ స్వర్గంలో కాలం గడుపుతున్నారు.

## సంజాయిషీ స్థితిలో వాగ్దానాలు

ఎన్నికలలో గెలుపు కోసం గుప్పించిన వాగ్దానాలు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని దిక్కుతోచని స్థితిలోకి నెట్టింది. 50 వేల కోట్ల రైతుల రుణమాఫీని కోతలు మెలికలతో సగానికి సగం తగ్గింపులలో బాండ్ల రూపానికొచ్చింది. డ్వాక్రా రుణమాఫీలు ప్రస్తుతానికి వడ్డీ చెల్లింపుల దగ్గర ఆగింది. నిరుద్యోగ భృతి, ఉచిత బియ్యం ఊసు ఎత్తడం లేదు. బి.సి.లకు, కాపులకు, ఇతర కులాలకు చేసిన వాగ్దానాలు నిర్దిష్టరూపం ధరించలేదు. పెన్షన్లు పెంచినా పెన్షన్లదారులు తగ్గిపోయారు. వాగ్దానాలు అమలు చేశామని ప్రగల్భాలు మాని ప్రభుత్వం ప్రతి దానికీ సంజాయిషీ చెప్పుకునే స్థితిలో పడింది. అందరి మద్దత్తు కోసం విసిరిన తాయిలాలు ఒక పక్క ఆర్థిక వ్యవస్థను కుంగదీస్తే, మరోపక్క అసంఖ్యాకులలో అసంతృప్తిని మిగిల్చింది. అందుకే చంద్రబాబు 100 రోజుల పాలన జరుపుకోలేని స్థితిలో పడ్డారు.

## గ్రౌండ్ గేమ్ ఆడలేక మైండ్‌గేమ్

ఒక పక్క లోటు బడ్జెట్ - మరో పక్క వాగ్దానాలను సంపూర్తిగా అమలు చేయని స్థితి నుండి ప్రజలను పక్కదారిన పట్టించడానికి గ్రౌండ్‌గేమ్ ఆడలేక మైండ్‌గేమ్-కు ఆయన తెరతీశారు.

ముందుగా ప్రపంచలో ఎక్కడా లేని రాజధాని నిర్మాణం పేరుతో మంత్రుల కమిటీలు, దేశ విదేశ రాజధానుల పర్యటనలు, లక్షలకోట్లు, ఎకరాల భూసేకరణ గల నినాదాలను ముందుకు తెచ్చారు. పిల్లి పిల్లల్ని తిప్పినట్టు రోజుకో ప్రాంతంలో రాజధాని అంటూ ప్రకటనలు చేసి రియల్ ఎస్టేట్ మాఫియా చేతుల్లో పావుగా వ్యవహరించి లక్షలాది సామాన్యుల సొమ్ముతో చెలగాట మాడించారు. మూడు నెలలలో ప్రభుత్వ కార్యాలయాల తరలింపు అంటూ అక్కడ ఖాళీ భవనం ఇక్కడో ఖాళీ భవనం చూపించి రియల్టర్ల మాఫియాను మరింత పెంచి పోషించారు.

ఇక జిల్లాలకు అభివృద్ధి తోరణాలంటూ తక్షణ ప్రాధాన్యత లేని అంశాలను తెరమీదకి తెచ్చారు. జిల్లాకో ఎయిర్‌పోర్టు, తీర ప్రాంతంలో 14 పోర్టులు, పారిశ్రామిక వాడలు, కారిడార్లు, మెగాసిటీలు, మెట్రోలు, బులెట్ ట్రైన్ల మోత మోగించారు. మింగ మెతుకు లేదు కాని మీసాలకు సంపెంగ నూనె సామెతను తలదన్నేలా ప్రకటనలు చేస్తున్నారు.

పారిశ్రామికాభివృద్ధికి కనీస అవసరాలైన రోడ్లు, నీళ్లు, ప్రయాణ సౌకర్యాలు; పుష్కలంగా విద్యుత్ అందించే విధంగా ఈ రంగాల మీద, ప్రత్యేకించి రాయలసీమలో మౌలిక సదుపాయాల మీద రవ్వంత దృష్టి గాని, తగిన కేటాయింపులు గాని చేయలేని ప్రభుత్వం ఇలాంటి ప్రగల్భాలను ప్రకటిస్తున్నది. ఈ మైండ్‌గేమ్ కొంతకాలం ప్రజల్ని మభ్యపెడుతుంది. కాని వాళ్ల నిత్యజీవితం నిరంతరం కలలతోనే సాగదు. కలలు కల్లలుకాగానే చంద్రబాబు పాలనలోని డొల్లతనం బైటపడుతుంది.

## కొత్త ముఖ్యమంత్రి - పాత నడక

గతంలో ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు అవే

కార్యక్రమాలు నినాదాలతో ఇప్పుడు తిరిగి దర్శనం ఇస్తున్నారు. దీనికి తోడు ఇప్పుడు అదనంగా తన వారసుణ్ని కూడా తెరపైకి తెస్తున్నారు.

పంచాయితీలు, మున్సిపాలిటీల సాధికారతను, తలసరి నిధుల కేటాయింపులను పక్కనపెట్టి తిరిగి జన్మభూమిని తలకెత్తుకుని తన ప్రచారం చుట్టూ కేంద్రీకృత పాలన మొదలుపెట్టారు.

వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమలు, తయారీ రంగం మీద దృష్టి పెట్టకుండా హైటెక్ సిటీలు, ఐ.టి.హబ్‌ల చుట్టూ తిరుగుతున్నారు.

ప్రస్తుత వ్యవస్థల్ని సంస్కరించి మంచి ప్రమాణాల విద్య. వైద్యం, అందరికీ అందించే ఆలోచన చెయ్యడం లేదు.

ఇలా నేల విడిచి సాము చేసేవారు తాము తీసుకున్న గోతిలో తామే పడతారు. ఇదే కొనసాగితే 2004లో జరిగిందే 2019లోను పునరావృతం అవుతుంది.

## అవకాశాలున్నా అడుగులు లేవు

రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌ను పలు రంగాలలో ఆదుకోడానికి, పలు సంస్థలు నెలకొల్పడానికి, పలు రాయితీలు పొందడానికి అవకాశాలను కల్పించింది. ఇదంతా తన ప్రతిభగా చంద్రబాబు ప్రకటించుకుంటున్నారు. నిజానికి విభజన తర్వాత రాష్ట్రానికి కలిగే ఆర్థిక పరమైన ఉన్నత విద్య, ప్రత్యేక వైద్య సదుపాయల పరమైన రాయలసీమ, ఉత్తరాంధ్రల ప్రాంతీయపరమైన ఇబ్బందులు పైన, వాటి పరిష్కారాల పైనా గణాంకాలతో బైటపెట్టింది డా॥ జయప్రకాష్ నారాయణ్. ఈ అంశాలను అటు కేంద్ర ప్రభుత్వంతో ఇటు ప్రధాన ప్రతిపక్షంతో సంప్రదించి, వారిని ఒప్పించింది లోక్‌సత్తా పార్టీ.

తెలుగుదేశం, వై.కా.పా లు సమైక్యతా రాగాన్ని చివరి వరకు ఆలపించడం తప్ప విభజన అనంతర సమస్యల కోసం చేసింది ఏమీ లేదు. ఆనాడు జే.పి. ప్రతిపాదించిన అంశాలే ఇప్పుడు ఆర్థిక లోటు భర్తీకి ప్రముఖ విద్యా, వైద్యం తదితర సంస్థల ఏర్పాటుకు, ప్రత్యేక ప్రతిపత్తికి, ప్రత్యేక ప్యాకేజీలకు పారిశ్రామిక క్యారిడార్లకు ప్రాతిపదిక అయింది. ఈ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోగల స్థితిలో లేదు.

ప్రభుత్వ ఆస్తులను అమ్మి కొత్తగా వస్తున్న అవకాశాలకు పెట్టుబడులుగా పెట్టడానికి బదులు ఎన్నికల వాగ్దానాల తాయిలాలకు వినియోగించాలని తలపెట్టింది.

## ఆచరణ లేని ఆర్భాటాలు

ఎన్నికల్లో అవినీతి అంతుచూస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి ఎన్నికల తర్వాత దాని ప్రస్తావన చెయ్యడం లేదు. కనీసం కేంద్రంలో లోక్‌పాల్ తరహాలోనైనా రాష్ట్రంలో కొత్త లోకాయుక్త చట్టం తెచ్చి అవినీతిపరుల భరతం పట్టే వ్యవస్థాగత ఏర్పాట్లు గురించి మాట్లాడడం లేదు.

పట్టణ, గ్రామీణ, పేద, మహిళల జీవితాలతో చెలగాటమాడుతున్న మద్యం మహమ్మారిని కఠినంగా నియంత్రించకపోగా పాత మద్యం పాలసీనే తన ప్రభుత్వం సంపాదన మార్గం చేసుకుంది. గ్రామాలలో బెల్టుషాపుల తొలగింపు కాగితం మీద సంతకంగానే మిగిలిపోయింది. గ్రామాలలో మద్యం అమ్మకాలు యధావిధిగా సాగిపోతున్నాయి.

ఇలా చంద్రబాబు పాలన నిర్దిష్టమైన ఆచరణయోగ్యమైన అభివృద్ధి ప్రణాళిక లేకుండా, పనిచేయని వ్యవస్థలతో అనిశ్చిత పాలనలో సాగుతున్నది. ప్రజల ఆకాంక్షలకు దూరంగా వుండే ప్రభుత్వాలు ప్రజల విశ్వాసానికి త్వరలోనే దూరం అవుతాయి. చంద్రబాబు పాలన ఆ దిశగానే నడుస్తున్నది.

## ప్రతిపక్షంగా నైతికతను కోల్పోయిన వై.కా.పా

వారసత్వ అధికారం కోసం, కుటుంబపార్టీగా వై.కా.పా. ఏర్పడింది. ఉప ఎన్నికలలో సాధించిన విజయాలతో ఈ పార్టీ అధికారం లోకి వస్తుందని భావించిన ఇతర పార్టీల నేతలు అధికారం కోసం ఆరాటపడుతున్న కొత్తవారు ఈ పార్టీలో చేరారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆ పార్టీ డీలా పడింది. అధికారం కోసమే వచ్చిన వాళ్లు కావడంతో గెలిచిన మరునాటి నుండే అధికార పక్షానికి ఫిరాయింపులు ప్రారంభమయ్యాయి. అత్యధికులు బేరసారాల్లో వున్నారు. ఎన్నికైన శాసనసభ్యులలో కొద్దిమంది తప్ప మిగిలిన వారు ప్రతిపక్ష పాత్ర పోషించడానికి కంటే అధికారపక్షంతో అంటకాగడానికే సిద్ధపడుతున్నారు.

ఇక ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పార్టీలో మొదటి ద్వితీయ స్థానాలలో వున్నారు. వారే తీవ్రమైన అవినీతి ఆరోపణల కేసుల్లోనూ ప్రథమ, ద్వితీయ ముద్దాయిలుగానే వున్నారు. ఎప్పుడు ఏ కేసులో ఎవరికి శిక్షపడుతుందోనన్న భయాందోళనలు ఆ పార్టీశ్రేణులలో నెలకొన్నాయి. ఈ కేసుల వివరాలు ప్రజలలో ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇలా ఈ పార్టీ నైతికత ప్రశ్నార్థకం కావడంతో అది విశ్వసనీయమైన ప్రతిపక్ష పాత్ర పోషించగల స్థితిలో లేదు.

ఆ పార్టీ భవిష్యత్తు మొత్తంమీద అయోమయంలో పడింది.



## కోలుకోలేని కాంగ్రెస్

రాష్ట్ర విభజన తర్వాత అప్పటి వరకు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే కుప్పకూలింది. చాలామంది నాయకులు ఇతర పార్టీలలో చేరారు. ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క సీటు గెలవకపోగా అత్యధిక స్థానాలలో డిపాజిట్లు కోల్పోయింది.

జాతీయ స్థాయిలో, వివిధ రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో పరాజయం పాలు కావడంతో ఆ పార్టీ తిరిగి కోలుకునే అవకాశాలు అంతగా కనిపించడం లేదు.

## తె.దే.పా. మిత్రపక్షంగా బి.జె.పి

తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుని బి.జె.పి నాలుగు అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలను తెచ్చుకుంది. తె.దే.పా పొత్తులో వున్న బి.జె.పి.కి గల సొంత బలాబలాలను ఇప్పటికిప్పుడే అంచనా వేయడం ఉచితంగా వుండదు.

## పరిమిత శక్తిగా వామపక్షాలు

వామపక్షాలు కొన్ని ప్రజా కార్యకలాపాలు సాగిస్తూ రాష్ట్రంలో ఒక పరిమిత శక్తిగా కొనసాగుతున్నాయి.

## కొత్త ప్రత్యామ్నాయానికి అవకాశాలు - లోక్‌సత్తా పార్టీ

రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్షాలుగా వున్న వై.కా.పా. కాంగ్రెస్ పార్టీలు ఒకే తానులో ముక్కలు మాత్రమే. అందుకే ఒక పార్టీ నుండి మరొక పార్టీకి మారడం ఈ పార్టీలలో సర్వసాధారణమైంది. ఇప్పుడు ఈ పార్టీలన్నీ వలసపక్షుల సంకర పార్టీలుగానే వున్నాయి. కేవలం అధికారమే లక్ష్యంగా ఈ పార్టీలు పనిచేస్తున్నాయి. ఎన్నికల్లో డబ్బు, మద్యం వెదజల్లడం – ప్రజలకు అనుచిత ఉచితాలు ప్రకటించడం – కుల సమీకరణలను వినియోగించుకోవడం, అధికారాన్ని స్వప్రయోజనాలకు వినియోగించుకోవడం, వారసత్వ రాజకీయాలను నెరపడం అందరికీ తరతమ భేదాలలో ముఖ్య లక్షణాలు వున్నాయి.

అందుచేత ఈ పార్టీలలో ఏదీ ఒకదానికొకటి ప్రత్యామ్నాయం కాదు. కేవలం అధికారం కోసం పోటీ పడే పార్టీలే తప్ప అవినీతిరహితమైన సుపరిపాలన అందించేవిగాని, ప్రజలు నివసించే చోట మౌలిక వసతుల కోసం ఇంటి ముందు ప్రభుత్వం – కంటి ముందు పాలన అందించేవిగాని, మంచి ప్రమాణాల విద్య, వైద్య సేవలు, ఉపాధి ద్వారా స్వాతంత్ర్య జీవనాన్ని అందించే పార్టీలు కావు.

ఇప్పుడు రాష్ట్రంలో నూతన రాజకీయం పునాదిగా కొత్త ప్రత్యామ్నాయానికి మెరుగైన అవకాశాలున్నాయి. అలాంటి ప్రత్యామ్నాయ విధానాలు గల లోక్‌సత్తా పార్టీ ప్రజలు ముందు ఈ కొత్త ప్రత్యామ్నాయాన్ని వుంచాలి. లోక్‌సత్తాకు ప్రస్తుతం వున్న శక్తి పరిమితమైందే దాని సంస్థాగతవిస్తరణ, కార్యకలాపాలు కూడా పరిమితంగానే వున్నమాట వాస్తవం.

కాని లోక్‌సత్తా పార్టీకి వున్న నూతన రాజకీయ విధానాలకు గల శక్తి మాత్రం అపారమైంది. ప్రతిపక్ష పార్టీలు తాము పోషించలేని స్థితిని లోక్‌సత్తా పార్టీ తన బలంగా మార్చుకోవాలి.

లోక్‌సత్తా పార్టీని రాష్ట్ర రాజకీయాన్ని మార్చే రాజకీయ ఉద్యమంగా నిర్వహించాలి. డబ్బు, మద్యం, కులం, తాయిలాలకు అతీతంగా ప్రజల్ని ఆలోచింపజేసే రాజకీయ ఉద్యమాలకి శ్రీకారం చుట్టాలి.

అవినీతి రహిత పాలన, పేదలకు తాయిలాలకు బదులు స్వతంత్ర జీవనాన్ని ఇచ్చే ఆర్థిక విధానాలు కఠిన మద్యనియంత్రణతో పేదల కుటుంబాలకు భరోసా, లాభసాటి వ్యవసాయం గ్రామాలు, పట్టణాలలో ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం వుండేలా స్థానిక ప్రభుత్వాలు నినాదాలుగా ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమాన్ని సాగించాలని ఈ మహాసభ నిర్ణయించింది. ■

# రాజకీయ ఉద్యమంగా లోక్‌సత్తా పార్టీ

- ధన రాజకీయాన్ని జన రాజకీయం చెయ్యాలి
- ప్రజా ఉద్యమాల బాట పట్టాలి
- కొత్త రాజకీయ నేపథ్యాన్ని సృష్టించాలి
- లోక్‌సత్తా పార్టీకి విజయాలు సాధించాలి

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో రానురాను ధన రాజకీయం పెచ్చరిల్లుతున్నది. సంప్రదాయ పార్టీలన్నింటికీ కోట్లు గుమ్మరించే వాళ్లే అభ్యర్థులవుతున్నారు. కోట్ల రూపాయలతో ఓట్ల కొనుగోళ్లు, మద్యం పంపకాలు, కుల సమీకరణలు, ప్రత్యక్షంగా లబ్ధిచేకూరే తాయిలాల వాగ్దానాలు ఎన్నికల్లో గెలుపు సాధనాలయ్యాయి.

పంచాయితీ నుండి పార్లమెంటు ఎన్నికల వరకూ నడమంత్రపు సిరిమంతులదే రాజకీయం అయింది. ప్రజలు కేవలం ఓటర్లుగా, లబ్ధిదారులుగా ఈ రాజకీయం మార్చేసింది. ఎన్నికల తర్వాత అవినీతి రాజ్యమేలుతున్నది. అభివృద్ధి, ఎదిగే అవకాశాలు మృగ్యం అవుతున్నాయి.

ఈ పరిస్థితులలో లోక్‌సత్తా పార్టీ జన రాజకీయం అవసరం మరింత పెరిగింది. ఈ ధన రాజకీయానికి మంచి రాజకీయమే విరుగుడు తప్ప మరో మార్గం లేదు. గత రెండు ఎన్నికల్లోనూ లోక్‌సత్తా పార్టీ ఎజెండాకి, విధానాలకి ప్రజలు ఆదరణ చూపిస్తున్నారు. కాని అవి ఓట్లుగా మారడం లేదు. మనకి విజయాలు చేకూరడం లేదు.

దీనికి ప్రజలను నిందించడం వల్ల ప్రయోజనం వుండదు. మన మాటలు ఉద్యమరూపం ధరించకుండా, ప్రజలు భాగస్వాములు కాకుండా వున్నంతకాలం ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఈ ధన రాజకీయాన్ని ఓడించే కొత్త దారి వెతకాలి. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర స్థాయిలో, ప్రాంతీయ స్థాయిలో రోజుల తరబడి లోతైన ఆలోచనలతో మేధోమథనం సాగించింది. లోక్‌సత్తా పార్టీ ప్రజా ఉద్యమాలబాట పట్టాలని స్థిరమైన దీర్ఘకాలిక రాజకీయ ఉ



ద్యమం ద్వారా కొత్త నేపథ్యాన్ని సృష్టించి విజయాలు సాధించాలని భావించింది.

### 1. ప్రజల తీర్పుల వెనక రాజకీయ నేపథ్యం

ఎన్నికల్లో ప్రజలు అన్ని పార్టీల దగ్గర డబ్బులు తీసుకుంటున్నారు. మద్యం అందుకుంటున్నారు. తాయిలాల పై చర్చించుకుంటున్నారు. కాని ఓటు వేసేటప్పుడు మెజారిటీ ప్రజలు ఆనాటి రాజకీయ నేపథ్యంలో ఎవరికి అధికారం ఇవ్వాలన్న విచక్షణ చూపిస్తున్నారు. ఉన్న గుడ్డివాళ్లలో మెల్లను ఎంచుకుంటున్నారు. అంటే అత్యధిక ప్రజల్ని రాజకీయ నేపథ్యం ప్రభావితం చేస్తున్నదన్న అంశాన్ని మనం గుర్తించాలి.

### 2. ప్రత్యేక రాజకీయ నేపథ్యంలో ప్రజల స్పందన

దేశంలో, రాష్ట్రంలో ప్రత్యేక రాజకీయ నేపథ్యం ఏర్పడినప్పుడు లేదా సృష్టించబడినప్పుడు ఇదే ప్రజలు వేరుగా స్పందిస్తున్నారు. డబ్బు, మద్యం, కులం, అభ్యర్థి బలాబలాలతో నిమిత్తం లేకుండా మార్పుకు ఓటేస్తున్నారు. లోక్‌నాయక్ జె.పి. ఉద్యమం – ఎమర్జెన్సీ అలాంటి ప్రత్యేక నేపథ్యంలో ప్రజలు స్పందించిన తీరు దీనికి అద్దం పడుతుంది.

ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ సృష్టించిన నేపథ్యం రెండు బలీయమైన పార్టీలున్నప్పటికీ ప్రజలు మార్పుకోసం ఓటువేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం రాజకీయంగా సన్యసించిన యన్.టి. రామారావుని తిరిగి గెలిపించింది.

ఒక ప్రత్యేక రాజకీయ నేపథ్యాన్ని సృష్టించగలిగితే బలహీనులే బలవంతులవుతారు. డబ్బు, మద్యం, తాయిలాలకు అతీతంగా ఇదే ప్రజలు ఓట్లు వర్షం కురిపించి గెలిపిస్తారు.

3. ఇలాంటి ప్రత్యేక రాజకీయ నేపథ్యాన్ని సృష్టించగల ప్రజా ఉద్యమాలబాటను లోక్‌సత్తా పార్టీ చేపట్టాలి. జనజీవనం మారిపోతుందన్న నమ్మకం కలిగించే నిర్దిష్టమైన సమస్యలు – స్పష్టమైన నినాదాలు ప్రజలలోకి చొచ్చుకుపోయే నిరంతర కార్యక్రమాల రూపంలో ఈ దీర్ఘకాలిక ఉద్యమాలు సాగాలి. రోజుకో చిల్లర సమస్య తీసుకుని వారానికో ఆందోళన చేసి వదిలేస్తుంటే తాత్కాలికంగా పత్రికలలో వార్తలకు పనికొస్తుందే తప్ప కొత్త రాజకీయ నేపథ్యాన్ని సృష్టించడం జరగదు.

4. మేధోమధనంలో దీర్ఘకాలిక ఉద్యమం ద్వారా కొత్త రాజకీయ నేపథ్యాన్ని సృష్టించడానికి ప్రధానంగా రెండు సమస్యల్ని ఎంచుకుని దాని చుట్టూ ఇతర సమస్యల్ని జోడించాలని భావించడం జరిగింది. అవినీతిరహిత పాలన, కఠిన మద్యనియంత్రణ చుట్టూ పట్టణాలలో, గ్రామాలలో ప్రజా ఉద్యమాలను సాగించాలి.

మొదటి దశలో ఈ సమస్యలకు కారణాలు– పరిష్కారాల మీద అత్యధికులలో ఏకాభిప్రాయం సాధించే ప్రచార ఉద్యమరూపంలో సాగుతుంది. దీని నుండి ఏకాభిప్రాయం గల డిమాండ్ల రూపకల్పన జరగాలి.

రెండవదశలో ఈ డిమాండ్ల సాధనకు ఉద్యమ రూపంలో కార్యకలాపాలు సాగించాలి.

మూడవ దశలో ఈ డిమాండ్లను నెరవేర్చేకునే రాజకీయ ఉద్యమంగా కార్యకలాపాలు సాగించడం, కొత్త రాజకీయ నేపథ్యానికి మార్గం సుగమం చెయ్యడం. ఇది నిరంతరాయంగా సాగించాల్సిన ప్రజా కార్యక్రమం స్థానికంగా వివిధ తరగతులు ప్రజల సమస్యలను కూడా మనం పట్టించుకోవాలి. ఈ సమస్యలను ఈ నిరంతర ఉద్యమానికి జత చేసే నేర్పును ప్రదర్శించాలి.

ఈ దారి కొత్తది, కష్టతరమైంది. కాని ఇంతకంటే మరో మార్గం లేదు. ముందుగా మనం గది గోడల నుండి జనంలో పడాలి. జనం భాష అలవర్చుకోవాలి. ప్రజల్ని ఉత్తేజపర్చాలి. ఈవెంట్ మేనేజిమెంట్‌కీ, మూవ్‌మెంట్‌కి వున్న తేడాను మనం జీర్ణం చేసుకోవాలి. ప్రజా ఉద్యమం రావాలన్నా, విజయాలు సాధించాలన్నా పేద, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు కదలాలి. విద్యార్థులు, యువతనీ భాగస్వాముల్ని చెయ్యాలి.

ఇందులో కళాబృందాలకు ప్రత్యేక ప్రాధాన్యత వుంది. గ్రామాలను, పట్టణాలను హోరెత్తించే ప్రచారానికి ప్రజలలో భావోద్వేగాన్ని పెంచడానికి కళారూపాలే ప్రధాన సాధనాలవుతాయి.

డిసెంబరు 9–అవినీతి వ్యతిరేకదినంతో ఉద్యమబాటకు శ్రీకారం చుడదాం 2019లో విజయకేతనం ఎగరేద్దాం. ■

# సంస్థాగత అంశాలపై తీర్మానం

లోక్‌సత్తా పార్టీని ఒక రాజకీయ ఉద్యమపార్టీగా, ఒక ప్రత్యేక తరహా పార్టీగా తీర్చిదిద్దడానికి తగిన ఏర్పాట్లు మనం చేసుకోవాలి.

**1. నెలవారీ వర్కింగ్ కమిటీ సమావేశాలు**

- ప్రతినెల 2వ తేదీన జిల్లా వర్కింగ్ కమిటీ సమావేశాలు, ప్రతి నెల 5వ తేదీన రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశాలు విధిగా జరపాలి.
- ప్రతినెల 10వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ పార్టీల సమావేశాలు జరపాలి.
- నియోజకవర్గ కమిటీల సమావేశాల తేదీలను ఆయా జిల్లా కమిటీలు నిర్ణయించుకోవాలి.

**2. ఖాళీల భర్తీ**

జిల్లా అధ్యక్షులకు ఏర్పడిన ఖాళీలను జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి ఎంపిక చేసుకోవాలి. ఇతర ఆఫీసు బేరర్ల ఖాళీలను ఆయా జిల్లా వర్కింగ్ కమిటీలు కో-ఆప్షన్ చేసుకోవాలి.

నియోజకవర్గస్థాయి ఖాళీలకు ఇదే పద్ధతి వర్తిస్తుంది.

ఈ ఖాళీలన్నింటినీ నవంబరు 30లోగా పూరించుకోవాలి

**3. సమావేశాలకు హాజరు**

వరుసగా 3 సమావేశాలకు హాజరు కాని సభ్యులకు ముందుగా తెలియపర్చి, సహేతుకమైన కారణాలు లేకపోతే వారిని ఆయా కమిటీల నుండి తగ్గించి ఆ స్థానంలో కొత్త వారిని కో-ఆప్ట్ చేసుకోవాలి.

**4. జంట పదవులు**

జంట పదవులలో వున్న వారు ఏదో ఒక పదవిని ఎంచుకోవాలి. నవంబరు 30 లోగా ఇలా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసుకోవాలి.

**5. సంస్థాగత ఎన్నికలు**

- 2015 ఏప్రిల్ నాటికి సంస్థాగత ఎన్నికలు జరిగి 2 సంవత్సరాలు కావస్తున్నది. అప్పటికి తిరిగి ఎన్నికలు పూర్తి చేసుకోవాలి.



- నవంబరు 1 నుండి పార్టీ సభ్యులందరూ కొత్తగా సభ్యులుగా తమ సభ్యత్వాలను పునరుద్ధరించుకోవాలి. జనవరి 31తో సభ్యత్వాలు చేర్పించే గడువు ముగుస్తుంది. ఈ కొత్త సభ్యులు మాత్రమే ఓటర్లుగా వుంటారు.
- ఫిబ్రవరి 20 తేదీకి సభ్యత్వ జాబితాల ముసాయిదా ప్రకటన చెయ్యాలి. మార్చి 15 తేదీలోగా తుది జాబితా ప్రకటన చెయ్యాలి.
- డిసెంబరు నెలాఖరులోగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ 2015 ఎన్నికల నియమావళిని ప్రకటించాలి. సభ్యత్వాన్ని బట్టి దామాషా పద్ధతిలో ఏర్పడే ఎలక్టొరల్ కాలేజీల ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతాయి.

  స్వతంత్ర ఎన్నికల అధారిటీ ప్రకటించిన షెడ్యూలు ప్రకారం నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర ఎన్నికలు జరుగుతాయి.
- పార్టీ సభ్యులు ఎన్నుకున్న వర్కింగ్ కమిటీలు ఆయా




స్థాయి అంశాలపై నిర్ణయాధికారం కలిగివుంటాయి. దీనికి అనుబంధంగా ఏర్పాటు చేసుకునే వివిధ సబ్-కమిటీలలో ఎన్నిక కాలేని వారికి ప్రత్యేక నైపుణ్యాలు గల సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించుకుని వారి సేవలు వినియోగించుకునే ఏర్పాట్లు చేసుకోవాలి.

6. రాష్ట్రంలో పార్టీ విధులలో వికేంద్రీకరణ గతంలోనే మనం తీర్మానించుకున్న విధంగా అసెంబ్లీ నియోజకవర్గం ప్రాథమిక యూనిట్‌గా వున్నందున దాని పరిధిలో గల పంచాయితీ, మండలం, మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను నిర్ణయించే తుది అధికారం కలిగివుంటాయి.

జిల్లా పరిషత్ అభ్యర్థులు ఒకటికి మించి నియోజక వర్గాలున్న మున్సిపల్ కార్పొరేషన్ అభ్యర్థుల ఎంపికలో తుది నిర్ణయం జిల్లా పార్టీల పరిధిలో వుంటుంది.

రాష్ట్ర శాసనసభకు అభ్యర్థుల ఎంపికలో తుది నిర్ణయం రాష్ట్ర పార్టీ వర్కింగ్ కమిటీ పరిధిలో వుంటుంది.

### 7. క్రమశిక్షణా సంఘం పరిధి

మనం గతంలో నిర్ణయించుకున్న విధంగా రాష్ట్ర, జిల్లా క్రమశిక్షణా సంఘాలు వాటి పరిధిలో ఫిర్యాదులను విచారించి క్రమశిక్షణా చర్యలను సిఫారసు చేస్తుంది. ఆయా వర్కింగ్ కమిటీలు వాటిని అమలు చేస్తాయి.

### 8. పార్టీకి ఆర్థిక వనరులు

లోక్‌సత్తా పార్టీని అన్ని స్థాయిలలోనూ స్వయంపోషకం చెయ్యాలి. పార్టీ సభ్యుల నుండి, అభిమానుల నుండి, ఇతర దాతల నుండి విరాళాలు సేకరించి పార్టీకి, అవసరమైన వనరులను సమీకరించుకోవాలి. అన్ని స్థాయిలలో జమాఖర్చులను క్రమబద్ధం చెయ్యాలి.

### 9. కళాబృందాలు

జిల్లా స్థాయిలో కనీసం ఒక కళాబృందాన్ని ఏర్పాటు చేసుకోవాలి.

ఈ బృందాలకు రాష్ట్రకేంద్రం శిక్షణ ఏర్పాటు చేస్తుంది.

### 10. శిక్షణా తరగతులు

అన్ని స్థాయిలలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సభ్యులకు విధిగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. ఇది ఒక నిరంతర ప్రక్రియగా సాగించాలి.

### 11. లోక్‌సత్తా టైమ్స్

లోక్‌సత్తా టైమ్స్‌ను స్వయంపోషకం చెయ్యాలి. ప్రతినియోజకవర్గంలో కనీసం 100 మంది చందాదారులను చేర్పించాలి. అడ్వర్‌టైజ్‌మెంటు ప్రకటనల ద్వారా పత్రికను స్వయంపోషకం చెయ్యాలి.

**ఇలా సంస్థాగతంగా పార్టీ పనితీరును మెరుగుపరచడం, సభ్యులచే ఎన్నికైన నాయకత్వాలను ఏర్పాటు చెయ్యడం, ఆర్థికంగా స్వయంపోషకం చెయ్యడం, ప్రధాన లక్ష్యాలుగా పార్టీని బలోపేతం చెయ్యాలి.** ■

*With Best Compliments*

# SREE SAVITHRI NURSING HOME

*Hosp : 223378 / 224822 Resi: 224639*

*TANUKU - 534 211., West Godavari Dist., (AP)*

**Dr. Tatini Rama Brahmam,**

M.B.B.S., M.S., F.I.C.S., FAIS

God is present in every Jiva;
There is no other god Besides that
"Who Serves Jiva
Serves God Indeed



# డిసెంబరు 9 - అవినీతి పై సమరశంఖం పూరించండి

గత 10 సంవత్సరాలలో అవినీతిలో మన రాష్ట్రం అగ్రశ్రేణికి చేరింది. రాజకీయరంగంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రకృతి వనరుల్ని, సహజ సంపదల్ని దోచుకున్నారు. ప్రభుత్వ పథకాలను అడ్డం పెట్టుకుని కిందిస్థాయిలో అవినీతి జరిగితే బడా ప్రాజెక్టుల కాంట్రాక్టులలో భారీ అవినీతి సాగింది. ప్రస్తుత ప్రతిపక్ష నేత కొందరు సీనియర్ అధికారులు, ప్రముఖ వ్యాపారవేత్తలు అవినీతి ఆరోపణలతో సంవత్సరాల తరబడి జైళ్లలో వుండి వచ్చారు.

కోట్లు గుమ్మరించాల్సిన ఎన్నికల వ్యవస్థ వున్నంత వరకు ఏదో రూపంలో రాజకీయ అవినీతి వుంటుంది. అన్ని ప్రభుత్వశాఖలు అవినీతిలో వుంటున్నాయి. అవినీతిని అంతం చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఆ ఊసు ఎత్తడం లేదు. మొత్తం మీద రకరకాల రూపాలలో వున్న అవినీతి రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారింది. పేదల జీవితాలలో చీకటి కొనసాగడానికి కారణం అయింది. రాష్ట్రంలో అన్ని స్థాయిలలో అవినీతిని అంతం చెయ్యడానికి తక్షణం వ్యవస్థాగత ఏర్పాట్లు చెయ్యాలని ఈ మహాసభ డిమాండ్ చేస్తున్నది.

అవినీతిపరుల భరతం పట్టే కొత్త లోకాయుక్త చట్టాన్ని, అందులో భాగంగా జిల్లాలో అంబుడ్స్‌మన్ వ్యవస్థని తేవాలి.

ముఖ్యమంత్రి మొదలు గ్రామ కార్యదర్శి వరకు రాజకీయ పాలనారంగంలో వున్న పబ్లిక్ సర్వెంట్లందరిమీద విచారణ జరిపే అధికారం, స్వతంత్ర ప్రతిపత్తి గల దర్యాప్తు వ్యవస్థ, ప్రాసిక్యూషన్ వ్యవస్థ ఆస్తుల జప్తు, సత్వర శిక్షలు పడేలా ఈ లోకాయుక్త చట్టాన్ని రూపొందించాలి.

ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలు హక్కుగా సేవలు పొందడానికి సిటిజన్స్ ఛార్టర్ల చట్టం తేవాలి.

అవినీతిని అంతం చేసే వ్యవస్థల కోసం నిరంతరాయంగా సాగించే ఈ ఉద్యమానికి డిసెంబరు 9న సమరశంఖం పూరించాల్సిందిగా ఈ మహాసభ పిలుపునిస్తున్నది.

---

# కఠిన మద్య నియంత్రణను అమలుజరపాలి

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా మద్యం పాలసీ మాత్రం మారడం లేదు. చంద్రబాబు ప్రభుత్వం కూడా ప్రభుత్వానికి ఆదాయమార్గంగా పాత మద్యం పాలసీనే కొనసాగిస్తున్నారు. బెల్టుషాపులను రద్దు చేస్తూ తొలిసంతకం చేసి మహిళ జీవితాలలో వెలుగులు నింపుతానన్న ముఖ్యమంత్రి ఇప్పుడు లైసెన్సు షాపులకు అనుబంధం షాపులు అనుమతిస్తానని ప్రకటించడం కంటే దగా మరొకటి వుండదు.

- తక్షణమే అనుబంధ షాపుల ఏర్పాటుకు ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి.
- గ్రామాలలో మద్యం అమ్మకాలు లేకుండా బెల్టుషాపుల రద్దును అమలు చెయ్యాలి. ఈ అమ్మకాలను కట్టడి చెయ్యడానికి పంచాయితీలకు, మహిళా సంఘాలకు పూర్తి అధికారాలను ఇవ్వాలి.
- రహదారుల వెంట వున్న మద్యం షాపులను తక్షణం తొలగించాలి.
- మద్యం రిటైల్ వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి. పరిమిత షాపులతో, పరిమితవేళల్లో మద్యం అమ్మకాల తగ్గింపునకు చర్యలు తీసుకోవాలి.
- మద్యం బాధిత కుటుంబాలకు ప్రత్యేక పెన్షన్, పిల్లలకు హాస్టల్ చదువు, మద్యం బానిసలకు ఉచిత వైద్యం వంటి సౌకర్యాలు కల్పించే 'భరోసా' పథకాన్ని ప్రకటించాలని ఈ మహాసభ డిమాండ్ చేస్తున్నది.

### స్థానిక ప్రభుత్వాల సాధికారత అవినీతి లేని పాలన ద్వారానే

# స్వచ్ఛ భారత్ - జన్మభూముల సాకారం

ప్రధాని స్వచ్ఛ భారత్, అదనంగా ముఖ్యమంత్రి జన్మభూమి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యానికి స్ఫూర్తినిస్తాయి. ఈ స్ఫూర్తి కొనసాగాలన్నా, నిజమైన శాశ్వత ఫలితాలు సాధించాలన్నా పంచాయితీలను, మున్సిపాలిటీలను స్థానిక ప్రభుత్వాలుగా తీర్చిదిద్దాలి. స్థానిక ప్రభుత్వాల నిరంతర కృషి లేకుండా ఆశించిన ఫలితాలు రావు. పట్టణాలలో ప్రజల భాగస్వామ్యంతో ప్రతి వార్డుకీ ప్రజా కమిటీలను ఏర్పాటు చెయ్యడం, పంచాయితీలకు, పట్టణ వార్డు కమిటీలకు నేరుగా తలసరి 1000 గ్రాంటు అందించడం ద్వారా చెత్త తొలగింపు, రోడ్లు, డ్రైనుల పరిశుభ్రత సాధ్యపడుతుంది. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణాన్ని తప్పనిసరి చెయ్యాలి. బహిరంగ మల విసర్జనను నిషేధించాలి. వీటన్నింటికీ తగిన నిధులు, విధులు సిబ్బంది గల స్థానిక ప్రభుత్వాల సాధికారతను కల్పించాలి.

పంచాయితీ, మున్సిపాలిటీలలో పారిశుధ్య కాంట్రాక్టులలో అవినీతి కొనుగోళ్లలో అవినీతిని అరికట్టడానికి రాష్ట్రాలలో బలమైన లోకాయుక్త, జిల్లాలలో అంబుడ్స్‌మన్ వ్యవస్థలను తక్షణం ఏర్పాటు చెయ్యాలని ఈ మహాసభ డిమాండ్ చేస్తుంది. ఇవి జరగకపోతే స్వచ్ఛ భారత్, జన్మభూమి సాకారం కావు.

---

# అసంఘటిత కార్మికులకు జీవన భద్రత కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ 60, లక్షల కుటుంబాలు అసంఘటిత కార్మిక రంగానికి చెందినవే. మోటారు ట్రాన్స్‌పోర్టు, ఆటో రంగాలలో, భవన నిర్మాణ రంగంలో వివిధ తరగతులు, వివిధ షాపుల్లో సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, వ్యవసాయ కూలీలు, ఇతర చేతివృత్తుల వారు అంతా ఈ రంగానికి చెందినవారే. యస్.టి, యస్.సి, బి.సి తరగతులు, ఇతర కులాలలోని పేదలు అసంఘటిత కార్మికులుగా వున్నారు. కులాల పేరుతో ప్రభుత్వం ప్రకటించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు అత్యధిక సంఖ్యలో ఉన్న ఈ అసంఘటిత కార్మికులకు దక్కడం లేదు. వృత్తి ప్రాతిపదికగా అసంఘటిత కార్మికులకు ప్రత్యేక వెల్‌ఫేర్ బోర్డులను తక్షణమే ప్రకటించాలని ఈ మహాసభ డిమాండ్ చేస్తున్నది. ఈ వెల్ఫేర్ బోర్డుల ద్వారా.....

- ప్రమాద మరణాలకు, సహజ మరణాలకు వర్తించే బీమా పథకం
- 60 ఏళ్లు దాటిన వారికి ప్రత్యేక పెన్షన్
- ఉచిత హెల్త్‌కార్డు
- చదువుకునే పిల్లలకు స్కాలర్‌షిప్‌లు
- స్వంత ఇంటికి ప్రత్యేక పథకం అమలు చెయ్యాలని ఈ మహాసభ కోరుతుంది.

# మహిళా సాధికారతతోనే పరిపూర్ణ ప్రజాస్వామ్యం

మన సమాజంలో పుట్టుకతో వివక్ష అంటే కులవివక్ష, లింగవివక్ష, పేద కుటుంబాలలో పుట్టుక వారి భవిష్యత్తును ఇంకా శాసిస్తున్నది. మహిళా సాధికారతకు ఈ వివక్షే శాపంగా మారింది. పుట్టుకతో వివక్షను తొలగించడమే లక్ష్యంగా ఏర్పడిన లోక్‌సత్తా పార్టీ మహిళా సాధికారతతోనే జనజీవనం ప్రజాస్వామ్యం పరిపూర్ణం అవుతుందని ప్రకటిస్తున్నది.

### మహిళా సాధికారత సాధించాల్సి అంశాలు

- చదువు, ఉపాధి, వివాహం, పిల్లల్ని కనడం వంటి అంశాలలో నిర్ణయాధికారం మహిళలకు వుండాలి.
- సమాజంలో మహిళలపట్ల వున్న చిన్న చూపును తొలగించాలి. ఈ చిన్న చూపువల్లనే ఇంటా బైటా మహిళల పై ఆంక్షలు, భ్రూణహత్యలు, వరకట్నాల పీడ, పరువు హత్యలు, ఆకతాయిల అల్లర్లు, బలవంతపు ప్రేమలు, యాసిడ్ దాడులు, రేప్‌లు వగైరాలు సాగిపోతున్నాయి. వీటన్నింటినీ తొలగించే సామాజిక విప్లవంగా సాధికారత ఉద్యమం సాగాలి.
- పై వివక్షల కారణంగా రాజకీయాలలో మహిళలు కీలక పాత్రధారులు కాలేకపోతున్నారు. సగభాగంగా వున్న మహిళలకు సముచిత స్థానం లేకుండా రాజకీయాలు, ప్రజాస్వామ్యం పరిపూర్ణం కాజాలవు.

### తక్షణ డిమాండ్స్

1. చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వెంటనే కల్పించాలి.
2. మహిళల పై జరిగే అత్యాచారాల కేసుల విచారణకు ప్రతి జిల్లాలో ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చెయ్యాలి.
3. మహిళల భద్రతకు గట్టి ఏర్పాట్లు చెయ్యాలి. నగరాల కూడళ్లలో సి.సి. కెమెరాలు, ఆకతాయిల అల్లర్ల మీద నిఘా యంత్రంగా – ఫిర్యాదుల స్వీకరణకు ఒక ప్రత్యేక ఫోన్‌నెంబరు వంటి ఏర్పాట్లు చెయ్యాలి. రోజువారీ వేధింపుల కేసులన్నింటిపైన ఎక్కడికక్కడ తక్షణ శిక్ష పడేలా స్థానిక న్యాయాలయాలను ప్రతి పట్టణంలో, మండలంలో ఏర్పాటు చెయ్యాలి.
4. భ్రూణహత్యలు, వరకట్న చావులు, పరువు హత్యలు, ఇతర సామాజిక వివక్షల మీద ప్రభుత్వం చొరవ తీసుకుని అదొక నిరంతర ప్రచార కార్యక్రమంగా చేపట్టాలి.

ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలని ఈ మహాసభ డిమాండ్ చేస్తున్నది. మహిళా సాధికారతపై నిరంతర ప్రచారం కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శాఖల పిలుపునిస్తున్నది.

---

# యువతకు నైపుణ్యాలిచ్చి ఉపాధి కల్పించండి

భారతదేశం అలాగే మన రాష్ట్రం యువత ప్రధానంగలవి అయ్యాయి. ప్రపంచంలో చాల దేశాలకు లేని అరుదైన అవకాశం మనకు వచ్చింది. ఈ యువతకు నైపుణ్యాలిచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తే అభివృద్ధిలో మన రాష్ట్రం అగ్రశ్రేణికి ఎదుగుతుంది. లేకపోతే నిరాశా నిస్పృహలతో ఇదే యువత సమాజానికి భారం అవుతుంది.

రాష్ట్రంలో ఇప్పుడు దాదాపు 25 లక్షల మంది తక్కువ చదువు నుండి ఉన్నత విద్య వరకు గల యువత నిరుద్యోగులుగా వున్నారు. ఇపుడు రాష్ట్ర పునర్నిర్మాణంలో విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే తోడ్పాటును ఆధారం చేసుకుని వివిధ రంగాలలో ఎక్కడెక్కడ వున్న ఉపాధి అవకాశాలను మదింపు చేసి దానికి అనుగుణంగా ఈ యువతకు నైపుణ్యాలను ఇచ్చి వినియోగించుకోవాలి.

- యువతకు ఉపాధినిచ్చే నైపుణ్యాల పై చదువుకు తగ్గ శిక్షణకు ఏర్పాట్లు చెయ్యాలి
- శిక్షణ కాలంలో యువతకు నెలకు 2000 రూపాయలు ఉపకార వేతనం ఇవ్వాలి.
- కంపెనీలు, బ్యాంకులు సమన్వయంతో శిక్షణ పొందిన యువతకు ఉపాధి, స్వయం ఉపాధికి ప్రభుత్వం తోడ్పాటునిచ్చే ఏర్పాట్లు చెయ్యాలి.
- అన్ని స్థాయిలలో విద్యా వ్యవస్థను సంస్కరించాలి. చదువుకు తగ్గ ఉపాధి అవకాశాలను ఏదో రూపంలో అందిపుచ్చుకునే ఏర్పాట్లు జరగాలి.
- యువతకి క్రీడ, సాంస్కృతిక రంగాలలో వున్న ఆసక్తికి తగిన ప్రోత్సాహకాలు శిక్షణ ఏర్పాట్లు చెయ్యాలి.

ఈ డిమాండ్ల సాధన కోసం యువతలో ప్రచారం సాగించాలని ఈ మహాసభ తీర్మానించింది.

# వ్యవసాయాన్ని లాభసాటి చెయ్యాలి

రాష్ట్ర ప్రభుత్వాలన్నీ రైతుల ప్రభుత్వాలుగానే ప్రకటించుకుంటున్నాయి. కాని చేతలలో అన్నీ చేతగాని ప్రభుత్వాలుగానే మిగిలాయి. గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేక రైతు బడ్జెట్లు ప్రవేశపెట్టారు. కాని జరిగింది ఏమీ లేదు. రైతుల రుణమాఫీలు, పంట నష్టాలకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సీడీలు అన్నీ పరిమితమైన తాత్కాలిక ఉపశమనాలే గాని వ్యవసాయాన్ని లాభసాటి చేసేవి కావు.

1. రైతుల ఉత్పత్తులను దేశంలో ప్రపంచంలో ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ వుండాలి. దీనిపై వున్న ఆంక్షల్ని వెంటనే తొలగించాలి.
2. మార్కెట్ కమిటీలన్నీ ఎన్నికైన రైతుల చేతుల్లో వుండాలి. వీటిని దేశ, విదేశీ మార్కెట్లతో వ్యాపారం చేసే సంస్థలుగా అనుసంధానం చెయ్యాలి.
3. రైతుల ఉత్పత్తుల నిల్వలకు గోదాములు, శీతల గిడ్డంగులు మార్కెట్‌యార్డులలోనూ, అందుబాటు కేంద్రాలలోనూ ఏర్పాటు చెయ్యాలి.
4. వ్యవసాయధారిత పరిశ్రమల ఏర్పాటుకు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన పౌల్ట్రీ చేపలు, డైయిరీల ఏర్పాటుకు మార్కెట్‌కు తగిన ఏర్పాట్లు ప్రోత్సాహకాలు ప్రకటించాలి.
5. పప్పులు, నూనె గింజలు, దిగుమతులపై సుంకాలు పెంచి స్థానికంగా పామాయిల్ ఇతర నూనె గింజల ఉత్పత్తిదారులకు లాభసాటి ధరలు కల్పించాలి.
6. పండ్లు, కూరగాయలు నిల్వలకు, అదనపు విలువ సమకూర్చే ఏర్పాటు, ఎగుమతులకు ప్రోత్సాహకాలు ప్రకటించాలి.
7. ప్రకృతి వైపరీత్యాల నష్టాల భర్తీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రీమియం చెల్లించే విధంగా ప్రత్యేక బీమ పథకాన్ని ప్రకటించాలి.
8. కౌలుదారులకు ప్రభుత్వ రాయితీలు పూర్తిగా అందేలా చట్టబద్ధమైన ఏర్పాట్లు చెయ్యాలి.

ఈ కీలకమైన అంశాలపై ప్రచారాన్ని చేపట్టాలని ఈ మహాసభ తీర్మానించింది.

# తుఫాను బాధితులను ఆదుకోవాలి

హుద్ హుద్ తుఫాను ఉత్తరాంధ్ర జిల్లాలను అతలాకుతలం చేసింది. విశాఖనగరానికి ఘోర విపత్తును తెచ్చింది. ఆ జిల్లాలో అన్ని రకాల పంటలను నేలమట్టం చేసింది.

తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపెట్టకుండా విశాఖ నగరాన్ని మెగాసిటీగా అభివృద్ధి పరిచే ప్రణాళికలో భాగంగా పునర్నిర్మాణ కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లోక్‌సత్తా పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. కోస్తా తీరంలో ప్రతి ఏటా ఏదో ఒక ప్రాంతంలో రైతుల పంటల్ని తుఫానులు నాశనం చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రీమియం చెల్లించే విధంగా ప్రకృతి వైపరీత్యాల బీమా పథకాన్ని ప్రకటించి రైతుల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ఈ పెనుతుఫానులో మరణించిన వారి కుటుంబాలకు, బాధితులందరికీ లోక్‌సత్తా పార్టీ తన ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నది.

**లోక్‌సత్తా పార్టీ సహాయనిధికి విరాళాలివ్వండి**

తుఫాను బాధితుల జీవితాలకు శాశ్వతంగా ఊరటనిచ్చే విధంగా దీర్ఘకాలిక పునర్నిర్మాణ కార్యక్రమాలకు లోక్‌సత్తా పార్టీ ఏర్పాటు చేసిన సహాయనిధికి విరాళాలిమ్మని డా॥ జే.పి విజ్ఞప్తి చేశారు. ఈ సహాయనిధికి పార్టీ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు విరాళాలు పంపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

**Loksatta Party- Flood Relief Fund**

State Bank of Hyderabad, Panjagutta Branch , A/C No. 62109367386

Current Account Address: 6-3-448 PANJAGUTTA, HYDERABAD

IFSC Code: SBHY0020072 (used for RTGS, IMPS and NEFT transactions)

Branch Code: Last six characters of IFSC Code represent Branch code. MICR Code: 500004046

# డిసెంబర్ 9 - అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం

## అంతర్జాతీయ అవినీతి వ్యతిరేకదినం పూర్వాపరాలు

2003 అక్టోబరు 31వ తేదీన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం జరిగింది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరగనున్న "అవినీతి వ్యతిరేక కన్వెన్షన్" కోసం అడ్‌హాక్ కమిటీ రూపొందించిన తుది నివేదికను ఈ సమావేశంలో చర్చించి ఆమోదించారు.

2003 డిసెంబరు 9 నుండి 11వ తేదీ వరకు మెక్సికోలోని మెరిడాలో తుది సంతకాల కోసం అత్యున్నత స్థాయి రాజకీయ సమావేశం జరిగింది. ఇలా ఐక్యరాజ్యసమితి "అవినీతి వ్యతిరేక కన్వెన్షన్" నివేదిక ఆచరణలోకి వచ్చింది. అందుచేత డిసెంబరు 9వ తేదీని అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినంగా పాటించాలని ఐక్యరాజ్యసమితి 58/222 తీర్మానం ద్వారా ప్రకటించింది. 2004 డిసెంబరు 9 నుండి ప్రపంచవ్యాపితంగా డిసెంబరు 9 అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినంగా పాటించబడుతున్నది.

## అవినీతికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి

**డిసెంబరు 2000 :** అంతర్జాతీయంగా పెరుగుతున్న అవినీతిని అడ్డుకునేందుకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2000 డిసెంబరులో ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసింది, (తీర్మానం నెం. 55/61/2000)

**డిసెంబరు 2001 -02 :** అవినీతి నిరోధానికి, సరిహద్దులు దాటి అక్రమనిధుల తరలింపును అరికట్టేందుకు, తరలిన నిధుల్ని తిరిగి ఆయా దేశాలకు తరలించడానికి వీలుగా ఐక్యరాజ్యసమితి తీర్మానాలు చేసింది. (తీర్మానం నెం. 58/186/2001-57/244/2002)

**మార్చి 2002 :** మెక్సికోలో మోటరీ నగరంలో "అభివృద్ధి కోసం ఆర్థిక సహకారం" అన్న అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో అవినీతిని అన్ని స్థాయిలలో అడ్డుకోవాలని తీర్మానించింది.

**ఆగస్టు 2002 :** "నిరాటంకమైన అభివృద్ధి" (Sustainable Development) మీద ప్రపంచ దేశాల శిఖరాగ్ర సమావేశం దక్షిణాఫ్రికాలో జరిగింది. అవినీతి అన్ని దేశాలకు పొంచి వున్న ప్రమాదంగా జోహెన్స్‌బర్గ్ తీర్మానం స్పష్టం చేసింది.

**అక్టోబరు 31, 2003 :** 2000లో ఐక్యరాజ్యసమితి నియమించిన అడ్‌హాక్ కమిటీ "అవినీతి వ్యతిరేక కన్వెన్ట్" కోసం రూపొందించిన తుది నివేదికను జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.
(తీర్మానం నెం : 58/4)

**డిసెంబరు 9-11 :** మెక్సికోలోని మెరిడాలో తుది సంతకాల కోసం ప్రపంచదేశాల అధినేతల సమావేశం జరిగింది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక కన్వెన్ ప్రారంభ తేదీని అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినంగా ప్రకటించబడింది.

## తీర్మానంలో అంశాలు :

అభివృద్ధికి అవినీతి ఒక పెద్ద అవరోధం, అలాగే మంచి పాలనకి కూడా అవినీతి అడ్డంకి అవుతుంది. ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థ పెంపొందాలన్నా, అభివృద్ధి జరగాలన్నా, సుపరిపాలన ప్రజలకు అందించాలన్నా, అవినీతి అంతం చూడాలి. ప్రజల సొమ్ము అక్రమార్జనపరుల పాలు కాకూడదు. ఒకవేళ అవినీతిపరులు ప్రజల సొమ్ము నొక్కేసి ఏ స్విస్‌బ్యాంకుల్లో దాచేసినా లేక దేశంలోనే ఆస్తులు సంపాదించుకున్నా అలాంటి అక్రమ డబ్బును, ఆస్తుల్ని స్వాధీనం చేసుకుని వాటిని ప్రజలపరం చేయాలని ఐక్యరాజ్య సమితి తీర్మానం పేర్కొంది.

ప్రజల పన్నుల డబ్బు ప్రజోపయోగానికి ఖర్చు కావాలి. దానికి ఆయా వ్యవస్థలో అవినీతి ఉండకూడదు. అవి సంక్షేమ పథకాలే కావచ్చు, పౌరసేవలే కావచ్చు, కాంట్రాక్టులు, లైసెన్సులు ఇతర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలే కావచ్చు. వీటిలో అవినీతి ఉండకూడదు. దానికి పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే అవినీతికి విరుగుడని ఐక్యరాజ్య సమితి తీర్మానం చెప్పింది.

ఐక్యరాజ్య సమితి రూపొందించిన అవినీతి వ్యతిరేక తీర్మానంపై 2003లో మన దేశం సంతకం చేసింది. కాని ఆ తీర్మానం స్ఫూర్తిని అమలుకు ఉద్యుక్తమవడానికి ఏడేళ్ళు పట్టింది. 2011మే నెలలో పార్లమెంటు ఆమోదించింది. ♦

A 8.4 : Literacy Rates (Percentage of Literates to Population ages 7 years and above)

| Sl. No. | District | 2001 | | | 2011 | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Males | Females | Total | Males | Females | Total |
| 1 | 2 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | Srikakulam | 67.19 | 43.68 | 55.31 | 71.61 | 52.08 | 61.74 |
| 2 | Vizianagaram | 62.37 | 39.91 | 51.07 | 68.15 | 49.87 | 58.89 |
| 3 | Visakhapatanm | 69.68 | 50.12 | 59.96 | 74.56 | 59.34 | 66.91 |
| 4 | East Godavari | 70.00 | 60.94 | 65.48 | 74.51 | 67.52 | 70.99 |
| 5 | West Godavari | 78.05 | 68.99 | 73.53 | 77.92 | 71.36 | 74.63 |
| 6 | Krishna | 74.39 | 63.19 | 68.85 | 78.30 | 69.18 | 73.74 |
| 7 | Guntur | 71.24 | 53.74 | 62.54 | 74.79 | 60.09 | 67.40 |
| 8 | Prakasam | 69.35 | 45.08 | 57.38 | 72.92 | 53.11 | 63.08 |
| 9 | SPS Nellore | 73.67 | 56.38 | 65.08 | 75.74 | 61.99 | 68.90 |
| 10 | Y.S.R | 75.83 | 49.54 | 62.83 | 77.78 | 56.77 | 67.30 |
| 11 | Kurnool | 65.96 | 40.03 | 53.22 | 70.10 | 49.78 | 59.97 |
| 12 | Ananthapuramu | 68.38 | 43.34 | 56.13 | 73.02 | 53.97 | 63.57 |
| 13 | Chittoor | 77.62 | 55.78 | 66.77 | 79.83 | 63.28 | 71.53 |
| | **ANDHRA PRADESH** | **71.36** | **52.78** | **62.14** | **74.83** | **60.01** | **67.41** |
| | INDIA | 75.26 | 53.67 | 64.84 | 80.89 | 64.54 | 72.99 |

Source: Census of India, Government of India

## A 8.1 : District - wise Population

| Sl. No. | District | 1961 | 1991 | 2001 | 2011 |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 6 | 7 | 8 |
| 1 | Srikakulam | 2340878 | 2321126 | 2537593 | 2703114 |
| 2 | Vizianagaram | Not Formed | 2110943 | 2249254 | 2344474 |
| 3 | Visakhapatanm | 2290759 | 3285092 | 3832336 | 4290589 |
| 4 | East Godavari | 2608375 | 4541222 | 4901420 | 5154296 |
| 5 | West Godavari | 1978257 | 3517568 | 3803517 | 3936966 |
| 6 | Krishna | 2076956 | 3698833 | 4187841 | 4517398 |
| 7 | Guntur | 3009900 | 4106999 | 4465144 | 4887813 |
| 8 | Prakasam | Not Formed | 2759166 | 3059423 | 3397448 |
| 9 | SPS Nellore | 2033679 | 2392260 | 2668564 | 2963557 |
| 10 | Y.S.R | 1342015 | 2267769 | 2601797 | 2882469 |
| 11 | Kurnool | 1908740 | 2973024 | 3529494 | 4053463 |
| 12 | Ananthapuramu | 1767464 | 3183814 | 3640478 | 4081148 |
| 13 | Chittoor | 1914639 | 3261118 | 3745875 | 4174064 |
| **ANDHRA PRADESH** | | **23271662** | **40418934** | **45222736** | **49386799** |
| INDIA | | 439234771 | 846421039 | 1028610328 | 1210569573 |

Source: Census of India, Government of India

# ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా తలసరి ఆదాయం

(ప్రస్తుత ధరల ప్రకారం)

(Rupees)

| District | 2004-05 | 2009-10 | 2010-11 (TRE) | 2011-12 (SRE) | 2012-13 (FRE) |
|---|---|---|---|---|---|
| 2 | 3 | 8 | 9 | 10 | 11 |
| Srikakulam | 17686 | 35061 | 40263 | 46566 | 53203 |
| Vizianagaram | 19885 | 39060 | 46765 | 52873 | 60545 |
| Visakapatnam | 41127 | 76350 | 87972 | 101951 | 113860 |
| East Godavari | 31411 | 55293 | 59980 | 66969 | 76729 |
| West Godavari | 29509 | 51410 | 63414 | 68483 | 79015 |
| Krishna | 30582 | 63002 | 69783 | 78278 | 89850 |
| Guntur | 23725 | 50965 | 58664 | 68882 | 79267 |
| Prakasam | 24635 | 54166 | 64077 | 72402 | 82729 |
| S.P.S. Nellore | 24959 | 52219 | 57219 | 68999 | 78647 |
| Y.S.R | 21063 | 42046 | 52303 | 58998 | 66592 |
| Kurnool | 19765 | 40602 | 48826 | 51334 | 58211 |
| Anantapuramu | 22345 | 42082 | 49694 | 57396 | 64970 |
| Chittoor | 20962 | 38787 | 48768 | 57609 | 65261 |
| Andhra Pradesh | 25959 | 50515 | 58733 | 66754 | 76041 |

Source: Directorate of Economics and Statistics, Hyderabad and Central Statistics Office, New Delhi.
Note: (TRE): Third Revised Estimates, (SRE): Second Revised Estimates. (FRE): First Revised Estima

# ఆంధ్రప్రదేశ్ మహాసభ దృశ్యమాలిక



















R రాజు విద్యా సంస్థలు
నర్సరీ నుండి ఇంటర్ వరకు
C.N. రాజు జూనియర్ కళాశాల
మదనపల్లి రోడ్, రాయచోటి. ఫోన్ : 9246831888
రాజు హై స్కూల్ (E.M.)
మదనపల్లి రోడ్, రాయచోటి. ఫోన్ : 9246832988
రాజు హై స్కూల్ (T.M.)
మదనపల్లి రోడ్, రాయచోటి. ఫోన్ : 9246832988
C.S. రాజు హై స్కూల్ (E.M.)
బోస్ నగర్, రాయచోటి. ఫోన్ : 9246843688
రాజు EAMCET కోచింగ్ సెంటర్
మదనపల్లి రోడ్, రాయచోటి.
ఫోన్ : 9246831888
కాంఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్
తిరుపతినాయుడు కాలనీ, రాయచోటి.
ఫోన్: 9246982788
పద్మావతి మహిళా జూనియర్ కళాశాల
కొత్తపేట, రాయచోటి. సెల్ : 9246831888
రాజు ఐ.ఐ.టి./మెడికల్ ఫౌండేషన్
తిరుపతినాయుడు కాలనీ, రాయచోటి.
ఫోన్: 9246982788
రాజు హై స్కూల్ (E.M.)
బేతల్ కాలనీ, రాయచోటి. సెల్ : 9246982355
రాజు ఐ.ఐ.టి./మెడికల్ ఫౌండేషన్
నూనెవారిపల్లె రోడ్, రాజంపేట.
ఫోన్: 9441619354
crescendo KIDS
RAJU EDUCATIONAL INSTITUTIONS
రాయచోటి - రాజంపేట
Nursery to Intermediate


స్వయం ఉపాధితోబాటు ప్రభుత్వ, విదేశీ ఉద్యోగావకాశములు
కల్పించుచున్న ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థ
మారుతి
కాలేజ్ & స్కూల్ ఆఫ్ నర్సింగ్
మరియు ఒకేషనల్ జూనియర్ కాలేజ్
యల్.ఐ.సి. ఆఫీస్ రోడ్, భద్రాచలం
COURSES OFFERED
B.Sc(Nursing) - 4 Yrs - Inter Bi.PC/MPHW (F) Pass
Inter Bridge Course Pass
GNM (Nursing) - 3 1/2 Yrs - Inter pass (Any group)
DMLT - 2 Yrs - 10th PASS/Inter fail
MLT (vocational) - 2 Yrs - 10th PASS/Inter fail
MPHW (F) - 2 Yrs - 10th PASS/Inter fail
CSE (Computer Science & Engineering) - 2 Yrs - 10th pass/Inter fail
Abroad
Government Hospitals
Dispensaries Health Centres
Police, Railway & Government Establishments
Educational Institutions
Specialist Medical Services
Public & Private Sector
Armed Forces
Medical Clinics
నర్సింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువ...
మా ప్రత్యేకతలు
100% ఉత్తీర్ణత
100% ఉపాధి అవకాశములు
ప్రత్యేక కంప్యూటర్ శిక్షణ
స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ
పూర్తి స్థాయిలో ప్రాక్టికల్ విద్యాబోధన
ఉత్తమ శిక్షణ... అత్యుత్తమ విద్యాబోధన
విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల వసతి
సామాజిక ఆరోగ్య కార్యక్రమాలు
ప్రత్యేక ఆరోగ్య శిబిరములు
గర్భసంచి, రొమ్ము క్యాన్సర్
హెచ్.ఐ.వి లపై అవగాహన
ఉచిత కంటి వైద్య శిబిరములు
అడ్మిషన్లు జరుగుచున్నవి
అడ్మిషన్ల కొరకు సంప్రదించగలరు:
యల్.ఐ.సి.ఆఫీస్‌రోడ్. భద్రాచలం
ఆఫీస్ ఫోన్: 08743 - 216044
సెల్: 98491 72902, 92925 09087
డా॥ ఎస్.ఎల్. కాంతారావు
జి. సుబ్బరాజు
డా॥ జి.వి.వి. సుదర్శన్ రావు
డా॥ ఎ. మోహన్‌రావు
డా॥ వి.సీతారామరాజు
డా॥ఎస్.ఎస్.వి. రామారావు
డా॥ పి. శంకరయ్య
డా॥ వి. జయభారతి
డా॥ పి. రాజశేఖర్
డా॥ బి. రాజారెడ్డి


With Best Compliments from...
KAMALA NURSING HOME
RAMACHANDRAPURAM,
East Godavari District.
Dr. C. STALIN, M.S.,
Dr. C. RAMA RAO M.S.,(Ortho)
Dr. C. RENUKA DEVI, M.B.B.S.,
Dr. C. KAVITHA, M.B.B.S., D.G.O.,

*With Best Compliments*

# THE KANAKAMAHALAKSHMI CO-OPERATIVE BANK LTD.

TRUST• GROWTH

Akkayyapalem, Visakhapatnam - 530 016.

## Financial Position as on 31.03.2014

( Rs. in lakhs)

| | |
|---|---|
| Share Capital | 1356.73 |
| Reserves | 1090.04 |
| Deposits | 24232.14 |
| Advances | 15002.79 |
| Investments | 6465.12 |
| Net Profit | 255.19 |

- Fully Computerized /Online Banking CBS)
- Loans for different Purposes. Gold Loans Available
- Attractive interest Rates on Deposits.
- 7 Day Banking - Convenient Working Hours.
- D.D. Facility throughout India.
- RTGS, NEFT facility
- IFSC code: IBKL0150KMC
- Locker Facility available
- No Tax Deduction at Source on members deposits.
- ATM facility

## BRANCHES

**Vizag City**

AKKAYYPALEM Tel: 0891-2563612
MVP COLONY Tel: 0891-2574646
NAD JUNCTION Tel: 0891-2514344
MURALINAGAR Tel: 0891- 2526644

**VIZAG DIST**

ANAKAPALLE Tel: 08924-226611
CHODAVARAM Tel: 08934-245666
NARASIPATNAM Tel: 08932-224344

**W.G.DIST**

| | |
|---|---|
| PALAKOL | Tel:08814-222401 |
| BHIMAVARAM | Tel: 08816-225399 |
| SATRAMPADU | Tel: 08812-221616 |
| JANGAREDDYGUDEM | Tel: 08821-223559 |
| TANUKU | Tel: 08819-227255 |

OPENING SHORTLY

GAJUWAKA BRANCH

K.Syam Kishore.,B.Com
Chief Executive Officer

P.RAGHUNADHA RAO, B.A., LLB., CAIIB
Founder Chairman

EPABX: 2562731,2562752,2573612, Fax: 0891 - 2534722
Website: www.kanakamahalakshmibank.com E-mail: kcb_1999@kanakamahalakshmibank.com

An Ace Urban Bank in Indian States other than few banks in Maharashtra & Gujarath

# THE VISAKHAPATNAM CO-OPERATIVE BANK LIMITED

Estd : 1916

Regd. No. **AMC/VSP/97/11**

Main Road, VISAKHAPATNAM-530 001, Ph : 0891-2788460, 61, 62, 63, 66, 71

## BOARD OF DIRECTORS



Sri M. Anjaneyulu, Chairman Emeritus | Sri Ch. Raghavendra Rao, Chairman | Sri G. Bhaskara Rao, Vice Chairman



Sri S. Nagabhushana Chowdary | Sri A. J. Stalin | Sri N. Kamaraju | Smt. K. Bhavani | Sri Rao Venkata Jaggarao | Sri V. Chandra Sekhar | Sri G. Janardhana Rao



Smt. T. Padmavathi | Sri Ch. Rama Rao | Sri M. Raghava Rao | Sri Ch. Adinarayana Sastry | Sri D. Babu Rao | Sri P.V. Narasimha Murthy, CEO

## Salient Features

- Higher Rate of Interest on Deposits
- Additional rate of Interest on deposits of Senior Citizens
- All deposits are insured as per DICGC Act
- No Tax Deduction at Source on member's deposits
- DDs/Bankers Cheques on all important places in India at low rates of exchange
- All branches works on Sunday also except Main Branch
- Extended Working hours for customer's convenience
- Safe Deposit Locker facility
- Corporate Agency to United India Insurance Company Ltd.

## Member's Welfare Schemes

All members covered under Personal Accident Policy upto Rs. 50,000/-
Members with share capital of Rs. 5000/- and above covered under "Arogya Visakha Bima" for medical expenses upto Rs. 20,000/- per year with additional coverage of Spouse.

In case of unfortunate death of member, legal heirs are entitled to received Death Benefit Fund equal to Share Capital with a minimum of Rs. 5,000/- and a maximum of Rs. 1,00,000/-.

Yearly Cash incentives for meritorious children of our members, and many more to come..

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on November 1st, 2014




| Book-Post<br>PRINTED MATTER | To, |
|---|---|
| If not delivered please return to:<br><br>Lok Satta Times<br>Tulips Apartment,<br>6-3-655, Flat.No. 407,<br>Behind Civil Supplies Office,<br>Somajiguda<br>Hyderabad- 500082 | |

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad